శ్రీ కె. అప్పలనాయుడు (ఉత్తరాపల్లి) :- అధ్యక్షా, సికిందరాబాదులో స్టేడియం కట్టాలని రెండు సంవత్సరాల క్రితం స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధిగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు అది వర్కు స్టార్టు కాలేదు. గవర్నమెంటు తరపున ఏమైనా ఏక్షన్ తీసుకుంటున్నారా ? మంత్రిగారిని సెలవు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :- పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :- నెల్లూరు జిల్లాలో స్టేడియం, స్విమ్మింగుపూల్ కూడా కంప్లీట్ అయిందని చెప్పారు. అక్కడ స్విమ్మింగు పూల్ లేదు. వాస్తవాన్ని మరుగుపరచి ఆసలు నెల్లూరులో గత 5 సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది. కనీసం స్టేడియం కట్టడానికి...

మిస్టర్ స్పీకర్ :- నెల్లూరులో ఏదైనా స్టేడియం ప్రతిపాదన కాని కన్‌స్ట్రక్షన్ కాని ఏదైనా వుందా మీ దగ్గర ఇన్‌ఫర్‌మేషన్.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :- నెల్లూరులో స్టేడియం కన్‌స్ట్రక్షన్‌లో వుంది అధ్యక్షా, ఇన్‌కంప్లీట్‌గా వుంది. మాకు వున్న రిపోర్టు ప్రకారం నెల్లూరులో స్విమ్మింగు పూల్ వుంది. అది తెలుసు. నేను కూడా చూడడం జరిగింది. మరి సభ్యులు మరొకసారి నెల్లూరు వెళ్ళి పరిశీలించడం మంచిదని మనవి చేస్తున్నాను.

గౌరవనీయ సభ్యుడు :- అధ్యక్షా, పట్టణాల్లో ఏదైనా స్టేడియం కాంప్లెక్స్ చేసే ఉద్దేశంతో ప్రతిపాదన ఏమైనా వుందా ? తరువాత యీ జిల్లా కేంద్రాలు కానివాటికి స్టేడియం కాంప్లెక్స్ చేయాలంటే దానికి ఏమైనా నార్మ్స్ అండ్ కండిషన్స్ వున్నాయా ? ఆ ప్రపోజల్స్ మీరు వచ్చిన తరువాత పెట్టారా ? గతంలో వున్న ప్రపోజల్స్ బట్టి తయారు చేసారా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, ప్రభుత్వ ప్రతిపాదనలో ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో కూడా స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మించాలని ప్రతిపాదన వుంది మండలాల్లో కూడా కట్టాలని ప్రతిపాదన వుంది కాని, ముందు జిల్లా హెడ్ క్వార్టర్సులో కంప్లీటు చేసిన తరువాత మండలాలలో కట్టాలని వుంది. మరి. ప్రపోజల్స్ మీరు పెట్టారా ? ఇంతకు ముందు పెట్టారా అని గౌరవ సభ్యులు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో వున్నటువంటి ప్రపోజల్స్ కంప్లీట్ చేయడం జరుగుతుంది. కొత్త ప్రభుత్వము కూడా కొన్ని ప్రపోజల్స్ పెట్టడం జరిగింది.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :- అధ్యక్షా, మహబూబ్‌నగర్‌లో స్టేడియం కంప్లీటు అయిందన్నారు. స్టేడియం అంటే, కూర్చొనడానికి అది వుండాలి. అది ప్రపోజల్ లేదు. రెండు రూములు కడితే ఎలా వుంటుంది ? అది కూడా ప్రపోజలు వుందా లేదా ? నిధులు కేటాయించి, ఎప్పుడు కంప్లీటు చేస్తారు ?

శ్రీ సి. హెచ్. ఆయ్యన్న పాత్రుడు :- అధ్యక్షా, స్టేడియంలు మూడు రకాలు. 1. ఓపెన్ స్టేడియం 2. ఇండోర్ స్టేడియం 3. మినిస్టేడియం.

ఓపెన్ స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అందులో శాసన సభ్యుడు చెప్పినట్లు జరుగుతుంది.

శ్రీ వి. సాంబయ్య (నేరళ్ళ) :- ఎం. ఆర్. కృష్ణగారు చేత ఫౌండేషన్ స్టోన్ స్టేడియం కొరకు వేశారు. అది ఇంతవరకు చేపట్టడం జరగలేదు. ప్రభుత్వ దృష్టిలో ఆ స్టేడియం గురించి ఏదైనా నిధులు కేటాయించారా లేదా ? మంత్రిగారు సెలవు యిస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- కరీంనగర్ జిల్లాలో స్థల స్టేకరణ జరిగింది. ప్రారంభించలేదు. తప్పనిసరిగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ కె. శ్రీపాదరావు (మంథని) :- అధ్యక్షా, మిన్నిరుగాదు సమాధానంయిస్తూ మొత్తంమీద 12 జిల్లాంలో స్టేడియంల కొరకు తీసుకుంటున్నాము అన్నారు. 8 జిల్లాంలో ప్రపోజల్స్ వున్నాయని, మరో 4 జిల్లాలలో మరేదొనని అన్నారు. ఈమధ్య మరోజిల్లా ఎక్కువ చేశారా ?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, కృష్ణాజిల్లాలో రెండు స్టేడియమ్స్ నిర్మించడం జరిగింది. దానితో జిల్లాలు 23 అయినా స్టేడియమ్స్ 24 అవుతాయి. అంటే కృష్ణాజిల్లాలో ఒక స్టేడియం ఎక్స్‌ట్రా నిర్మించడం జరిగింది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :- మిగతా ప్రశ్నలను కూడా చూడండి అధ్యక్షా.

శ్రీ వడ్డి రంగారావు :- కృష్ణాజిల్లా హెడ్ క్వార్టర్సులోనే స్టేడియం లేదండి.

ACTION FOR VIOLATION OF EMPLOYMENT EXCHANGES ACT.

76—

* 589-Q. Sri M B. Chowhan (Deverakonda) :- Will the Minister for Labour and Printing be pleased to state :

a) the total number of employers in public and private sectors served with show cause notices by Government during the year 1984-85 for the breach of the provisions of Employment Exchanges Act 1959. (Compulsory) Notification. of Vacancies) ;

b) whether a copy of the list of employers served with notices, cases filed in courts and convicted be placed on the Table of the House ;

c) whether the Govt. are aware of the fact that Deccan Cements Ltd., Nagarjuna Cements Ltd., Rassi Cements Ltd.,

in Nalgonda district also did not comply with the said provisions . and

d) if so, the action taken by the Government against those managements ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి (కార్మిక, ముద్రణాశాఖామంత్రి) :-

ఎ) 1984-85 సంవత్సరములో 4,759 (నాలుగు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది) మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది.

బి) ఆ వివరణకు సంబంధించిన 10 ప్రతులను గ్రంథాలయంలో ఉంచడం జరిగింది.

సి) నల్గొండ జిల్లాలోని మెసర్స్ దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్, మెసర్స్ నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్ వారు 1959, ఉపాధి కల్పనా చట్టం (భాగము తప్పని సరిగా ప్రకటించడం) చట్టంలోని నిబంధనను పాటించలేదు. అయితే మెసర్స్ రాశి సిమెంట్స్ వారు ఆ నిబంధనను పాటించారు,

డి) మెసర్స్ దక్కన్ సిమెంట్సు వారికి, మెసర్స్ నాగార్జున సిమెంట్సు లిమిటెడ్ వారికి షోకాజ్ నోటీసును జారీ చేయడం జరిగింది. వారి నుంచి సమాధానం రావలసి వుంది.

శ్రీ ఎం. బి. చౌహాన్ : అధ్యక్షా, ఎ.కి సంబంధించి ముద్రారుట్లు హోంశాఖ నోటీసు ఇవ్వటం జరిగింది అన్నారు. సి.కి సంబంధించిన నల్గొండ జిల్లాలో వున్న దక్కన్ సిమెంట్సు, నాగార్జున సిమెంట్సు వారు ప్రభుత్వ ఆదేశాలను పాటించనందుకు వారికి షోకాజు నోటీసు జారీ చేయడం జరిగిందని అన్నారు. 1959 ఉపాధి కల్పనా చట్టంలో ఖాళీ పదవులను తప్పనిసరిగా ప్రకటించండి అంటూ వుంటే నల్గొండ జిల్లాలో వున్న దక్కన్ సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యంవారు తప్పనిసరిగా ప్రకటించవలసిన ఖాళీలను ప్రకటించకపోవడమే కాకుండా, ఉద్యోగాల్లో వున్న కార్మికులలో 15 మందిని డిస్‌మిస్ చేసింది. ఏప్రిల్ నెల ఒకటవ తారీకు నుండి దాదాపు ఒక నెలా 15 రోజులు సమ్మెను నిర్వహించినప్పటికీ, ఆ ఉద్యోగస్థులను తిరిగి పదవిలోనికి తీసుకోలేదు. దాని మీద కమిషనర్‌గారు వారిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని ఆదేశాలను యిచ్చినప్పటికీ, ఆ యాజమాన్యం వారు కమీషనర్ ఆదేశాలను ఖాతరు చేయలేదు. అల్లాంటి యాజమాన్యం మీద చర్య తీసుకొనడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా ? లేదా ? యాజమాన్యానికి భయపడుతోందా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినట్టువంటి ప్రశ్నకు సమాధానం "ఉపాధి కల్పనా చట్టమును ఉల్లంఘించిన వారిపైన ప్రభుత్వ పరంగా షోకాజు

నోటీసు యివ్వడం జరిగింది" యాజమాన్యం కార్మికులను తీసి వేసిందని అన్నారు. ఆ ప్రశ్నను అదనంగా వేస్తే జవాబు యిస్తాను.

శ్రీ ఎం. డి. చౌహాన్ : అధ్యక్షా, ప్రశ్నకు సమాధానం కాదని, అదనపు ప్రశ్న వేస్తే జవాబు యిస్తానని మంత్రిగారు అంటున్నారు. నేను సప్లిమెంటరీగా అడిగేది ఏమిటంటే 1959 ఉపాధి కల్పనా చట్టం క్రింద ఈ ఖాళీ పదవులను తప్పనిసరిగా ప్రకటించడం అనే నిబంధన వుంది. అంతేకాదు, ఉన్న ఉద్యోగస్థులను తీసివేస్తే ఏమి చేశారని అడుగుతున్నాను. యాజమాన్యం వారు వారిని డిస్మిస్ చేసినప్పుడు తిరిగి తీసుకోండని కమీషనర్‌గారు ఆదేశాలను యిచ్చారా, ఆ ఆదేశాలను చెత్తబుట్టలో వేసి తిరిగే యాజమాన్యం వుంది. మంత్రివర్యులు వారిపై ఎందుకు చర్య తీసుకోలేదని, దానికి జవాబు యివ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- గౌరవసభ్యులు తెలియజేసిన విషయాలు ప్రభుత్వ దృష్టికి రాలేదు. యాజమాన్యం కార్మికులను తొలగిస్తే యాజమాన్యం మీద గట్టిచర్య తీసికొనడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

KRISHNA WATERS TO TWIN CITIES

77 —

* 318-Q—Sarvasri R. Chenga Reddy(Nagari)and K. Venkateswara Rao (Kollapur) : Will the Minister for Municipal Administration be pleased to state ;

a) whether any plan had been drawn up for argumenting the water supply to twin cities by diverting the Krishna waters ;

b) whether there is any proposal to provide Godavari waters for drinking purpose to Hyderabad from the Ichampalli Project ;

c) if so, whether any detailed survey has been done in this regard and the details thereof.

శ్రీ కె కళా వెంకటరావు (మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి) :-

ఎ. బి. సి.) జంటనగరాల నీటి సరఫరాను మెరుగుపరచడానికిగాను కృష్ణా లేదా గోదావరి నది నుండి నీటినితీసుకరావడానికిగల అవకాశాలను గురించి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటరు వర్క్సువారు సవివరమైన దర్యాప్తు జరిపారు. ప్రాజెక్టు నివేదికలు ప్రభుత్వానికి అందాయి. వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ ఆర్. చంగారెడ్డి :- అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి మంచినీటి సరఫరా విషయంలో కృష్ణా జలాలను హైదరాబాదుకు తరలించడానికి సంబంధించి నివేదికలు పరిశీలనలో వున్నాయని అన్నారు. ముఖ్యమంత్రిగారు గత ఏప్రిల్‌లో ప్రధానమంత్రిగారిని కలిసినప్పుడు హైదరాబాద్ నగరానికి మంచినీరు సరఫరా విషయంలో వీడయినా ప్రతిపాదన వారికి యిచ్చారా ? వివరాలు వీమిటి ? 2 మరో విషయం గత కాంగ్రెస్ ప్రభుత్వం జంటనగరాలకు మంచినీరు సప్లయ్ చేసే విషయంలో ఒక ముసాయిదాను తయారు చేసి పంపించినట్లు తెలిసి ది. అది వాస్తవమా, కాదా ? వివరాలు వీమిటి ?

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్‌కు సంబంధించిన మంచినీటి పథకం వివరాలు అయితే మీకు అందించగలను. మిగతా వాటితో నాకు సంబంధం లేదు. రెండవ ప్రశ్నకు సమాధానం మూడోసారి చెబుతాను.

శ్రీ ఆర్. చంగారెడ్డి : నేను అడిగిన ప్రశ్నకు సమాధానం సరిగారాలేదు. ముఖ్య మంత్రిగారు ఏప్రిల్ మాసంలో వెళ్ళినప్పటి వివరాలు - మంత్రిగారి తమ దగ్గర వివరాలు లేవు అన్నారు. రెండు. గత కాగ్రేసు ప్రభుత్వం ఒక ముసాయిదాను తయారు చేసి భారత ప్రభుత్వానికి పంపించిందా ? లేదా ? పంపించినట్లయితే వివరాలు వీమిటి ? ఆ రిపోర్టు ప్రభుత్వం దగ్గర లేకపోతే ఎలా ?

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, హైదరాబాదు వాటర్ సప్లయ్‌కు సంబంధించినంతవరకు కృష్ణా లేదా గోదావరి నదీ జలాలను తీసుకురావడానికి ...

Mr. Speaker :- Don't interrupt when the Minister is answering. I have been telling everybody that no interuptions should be there.

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, గోదావరి నుండిగాని, కృష్ణానది నుండి గాని హైదరాబాదుకు మంచినీటి సరఫరా చేయాలని, అందుకు సంబంధించి ప్రభుత్వం నివేదికలను తయారు చేసింది. అది ప్రభుత్వ పరిశీలనలో వుందని గౌరవముఖ్యంగా మనవి చేశాను. వివరాలు యింకా వీమయినా వున్నాయా అని అడిగారు. వీమి వివరాలు లేవు. అడిగిన ప్రశ్న కూడా మెట్రో వాటర్ సప్లయ్‌కు సంబంధించింది కాదు.

శ్రీ ఆర్. చంగారెడ్డి :- నేను అడిగిన దానికి సరియగు సమాధానం రాలేదు. ఎందుకు ప్రశ్న వేసినట్లు ? మాకు కావలసింది గత ప్రభుత్వం వీడయినా ఒక ముసాయిదా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందా ? శ్రీశైలం లేదా నాగార్జునసాగరు నుండి హైదరాబాదుకు నీరు రావడానికి ప్రతిపాదన వుంటూ ?

శ్రీ కె. కళా వెంకటరావు :- గత ప్రభుత్వం వీ ముసాయిదాను కేంద్ర ప్రభుత్వానికి పంపించలేదని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చంగారెడ్డి :- రిటయిర్డ్ చీఫ్ ఇంజనీరు శ్రీనివాసరావుగారు ఒక రిపోర్టును ప్రభుత్వానికి పంపించారు. ఆ రిపోర్టు అయినా ప్రభుత్వ ప్రతిపాదనలో వుందా?

9-30 a.m.

శ్రీ కె. కళా వెంకట్రావు : నా దగ్గర శ్రీనివాసరావు రిపోర్టు అన్నది ప్రస్తుతానికి ఏమీలేదు. హైదరాబాదుకు నీరు సప్లయి చేయడానికి కృష్ణానుంచా, గోదావరినుంచా అన్నది మాత్రము ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

డా॥ వై, ఎస్. రాజశేఖరరెడ్డి (పులివేందుల):- మరీ ఇంత ఘోరంగా సమాధానం చెపుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఘోరమో మరి క్రూరమో తెలియడంలేదు కాని సమాధానము చెప్పారు కదా!

శ్రీ కె. వెంకటేశ్వరరావు : ఉభయ నగరాలకు త్రాగునీటి సరఫరా నిమిత్తము అటు గోదావరినుంచి అయినా లేక ఇటు కృష్ణా నదినుంచి అయినా స్కీము తయారుచేసి నీరు సరఫరా చేయాలని చాలా కాలంనుంచి ప్రభుత్వం ఉద్దేశ పడుతున్నదని మనందరకు తెలుసు. అయితే డిటెయిల్డు ఇన్వెస్టిగేషన్స్ కూడా ఈ ప్రభుత్వము వారు చేయించిన సంగతి మంత్రిగారు ఇచ్చిన వివరాలలో చెప్పకపోవడం దురదృష్టకరము. కృష్ణానదినుంచి నీరు సప్లయి చేయాలి అంటే ఆ స్కీమ్ ఎస్టిమేట్ ఎంతకు తయారైంది, గోదావరినుంచి అయితే ఆ స్కీము ఎస్టిమేట్ ఎంతకు తయారయింది. ఎన్ని సంవత్సరాలలో ఈ స్కీమ్ చేపట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది? ఈ స్కీమ్ చేపట్టే దానికి అయ్యే ఖర్చును-పరిల్డు బ్యాంక్‌నుంచిగాని ఇతర ఫైనాన్సింగ్ ఏజన్సీస్‌నుంచిగాని డబ్బును సేకరించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తూ ఉందా? ఉభయ నగరాలలో త్రాగు నీటి కొరత తీవ్రరూపం ధరించడానికి ముందే ప్రభుత్వం శీఘ్రముగా ఒక నిర్ణయం తీసుకొని ఈ ఉభయ పథకాలలో...

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : 30 లక్షలమందికి సంబంధించిన సమస్య మంత్రిగారిని అధికారులతో ఒక మీటింగ్‌కి పిలవమనండి.

Mr. Speaker : It requires detailed discussion. But Sufficient time is not at our disposal.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : ఇంటరెస్టువున్న సభ్యులంతా పాల్గొంటాము. అప్పుడు కాని ఇది తేలదు. దయచేసి మంత్రిగారిని అధికారులతో ఒక మీటింగుకి పిలవమనండి.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : ఉభయ నగరాలకు త్రాగు నీటి కొరత తీవ్రరూపము ధరించడానికి ముందే ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి శాశ్వత పరిష్కార నిమిత్తం కృష్ణానుంచి తీసుకువచ్చే ఆలోచన ఉందా, లేక గోదావరినుంచి తీసుకువచ్చే

ఆలోచన ఉంచా ? ఈ రెండు ప్రదేశాలనుంచి నిర్ణయం తీసుకోడానికి సిద్ధముచేసిన ఎస్టిమేట్స్ యొక్క రెస్పెక్టివ్ రాస్తు ఎంత ? ఈ ప్రభుత్వము విధాన నిర్ణయం తీసుకోవానికి ఇంకా ఎంతకాలం పడుతుంది ?

శ్రీ కె. కళా వెంకట్రావు : గోదావరినుంచి తీసుకోడానికికూడా వాడు సబ్మిట్ చేసిన రిపోర్టలో ఉంది. అట్లాగే కృష్ణానుంచి కూడా,

మిస్టర్ స్పీకర్ : ఆ వివరాలు చెప్పండి.

What are the estimates? Are the estimates received or not ?

శ్రీ కె. కళా వెంకట్రావు : ప్రభుత్వ పరిశీలనలో ఉంది సబ్మిట్ చేసారని చెప్పి తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అది పరిశీలించిన మీదటగాని సవివరమైన వివరాలను బయటకు చెప్పలేమని తమద్వారా తెలియ చేస్తున్నాడు. వెంకటేశ్వరరావుగారు గోదావరినుంచి కృష్ణానుంచి అడిగారు. రెండు నదులనుంచి హైదరాబాదుకు వాటర్ తీసుకురావడానికి వారి నివేదికలో వివరించారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. పరిశీలన పూర్తి అయ్యాక ఎంత ఎస్టిమేట్ ఎంత ఖర్చవుతుంది. మరి పవర్ ట్యాంపునుంచి తేవాలో అన్న వివరాలు సభ్యులకు తెలియచేయడం జరుగుతుందని తమద్వారా మనవి చేస్తున్నాను. గోదావరినుంచి అయితే ఎల్లంపల్లినుంచి కాని శ్రీరాంసాగర్నుంచి రాని తీసుకురావలసి ఉంటుంది. కృష్ణానది నుంచి అయితే సోమశిల దగ్గరనుంచి కాని ఆర్కమ్మబిలంనుంచి కాని-ఈ రెండు ప్లేస్లనుంచి తీసుకురావలసి ఉంటుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : డీటెయిల్డు ఎస్టిమేట్స్ ప్రభుత్వానికి అందలేదా ?

Mr. Speaker : He is asking about the estimates.

శ్రీ కె. కళా వెంకట్రావు : ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఇన్వెస్టిగేషన్ రిపోర్టు ఈ మధ్యనే వచ్చింది. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తరువాత తెలియజేస్తాము.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : వారి దగ్గర ఇన్ఫర్మేషన్ లేదు క్వశ్చన్ పోస్టు పోన్ చేయించండి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : (మెట్పల్లి) మంత్రిగారు పూర్తి తప్పుడు సమాచారాన్ని అందచేస్తున్నారు. ఇదివరకే గోదావరినుంచి జంటనగరాలకు నీరు తేవడం కోసం ఒక పెద్ద డిపార్టుమెంటు ఏర్పాటు చేయబడ్డది. కొన్ని లక్షలు దీనికోసం ఇన్వెస్టు చేశారు. ఈ మధ్యనే వాటర్ వర్క్స్ డిపార్టుమెంటు వారు దానిని వైండప్ చేశారు. కరీంనగర్ బ్యాలన్సింగ్ రిజర్వాయర్నుంచి హైదరాబాదుకు నీరు తీసుకురావడం కోసం మొత్తం

ఆర్. టి. సి రూట్ అంతా సర్వే చేయడం జరిగి ది. దాని తరవాత, కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన తరువాత దీనిని వైండప్‌చేసి జంటనగరాలకు కృష్ణానుంచి నీరు తీసుకురావడానికి ఒక ప్రతిపాదన జరిగింది. శ్రీశైలంనుంచి తీసుకు రావడానికి ఒక ప్రతి పాదన జరిగింది. ఎన్ని రోజులపరకు కృష్ణానుంచో గోదావరినుంచో జంటనగరాలకు నీరు తేకపోతే జంటనగరాల ప్రజలు దప్పికతో ఎంతకాలం ఇంకా ఉండాలి. ఇంత పెద్ద ఇన్ వెస్టిగేషన్ అయినప్పుడు కనీసం మంత్రిగారు దగ్గర రికార్డులో లేకపోవడం చాలా విచార కరం. దీనిగురించి అర్ధగంట డిస్కషన్ పెట్టాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : ఈ క్వశ్చన్ పోస్టుపోన్ చేయించండి.

శ్రీ కె. కనా వెంకట్రావు : గోదావరినుంచి కాని కృష్ణానుంచి కాని హైదరాబాదుకు నీరు తీసుకురావడానికి రెండు మూడు ప్లేసులు సెలక్టు చేశారని ఇప్పుడు చెప్పడం జరిగింది,

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : కన్సర్వర్డు అధికారులు లేకుండా ఈ సమస్య మనకు సమగ్రంగా రాదు. సంబంధిత అధికారులతో మీటింగు పిలిపించండి. దీనికి న్యాయము జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. రేంద్ర : మంత్రిగారి సమాధానం చాలా బాధ్యతారహితంగా సభను తప్పు దోవ పట్టించేట్లుగా ఉందని మనవి చేస్తున్నాను. వెంగా రెడ్డిగారు అడిగారు. మరి ఆ వాస్తవమైన విషయం మంత్రిగారికి తెలియనప్పుడు అసలు మంత్రిగా కొనసాగే నైతిక హక్కు వారికి లేదని నేను అభిప్రాయ పడుతున్నాను. శ్రీనివాసరావుగారి రిపోర్టు మన రాష్ట్రం తరపున కేంద్రానికి మన ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టు సంగతి తెలియదనే విషయాన్ని మంత్రిగారు చెపుతున్నారు అంటే ఇంతకంటే శోచనీయమైన విషయం ఉంటుందా ఇది జంటనగరాలకు సంబంధించినది. అనేక సంవత్సరాలుగా పరి శీలిస్తున్నాము, పరిశీలిస్తున్నాము అనే మాట చెపుతున్నారు. గత అసెంబ్లీలో ఈ ప్రశ్న చేయడం జరిగింది. దానికి అప్పుడు మంత్రిగావున్న రామకృష్ణుడుగారు ఇదే సమాధానం అప్పటి అసెంబ్లీలో చెప్పారు. ఈ అసెంబ్లీలోకూడా అదే సమాధానం వస్తున్నది. ఇంకా ఎన్ని అసెంబ్లీలలో ఇదే సమాధానం ఇవ్వాలని అనుకొన్నారు. సింగూరు ప్రాజెక్టునుంచి హైదరాబాదుకు తాత్కాలికంగా నీటిని తరలించే యోచనకూడా ఉంది. అది డ్రాప్ చేశారా లేక ఇంకా ఎగ్జిస్టెన్స్‌లో ఉందా? మంచినీరు త్రాగిపిస్తారా లేక ఓవర్ ఫ్లో అవు తున్న మురికి నీటిని 80 లక్షల మందికి త్రాగిపిస్తారా? ఇది 80 లక్షల మందికి సంబం ధించిన సమస్య. మన సభా సమావేశాలలో పాల్గొంటున్న వి. ఐ. పీస్ అందరూ హైదరా

బాదులోనే ఉంటున్నారు. రాఘురెడ్డిగారు చెప్పినట్లుగా ఈ సమస్యను పరిష్కరించేందుకు ఒక సమావేశం పెట్టి అధికారులను పిలిపించండి. ఆ సమావేశంలో తగు విధమైన దీర్ఘ ప్రాతిపదికమీద చర్యలు తీసుకునేటటువంటి ఆలోచన ఏదైనా ప్రభుత్వం చేస్తుందా ?

శ్రీ కె. కళావెంకట్రావు :- తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేశాను. వారు ఎంతో ఆందోళనపడుతున్నారని సవిస్తరమైన వివరాలను చెప్పాను. మరొకసారి చెప్పటానికి ప్రయత్నిస్తాను. విసనకర్రలిచ్చినా కోడుతున్నాము. ఇప్పటికి హైదరాబాదుకు 88 మిలియన్ గేలన్స్ రోజుకు ఇస్తున్నాము. సింగూరు ప్రాజెక్టునుంచి ఎక్స్‌ట్రా తీసుకురావాలని ప్రయత్నములో కూడా ఉన్నాము. సింగూరు ప్రాజెక్టు ఫేజ్ I 1985 నాటికి పూర్తయితే 20 మిలియన్ గేలన్స్ రోజుకు వస్తుంది. అట్లాగే రెండవ ఫేజ్ 1991 నాటికి పూర్తి అయితే మరొక 30 మిలియన్ గేలన్స్ వస్తుంది.

1990 వ సంవత్సరానికి 150 మిలియన్ గ్యాలెన్స్ ఒక రోజుకు సరఫరా చేయటానికి అవకాశం వుంటుంది. 2011 సంవత్సరానికి అప్పటికి పెరిగే జనాభాకుట్టి రోజుకు 410 మిలియన్ గ్యాలెన్స్ నీరు కావలసి వుంటుంది. అప్పటికి కృష్ణానుంది రాని, గోదావరి నుండి కాని నీరు తీసుకురావలసిన అవసరం వుంటుంది. సింగూరు ప్రాజెక్టును పూర్తి చేయటానికి ఫండ్స్ ఇచ్చి పని సకాలంలో జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా వచ్చే సమ్మర్‌కు తీసుకున్న స్టెప్స్ విషయంలో 57 లక్షం రూపాయలతో 33 కె. వి. సబ్‌స్టేషన్ మంజీరాలో పెడితే రోజుకు 15 మిలియన్ గ్యాలెన్స్ నీరు ఈ వేసవికాలంలో ఇవ్వటానికి ప్రభుత్వం ఈమధ్య 57 లక్షల రూపాయలు మంజూరు చేస్తే ఎలక్ట్రిసిటీ బోర్డు వి. ఎల్. సి. కట్టడం జరిగింది. వారు వర్క్ చేశారు. ఈ సంవత్సరం వేసవికాలంలో 15 మిలియన్ గ్యాలెన్స్ పర్ డే ఇవ్వటానికి, ప్రభుత్వం స్టెప్స్ తీసుకున్నదని మనవిచేస్తున్నాను. మెట్రోపాలిటన్ వాటర్ వర్క్స్ ద్వారా హైదరాబాదు నగరానికి నీరు ఇవ్వాలనే పెద్ద పథకాన్ని చేపట్టి, తక్షణం రిలీఫ్ ఇచ్చే పథకాలను గురించి కూడా తెలియపర్చడం జరిగింది. కృష్ణా గోదావరి ఇన్వెస్టిగేషన్ పూర్తయింది. రిపోర్టు ప్రభుత్వానికి అందింది. అది పరిశీలనలో వుంది. వివరాలు తరువాత సభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :- హైదరాబాదు నగరంలో ఓక్క-పూటకూడా నీరు రావడం లేదు. ఆపోజిషన్ పార్టీవారితో, సిటీ ఎమ్. ఎల్. ఏ. లతో ఒక సమావేశం ఏర్పాటు చేయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :- ఇది చాలా ముఖ్యమైన సమస్య కనుక దీనిపై ఒక గంట చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఒక

ప్రాజెక్టును స్థాపించి, ఒక డిపార్ట్‌మెంటును స్థాపించి సర్వే చేయించిన తరువాత కరీంనగర్ బ్యారెజ్నింగ్ రిజర్వాయరునుండి హైదరాబాదు నగరానికి నీరు తీసుకుపోతారా లేదా అని అడుగుతుంటే దానికి సమాధానం చెప్పరేమిటీ?

శ్రీ కె. కళావెంకటరావు :- మాజగ్గర వున్నది సింగూరు, మంజీరా, హిమాయత్, ఉస్మాన్‌సాగర్ మొదలైన స్కీములు.

మిస్టర్ స్పీకర్ :- కరీంనగర్ బ్యారెజ్నింగ్ రిజర్వాయరునుండి హైదరాబాదుకు నీటిసరఫరా చేసే స్కీము వుండేది, దానికి కొంత డబ్బు ఖర్చుపెట్టబడింది, తరువాత డ్రాప్ చేయబడింది, అటువంటిది ఏమైనా వున్నదా అని గౌరవసభ్యులు అడుగుతున్నారు. దానికి సమాధానం చెప్పండి.

శ్రీ కె. కళావెంకటరావు :- మానేరునుండి నీరు లేనందుల్ల గోదావరినుండి, ఎల్లంపల్లినుండి ఇన్వెస్టిగేషన్ చేశారు...

సి.హెచ్. వెంకటరామయ్యగయ్య (సర్సాపురం) :- హైదరాబాదు సిటీకి మంచినీరు చాలా అవసరం. రోజురోజుకు జనాభా పెరుగుతున్నది. కాలనీస్ పెరుగుతున్నాయి. సభ్యుల ఆందోళన ఎక్కువగా వుంది కనుక ప్రతిపక్ష సభ్యులు కోరినట్లు దీనికి అర గంట చర్చకు అవకాశం ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె. కళావెంకటరావు :- అధ్యక్షా, నేను విపరంగా చెప్పాను కనుక ఇక దీనిపై అరగంట చర్చ అక్కరలేదు. 1981 కి మనం వాటర్ సప్లయి 128 మిలియన్ గ్యాలెన్స్ ఇవ్వాలసివుండగా 1991 కి 189 మిలియన్ గ్యాలెన్స్ కావాలి. 1991 వరకు వాటర్ సప్లయికి కావలసిన చర్యలు ఇప్పటికి తీసుకున్నాము. 2011కి వాటర్ సప్లయి చేయాలంటే కృష్ణనుండి కాని, గోదావరినుండి కాని నీరు తేవాలి. దాని ఇన్వెస్టిగేషన్ పూర్తి అయింది. ఆ వివరాలు సభ్యులకు తరువాత తెలియచేస్తాను. మరొక ఆరు సంవత్సరాలవరకు కావలసిన నీరుగురించి చర్యలు తీసుకొన్నాము. ఇక దీనిపై అరగంట చర్చ అవసరం లేదని అనుకుంటున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి (జహీరాబాద్) :- మంత్రిగారు సరైన సమాధానం చెబితే అరగంట చర్చ అవసరంలేదు...

Mr. Speaker :- You give a notice for half-an-hour discussion.

శ్రీ ఎం. భాగారెడ్డి :- అధ్యక్షా, అరగంట చర్చ అవసరం వుందని తమరు గ్రహించినందుకు తమరికి కృతజ్ఞత తెలుపుతున్నాను. హైదరాబాదు సిటీ పెరుగుతున్నది. జనాభా పెరుగుతూన్నారు, కాలనీస్ పెరుగుతున్నాయి. పెరిగిన జనాభాకు నీరు ఇవ్వవలి

సిన అవసరం వుంది. మానేరు ప్రాజెక్టులో నీరు లేవని మంత్రిగారు చెప్తుంటే ఆశ్చర్యంగానూ, విచిత్రంగానూ వుంది. సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్‌వారు నిన్నటో మొన్నటో పనకు ఎలాట్ చేసిన రోజారి నీటిని మరం వాడుకోలేని పరిస్థితిలో వున్నామని చెప్పడం జరిగింది. 800 టి. ఎమ్. సి. నీరు వుంది. కాని మరు స్టోరేజి లేదు. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక కమిటీని ఎప్పాయింట్ చేస్తే ఆ కమిటీ సర్వే చేసింది. శ్రీశైలం ప్రాజెక్టు స్టోరేజ్‌మీద కిందెక్ వాడుకున్న, వర్షాలు రెండు సంవత్సరాలు లేపోయినా స్టోరేజ్‌నుండి నీరు తీసుకోవచ్చు అని కె. వి. క్రిష్ణమూర్తి వాసరావు రిపోర్టు ఇచ్చారు. మంత్రిగారు ఆ రిపోర్టు చదివారో లేదో...

(సభలో మంత్రిగారు ఇవ్వలేదని అంటున్నారు...)

అది ఇవ్వలేదని అంటే అది ఆయన దౌర్భాగ్యమో, మంత్రిగారు చూసుకోలేదో

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :- ఒక గౌరవనీయులైన మంత్రిగారిని దౌర్భాగ్యుడు అని అనడం ...

Mr. Speaker :- That particular word is expunged from the records and you need not agaitated so much for that. I request the entire House that whenever such a serious subject is being discussed, you moust maintain silence; otherwise, you cannot come to a conclusion. In the process, you are losing interest on the subject. I will allow half-an-hour discussion on this, if any Member gives a notice.

(Interruptions)

Sri. K. Prabhakara Rao :- It is not at all unparliamentary.

Mr. Speaker :- I have already state that particular word "Dowrbhagyudu" will be expunged from the records.

(Interruptions)

I have given my ruling, please sit down.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- ఆధ్యక్షా, పాయింటు ఆఫ్ సబ్ మిషన్, బాగారెడ్డిగారి ఉద్దేశ్యం, వారు మాట్లాడే పద్ధతి మనకు కొత్తది కాదు, మనందరకూ తెలుసు. వారి ఉద్దేశ్యంలో ఇది దురదృష్టకరమైనది. అంటే అన్‌ఫార్చునేటు అనే దానికి తెలుగులో దౌర్భాగ్యం అని అని వుంటారు.

(ఇంటరప్షన్)

నా దౌర్భాగ్యము అంటే మై మిస్‌పార్చ్యూన్ అని అర్థం. దౌర్భాగ్యము అనేది అన్‌పార్లమెంటరీ కాదు. దౌర్భాగ్యుడు అంటే అది యాస్పెర్షన్ అవుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :- ఈ సభలో పండితులున్నారు, విద్యావేత్తలున్నారు దౌర్భాగ్యం అనేది అన్‌పార్లమెంటరీ పదమా ? అయన దౌర్భాగ్యమా, ప్రజల దౌర్భాగ్యమా అంటే అందులో తప్పేమిటి ? దౌర్భాగ్యం అనేది తప్పుకాదు.

మిస్టర్ స్పీకర్ :- ఒకసారి రూలింగు ఇచ్చిన తరువాత దానిని చర్చించే ఆస్కారం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, తమ రూలింగును ఛాలెంజ్ చేయడం లేదు. మీరు చెప్పిన దానిని ఒప్పుకుంటాము.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. భాగారెడ్డి : నేను ఒకరిపై యాస్పెర్షన్ కాదు. హైదరాబాదు పరిస్థితి తమకు బాగా తెలుసు. చాలామంది శాసనసభ్యులకు తెలుసు. ఎన్నిగంటలు నీరు వస్తుందో, ఎంతమందికి నీరు అందుతున్నదో అందరకూ తెలుసు. శ్రీ కె. వి. శ్రీనివాసరావుగారి కమిటి నివేదిక వుంది. నా కళ్ళతో నేను చూశాను. మంత్రిగారికి ఆఫీసర్లు ఇవ్వకపోతే అయనకు తెలియకపోతే హౌస్‌ను ఎందుకు మిస్‌గైడ్ చేయాలి? లేదని ఎందుకు చెప్పాలి? కనుక్కొని చెప్పవచ్చుకదా, లేనేలేదని చెప్పడం దీనిని దౌర్భాగ్యం కాకపోతే మీమి అంటారు? నేనుకూడా చాలాకాలంనుండి శాసనసభ్యుడిగా వున్నాను. తమరి రూలింగ్ మాకు సమంజసంగా కనిపించడం లేదు అయినా తమరు రూలింగ్ ఇచ్చారు కనుక ఒప్పుకోక తప్పదు. అతి ముఖ్యమయిన సమస్య నీటిని గురించి అడుగుతుంటే కేవలం ఒక వర్డింగ్ గురించి మేము చూస్తాం అంటే దానిని ఒప్పుకోవటానికి సిద్ధంగా లేము.

మిస్టర్ స్పీకర్ : భాగారెడ్డిగారూ, మీమీద మాకు గౌరవం వుంది. మీ గురించి ఎలాంటి కంప్లయింట్స్ లేవు. మీరు వాడింది దౌర్భాగ్యుడు మినిస్టర్ అన్నది యెంత వరకూ ...

శ్రీ ఎం. భాగారెడ్డి : నేను అదే అనివుంటే తప్పకుండా ఎక్స్‌పంజ్ చేయండి కాని నేను దౌర్భాగ్యుడు మినిస్టర్ అని అనలేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : మినిస్టరుది దౌర్భాగ్యం అంటే మా దౌర్భాగ్యం అంటే అది అన్‌పార్లమెంటరీ కాదు. మినిస్టరు దౌర్భాగ్యుడు అంటేఅదిఅన్‌పార్లమెంటరీ అని మేము ఒప్పుకుంటాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (రెవెన్యూ శాఖమంత్రి) : అధ్యక్షా, యీ చర్చ ఇంతటితో సమాప్తం చేస్తే బాగుంటుంది. స్పీకరుగారు రూలింగు యిచ్చారు. అయన

దౌర్భాగ్యం అన్నదాని గురించి రూలింగు ఇవ్వవలసి ఉంది. అది ఇన్‌పార్లమెంటరీ పదాలే రికార్డునుంచి తొలగించే అధికారం స్పీకర్‌గారికి వుంది. తొలగించడం అయిపోయింది. రూలింగు ఇచ్చిన తరువాత చర్చించడం ధార్మికంకాదని మనవి చేస్తున్నాను.

Dr. Y.S. Rajasekhara Reddy : I am not for any discussion on this subject but let us be very clear about this.

మంత్రిగారు దౌర్భాగ్యము అని అంటే అన్‌పార్లమెంటరీ అవుతుంది. కానీ మంత్రిగారి దౌర్భాగ్యం అంటే అన్‌పార్లమెంటరీ కాదు.

Mr. Speaker : What is the use of saying all that again ? Whatever he has stated, I have heard and the entire. House has heard it. I have already given my ruling. I have also expunged that word.

The question hour is over. The answers to the unaswered questions are placed on the Table of the House.

శ్రీ ఎ. నరేంద్ర : సిద్ధార్థ మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రశ్నలను పోస్టుపోన్ చేశారా ?

మిస్టర్ స్పీకర్ : రేపు తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, మిగతా క్వశ్చన్స్‌కు అన్సర్స్ చదివించండి. దేని మీది కోపమో మా ప్రశ్నలమీద తీస్తే ఎట్లా? అన్సర్లు నిన్న చదివించారు, ఇవాళ కూడ చదివించండి.

శ్రీ ఎ. నరేంద్ర : పోస్ట్‌పోన్ చేయబడుతుందని క్వశ్చన్స్‌ను ముందు తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ : ఆల్‌రైట్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మామూలుగా సప్లిమెంటరీ చేయదగిన క్వశ్చన్సును 8-30 నుండి 9-30 గంటలవరకు గల క్వశ్చన్ అవర్‌లో తీసుకుంటాము. ఆ తరువాత పోస్ట్‌పోన్ క్వశ్చన్సును తీసుకోవాలి. ఈ పోస్టుపోన్డ్ క్వశ్చన్స్ ఆవర్ అవర్‌లో ఇన్‌క్లూడ్ కావు. ఏ రోజు పోస్టు చేస్తే ఆ రోజు తీసుకుంటే బాగుంటుంది. ఫర్దర్‌గా ఆ రకంగా చేయండి.

Non Inclusion of Firumala in Revenue Mandal

78—

* 907 - Q— Sri M. Rami Reddy (Tirupathi) : Will the Minister for Revenue be please to state :

a) whether it is a fact that the whole area of Tirumala is not included in any Revenue Mandal: and

b) if so, the reasons thorefor ?

శ్రీ కల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి (రెవిన్యూశాఖ మంత్రి) :

ఎ) తిరుమలను తిరుపతి అర్బన్ రెవిన్యూ మండలంలో చేర్చడం జరిగింది.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(నో సప్లిమెంటరీస్)

Shifting of Avro base

79—

* 201-Q—Sarvasri N. Raghava Reddy, A. Lakshminarayana, Miryalguda, N. Indrasena Reddy, Baddam Bal Reddy, Karwan and A. Narendra, Himayatnagar :- Will the Minister for Transport Roads & Buildings be pleased to state :

(a) whether the Government are aware that the Avro base at Hyderabad is being shifted to Madras ;

(b) whether the Government also are aware that the Indian Airlines is alredy winding up the office of the Deputy Controller, Ground support (DCGS) Hyderabad for transfer to Madras ; and

(c) the action taken by the Government to stop this transfer ?

శ్రీ కె. జానారెడ్డి (రవాణా, రోడ్లు, భవనాలశాఖ మంత్రి) :

(ఎ) లేదండి.

(బి) లేదండీ. అయితే పరిపాలనా విషయాల కారణంగా హైదరాబాదు విమానాశ్రయంలోని డెప్యూటీ కంట్రోలరు (గ్రౌండు సపోర్టు) పదవిని మద్రాసుకు బదిలీ చేయడం జరుగుతున్నది.

కేంద్రప్రభుత్వ పర్యటన, పౌర విమానయాన యంత్రాంగశాఖకు ఈ విషయం గూర్చి లేఖ వ్రాయడం జరిగింది. పరిపాలనా విషయాల కారణంగా హైదరాబాదు విమానాశ్రయంలోని డెప్యూటీ కంట్రోలరు (గ్రౌండు సపోర్టు) పదవిని బదిలీ చేయడం జరుగుతున్నదని, దీనివల్ల హైదరాబాదు బేస్‌లో పర్కు లోడులోగాని, పర్కు ఫోర్సులోగాని తగ్గుదల వీల్పడదని వారు తెలియజేశారు.

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ నెంబర్స్ 80 అండ్ 19 (పోస్ట్ పోస్ట్ క్వశ్చన్స్) ఆర్ పోస్ట్ పోన్డ్.

SHORT NOTICE QUESTION AND ANSWER

80—A

Migration of Students to Professional Colleges in Other States

S. N. Q. No. 1344-C

Sarvasri Alapati Dharma Rao (Duggirala), R. Chenga Reddy, M. Baga Reddy)Zaheerabad), K. Venkateswara Rao, J. Chittaranjan Das (Kalwakurthi), Shivarao Shetkar (Narayanakedh), and V. Narasimha Rao (Pithapuram): Will the Minister for Health & Medical be pleased to state :

(a) whether the Government are aware of the fact that thousands of students are getting admissions into Medical, Engineering, Technical, Agriculture and Veterinary courses in Karnataka and Maharashtra States ;

(b) is it also a fact that Crores of rupees is flowing to the neighbouring States by way donations for admissions; and

(c) if so, the steps taken by the Government to stop the flow of money to other States by way of donations ?

డాక్టరు ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు (వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి) :

(ఎ) మన రాష్ట్రంనుండి పెక్కుమంది విద్యార్థులు, రాష్ట్రం చెలువది వృత్తి విద్యా కళాశాలల్లో ప్రవేశాలను కోరుతున్నట్లు తెలుస్తున్నది.

(బి) డబ్బు తరలి వెళుతున్నదనే విషయానికి సంబంధించి ప్రభుత్వంలో ఎటు వంటి సమాచారం లభ్యంగాలేదు.

(సి) స్థానిక విద్యాసంస్థల్లో ప్రవేశం పొందనట్టి విద్యార్థులు రాష్ట్రం చెలువలకి వెళ్ళడానికి నిర్ణయించుకుంటే ఆ విధంగా వారిని వెళ్ళనీయకుండా ఆపడానికి వీలుపడదు.

శ్రీ ఆలపాటి ధర్మారావు :- అధ్యక్షా, విద్యార్థులు ప్రొఫెషనల్ కోర్సెస్ చదవడానికి మహారాష్ట్ర, కర్నాటకలకు వెళ్ళి ప్రతి సంవత్సరము కోట్ల రూపాయలు కేపిటేషను ఫీజు చెల్లిస్తున్నారు. ప్రభుత్వమునకు ఆ విషయం తెలియదంటేదనేది వాస్తవంకాదు. డబ్బు తరలిపోతుంది. స్థితిమంతులు వెళ్ళి చదువుకొని వస్తున్నారు. ఆ తరువాత ఆనెం ప్లాయ్‌మెంటు తప్పదు. ఇక్కడ ప్రైవేటు కాలేజీలను రాకుండా చేశారు. ఎవరైనా కాలేజీలు పెట్టడానికి ప్రభుత్వంవద్దకు వస్తే ఓ. కె. చేయడంలేదు. ఇకముందు అయినా ఓ. కె. చేయడానికి ప్రయత్నం చేస్తారా? పేదలకు చదువుకోడానికి అవకాశం కల్పించడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకొని మెడికల్ కాలేజీలను, యింజనీరింగు కాలేజీలను స్టార్టు చేయడానికి అవకాశం వుందా ?

(Mr. Deputy Speaker in the Chair)

డా॥ ఎమ్. ఎస్. ఎస్. కోదేశ్వరరావు :- కొత్తగా కాలేజీలు ఏర్పాటుచేసే ఆలోచన ప్రస్తుతానికి ప్రభుత్వం ముందు లేదు. రాష్ట్రి అవసరాలకు సరిపడే ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు వెళ్ళే విద్యార్థులు ఇంత డొనేషను క్రింద కడుతున్నామని చెప్పటం లేదు. ఆయా కాలేజీంవారు కూడా ఈ విద్యార్థులు ఎంత చెల్లిస్తున్నారో చెప్పడం లేదు. వారు ఎంత డొనేషను తీసుకుంటున్నారనే విషయం కూడా చెప్పడం లేదు. నేషనల్ యావరేజి- లక్ష జనాభాకు మెడికల్‌లో 1.57 సీట్లు అవసరం అయితే 2.3 సీట్లు ఉన్నాయి. ఇంజనీరింగులో 5.38 అయితే 8.16 సీట్లు ఉన్నాయి. అందుచేత కొత్తగా కాలేజీలు స్థాపించే అవకాశం లేదు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. ఈ రాష్ట్రం నుంచి చాలామంది విద్యార్థులు ప్రక్కన ఉన్న మహారాష్ట్రకు, కర్నాటకకు వెళ్ళి అడ్మిషన్లు తీసుకొంటున్నారని మంత్రిగారు ఒప్పుకున్నారు. అది రహస్యమని నేను అనుకోవడం లేదు. అది అందరికి తెలిసిన విషయమే. కొన్ని లక్షలు ఖర్చు పెట్టి అడ్మిషన్లు తెచ్చుకొంటున్నారు. నేషనల్ యావరేజి చూసుకొని సంతోషపడి మన రాష్ట్రం ఇంత ఖర్చు పెడుతున్నదని సంతోషించారి. ఇంతకన్నా ఎక్కువ చేయవలసిన అవసరం లేదని ఫుల్ స్టాప్ పెట్టే అవసరం ఉందని నేను అనుకోవడం లేదు. డిగ్రీ కాలేజీలకు ఎంతో ఖర్చు పెట్టి నిరుద్యోగం పెంచుతున్నాము. టెక్నికల్ ఎడ్యుకేషను చాలా అవసరం. అది మన రాష్ట్రానికి, దేశానికి, ప్రపంచానికి ఎంతో అవసరం ఉంది. టెక్నికల్ ఎడ్యుకేషను చదువుకొని వారు ఇతర దేశాలలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొంటున్నారు, బాగుపడుతున్నారు, డిగ్రీ కాలేజీలు తెరుస్తున్నారు. అది తెరవడానికి రు. 5 లక్షలు ఇవ్వండి. బిల్డింగు ఇవ్వండని ప్రభుత్వము కొన్ని యార్డు స్టిక్సు పెట్టింది. దీనికి సంపన్న జిల్లాల వారు ముందుకు వచ్చి మెడికల్ కాలేజీకి ఇంత ఇస్తాము, ఇంజనీరింగు కాలేజీకి ఇంత ఇస్తాము, పాలిటెక్నిక్ కాలేజీకి ఇంత డబ్బు ఇస్తామని అంటే వాటికి పర్మిషను ఇచ్చుటకు ప్రభుత్వం ముందుకు వస్తుందా? మీరు డిగ్రీ కాలేజీలు - ఆర్ట్స్ కాలేజీలకు పెంచితే నిరుద్యోగం పెరగడం లేదా? పెరుగుతున్నది. అందుచేత ఏదైనా పెట్టుటకు ముందుకు వస్తే మెడికల్ కాలేజీకి ఎంత కడితే తెరుస్తారు. అదేవిధంగా ఇంజనీరింగు కాలేజీకి ఎంత కడితే తెరుస్తారు? పాలిటెక్నిక్ కాలేజీకి ఎంత కడితే తెరుస్తారు? దీనికి ఏమైనా ఒక యార్డు స్టిక్ ఉందా? ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రంలోని డబ్బు పోతున్నది. మన రాష్ట్రంలోని పిల్లలు ఇక్కడ చదువుకొనడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా?

డా॥ ఎమ్.ఎస్.ఎస్. కోదేశ్వరరావు :- కాపిటేషను ఫీజు యాక్సెప్టు చేయడ మనేది ప్రభుత్వ విధానం కాదు. దానికి బిల్లు కూడా తీసుకొని రావడం జరిగింది, ప్రయివేటు సంస్థలు విరాళం ఇస్తే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా అని గౌరవసభ్యులు అడుగుతున్నారు. ప్రస్తుతానికి 5 వేల మంది డాక్టర్లు, 5 వేల మంది ఇంజనీర్లు ఉద్యోగాలు లేకుండా నిరుద్యోగులుగా ఉన్నారు. అందుచేత కొత్తగా ఈ కాలేజీలు ఓపెన్ చేయడం

సిన అవసరం లేదు. ఒక డాక్టరును తయారు చేయాలంటే రు. 2 లక్షలు ఖర్చు అవుతుంది. వారు అంత ఖర్చు పెట్టుకొని చదువుకుంటే వారి సేవలు ఉపయోగించుకోలేక పోతున్నాము. వారు చదువుకున్న తరువాత వారిని నిరుపయోగంగా ఉంచుకోవడం మంచిది కాదు. ఇప్పుడు నిరుద్యోగులుగా ఉన్న డాక్టర్లను, ఇంజనీర్లను వినియోగించుకున్న తరువాత ఇంకా అవసరం ఉన్నదనుకుంటే కొత్తగా కాలేజీలు పెట్టడానికి ఆలోచన చేస్తాము.

శ్రీ ఎమ్. దాగారెడ్డి :- పెక్కోక్రాట్సుకు కాలేజీలు అవసరం లేదని అంటున్నాడు నేను వారి అభిప్రాయముతో ఏకీభవించలేను. పెక్కోక్రాట్సుకు రిమిట్ ఉండని అనుకుంటే మనం పొరపాటు పడుతున్నామని నేను భావిస్తున్నాను. అమెరికాలాంటి ఇతర దేశాలకు మన రాష్ట్రానికి సంబంధించిన డాక్టర్లు, ఇంజనీర్లు పోయారు. వారు ఇతర దేశాలలో నైపుణ్యాన్ని చూపిస్తున్నారు. ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు అమెరికా దేశంలో ఉద్యోగులుగా ఉన్నారని అంటున్నారు. పాస్ అయినవారికి ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం ఏమైనా గ్యారంటీ ఇచ్చిందా, లేదు. ఇశ్వరప్పకు ఆ బాధ్యత మీరెందుకు తీసుకుంటారు. డాక్టర్సుకు మీరు పోస్టింగ్సు ఇచ్చినా పోవడం లేదు. వారు ప్రయివేటు క్లినిక్సు పెట్టుకొంటున్నారు. ఈనాడు ఎన్నో డాక్టరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అప్పగ్రాడ్యుయేట్సును పెంచుకొంటూ పోతే పెక్కోక్రాట్సును పెంచుకొనడం మంచిది కాదని చెప్పడం బాగుండలేదు. అది మంచి పద్ధతి కాదు. మీరు డిగ్రీ కాలేజీలు ఎలా తెరుస్తున్నారో ఆదే పద్ధతి పైన వీటికి కూడా అవకాశాలు ఉంటాయా ? ఉంటే వాటికి యాష్టు స్టిక్సు ఏమిటి ?

డా. ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :- పెక్కోక్రాట్సు దేశంలో ఎక్కువమంది ఉంటే దేశానికి నష్టం కాదు. లాభమే. కాని రికరింగు ఎక్స్‌పెండిచరు చాలా అవుతుంది. అయినా ప్రస్తుతం ఉన్నటువంటి పెక్కోక్రాట్సు సరిపోతారు. ఇంకా అవసరం అనుకుంటే ఆ ఆలోచన పరిశీలించడం జరుగుతుంది. ప్రస్తుతానికి అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు.

శ్రీ ఆర్. రంగారెడ్డి : ఎక్కువ కాలేజీలు పెడితే అనెంప్లాయిమెంటు పెరుగుతుందని మంత్రిగారు చెబుతున్నారు. ఇక్కడ 8, 4 వేలమందికి ఇంజనీరింగు సీట్సు దొరుకుతున్నాయి. చాలా మంది విద్యార్థులు మన ప్రక్కన వున్న మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రానికు పోయి ఎంతో డొనేషన్స్ కట్టి చదువుకొంటున్నారు. వారు ఇతర రాష్ట్రాలలో చదువుకొన్న తరువాత ఇక్కడికే వస్తున్నారు. అందుచేత ఇక్కడ ప్రొఫెషనల్ కాలేజీలు పెడితే బాగుంటుంది. ఈనాడు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు పెట్టుటకు

అనుమతి ఇస్తున్నారు. దానికి ప్రపోర్షనేట్‌గా వృత్తి కళాశాలలు కూడా పెడితే బాగుంటుంది. అందుచేత పబ్లిక్ కాంట్రిబ్యూషన్ను తీసుకొని ప్రొఫెషనల్ కాలేజీలు ఏర్పాటు చేసే పీయు కల్పించాలని మనవిచేస్తున్నాను. డాక్టర్లు, ఇంజనీర్లు ఉద్యోగాలలో చేరనలసిన అవసరం కూడా లేదు. డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు చేసుకొంటున్నారు. ఇంజనీర్లు కూడా ప్రయివేట్‌గా ఇండస్ట్రీస్ పెట్టుకొనుటయో లేక వేరో ఒకటి చేసుకొంటున్నారు. అందుచే ఈ విషయాన్ని ఆలోచించి మన రాష్ట్రంలోని విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు పోయి చదువుకోవలసిన అవసరం లేకుండానే ఇక్కడే చదువుకొనుటకు కావలసిన ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

డా. ఎమ్. ఎస్. ఎస్. కోదేశ్వరరావు : పెట్రోకెమికల్స్ విషయంలో అవసరమైన దంతా ప్రభుత్వం చేస్తూనే ఉంది. ఇంజనీరింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్స్ విషయంలో ప్రస్తుతం అటువంటి విధానం ఏమీ ప్రభుత్వ ఆలోచనలో లేదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : కనీసం రాష్ట్రంలోని బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో మహబూబ్‌నగర్ జిల్లాలాంటి ప్రాంతాలలో - టెక్నికల్ స్కూల్స్ అధికంగా ఏర్పాటు చేయడానికి - ఇప్పటున్న కొరత తీర్చడానికి - ప్రయత్నం ప్రభుత్వము నుంచి జరిగితే - బహుశా ఇతర రాష్ట్రాలకు వెళ్ళి, అవసరముగా ఖర్చు చేసుకుంటూ ఉండడము వల్ల ఆ రాష్ట్రాలకు లాభం చేకూరుతున్నది - మన దగ్గిరే చేస్తే, విద్యార్థులకు ఉపకారం కల్పించిన వారమవుతాము - అటువంటి ప్రయత్నానికి ప్రాధాన్యత ఇచ్చి చేస్తారా ?

డా. ఎం. ఎస్. ఎస్. కోదేశ్వరరావు :– బ్యాక్‌వర్డ్ ఏరియాలలో ఐ. టి. ఐలు, పాలిటెక్నిక్‌లను ప్రోత్సహించాలనే ప్రభుత్వానికి ఉంది. ఆ వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. కావలందే తరువాత సేకరించి ఇస్తాను.

WRITTEN ANSWERS TO QUESTIONS

5th Day Working a Week

21—

95 Q—Sarvasri K. Nageswara Rao and Gangineni Venkateswara Rao : Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the State Government is considering to introduce 5-day working week for Government Offices ; and

(b) if so, the details ?

21—

95 A — (a) and (b) Orders were issued in G. O. Ms. No. 281, General Administration (Ser. C) Department, dated 17th June, 1985, introducing 5-day week in the offices of Andhra Pradesh State Government with effect from 1 st July, 1985. The revised office timings for all Government offices are from 10-00 a. m. to 5-30 p. m. with half-an-hour break for lunch between 1-00 p. m. and 2-00 p. m. Every Saturday will be a general holiday, in addition to Sunday.

Drought Conditions in Rayalaseema

22—

12 Q. — Shri V. Rambhupal Choudary : Will the Minister for Revenue be pleased to state :

(a) whether the Government is aware that severe droguht conditions are prevailing in Rayalaseema particularly in Kurnool district ;

(b) whether the Government is aware that the agricultural labour is migrating from Pattikonda and Alur taluks in Kurnool district to the other parts of the State ; and

(c) the steps Government is taking to tackle the above situation ?

A. — (a) Yes, Sir,

(b) In Pattikonda taluk there is no migration of labour. But from 7 villages nearly 1,500 families are reported to have gone for ekening out their livelihood for a short period of two to three months and no permanent migration took place. The said labourers are likely to return onsetting of monsoon. About 3,000 to 4,000 agricultural labourers went to border villages of Siriguppa and Bellary taluks of Karnataka State from Alur taluk villages. Agricultural labour on the border villages of Alur taluk generally used to go to adjoning villages of Bellary district of Karnataka State for cotton picking and for labour in sugarcane fields as wages offered there are higher and attractive. This practice has been in vogue since many years.

(c) Government have released an amount of Rs. 415.625 lakhs to Kurnool district for undertaking employment generation works and supply of drinking water in rural and urban areas, etc., under Drought Relief Programme during 1984-85 and 1985-86.

Help to Fire Victims of Villutla Village

23—

284 Q. — Sri Ch. Vidyasagar Rao : Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that a fire was broke out at Vellutla village of Metpalli taluk of Karimnagar district on 20th April, 1985 causing damage to the turmeric store, as well as damaging the structure of 120 houses/catlle sheds of Kapus and 100 houses of Harijans :

(b) if so, the quantum of loss in terms of money ;

(c) whether any measures have been taken by the Government to help the victims of fire ; and

(d) if not, why?

A.— (a It is a fact that a fire accident took place on 20th April, 1985 in which 141 houses were completely gutted,

(b) The loss is estimated at Rs. 37,53,000.

(c) The District Collector, Karimnagar had paid ex gratia payment (at) a Rs 250 to each of the effected 158 families and Rs. 75 to an affected tenant, according to rules. Further 176 sarees and 168 dhothis were also distributed to the fire victims. Adequate arrangements were also made to supply free food, treatment to the injured and shelter to the victims of fire accident in the village,

d) Does not arise.

Absorption of Part-Time Village Officers

24—

460 Q.-Sri R. Chenga Reddy : Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the State Government have agreed in the Supreme Court that the part-time Village Officers having academic qualifications who were removed from service will be absorbed as Village Assistants ; and

b) if so, the action taken by the Government to that effect?

A. — (a) The answer is in the negative. The Government had only stated before the Supreme Court that such of those Village Officers who possess the required qualifications as prescribed and otherwise found suitable will also be considered for appointment of Village Assistants subject to the availability of the posts.

(b) Rules regulating the recruitment ard conditions of service of Village Assistants are under process keeping in view the statement made by Government before the Supreme Cout.

Help to Fire Accident Victims of Badevaripalem

25—

516 Q. — Sri Gangineni Venkateswara Rao : Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that fire accident occurred in Badevaripalem of Palla Patla taluk of Guntur district on 12th April, 1985 ;

(b) the number of persons died in that accident ;

(c) the estimated loss of property ;

(d) the reasons for the accident ; and

(e) the help rendered by the Government to the victims of the accident ?

A. — (a) Fire broke out at about 1-00 p. m. on 12th April, 1985 in hayricks on south-west corner of Badevaripalem. hamlet of Arepalli (village) of Palla Patla taluk (present Cherukupalli Mandal), Guntur district accidentally.

(b) There was no human loss in the accident. But one small buffalo was lost.

(c) The estimated loss of property was Rs. 6,00,000, 40 thatched houses, one tiled house, eleven cattle sheds, 10 and 15 paddy granneries were lost in the fire. Currency worth Rs.8,000 was also lost.

(d) Accidental, no foul-play is suspected.

(e) Monetary relief was paid at the rate of Rs. 250 to eight eligible victims by the Collector, Guntur, the other victims were not paid monetary relief as they are rich ryots owning wet patta lands of 1 1/2 acres to 14 acres. Feeding arrangements were made on the night of 12th April, 1985 with the help of the local rice millers, rice was also supplied. Police petroling was arranged to avoid un-toward incidents.

Construction of Bridge/Road Dam at Seetapuram

26—

253 Q.— Sri R. B. Ratna Sabhapathy : Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) whether there is any proposal with the Roads and Buildings Department to construct a bridge or road dam at Seetapuram in Rachagudipalli Panchayat, Sidhout taluk, Cuddapah district; and

(b) if so, the action taken there on?

26—

253 A.—(a) No. Sir.

(b) Does not arise.

Exhorbitant prices in R.T.C. Canteens

27—

282 Q.—Sri V. Rambhupal Choudary : Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) whether the Government are aware of the deteriorating quality of food items supplied in the APSRTC Canteens;

(b) whether the Government propose to check the exhorbitant prices charged by the Management of the R.T.C. Canteens; and

(c) whether the Government propose to maintain quality of food items in R. T. C. Canteens.

A. —(a) Andhra Pradesh State Road Transport Corporation is leasing out the canteens at bus stations on sealed tender basis. Bidders offering the highest rent are permitted to run the canteens for a period of six years on enhancement of the rent beyond 3 years ; keeping in view the complaints/suggestions received from the travelling public and the Honourable Members, the Corporation has been issuing repeated instructions to is Unit Managers for frequent instructions of canteens to ensure quality and quantity of food stuff supplied by them. To cheek quality and quantity of food stuff, the Corporation also directed the Managers concerned to incorporate a clause in the agreements to be entered into with lessees, providing for termination of the contract and or imposition of penalty at any time, if the quality and quantity of food stuffs supplied is below the standard or unhygienic. Besides, to ensure standard maintenance of canteens at bigger bus stations, the Corporation had recently issued instructions to incorporate clauses relating to the following aspect in future agreements with lessees of the canteens ;

(i) Preparation, storage and supply of edibles in stainless steel vessels ;

(ii) Keeping the canteen premises in hygienic condition by frequently cleaning the furniture and flooring with detergents and using bio-gas or gas for cooking purposes instead of husk coal ; or fire wood ; and

(iii) Provision of uniforms to the suppliers and cleaners in the canteens in addition to ensuring better maintenance :

(b) and (c) The Government of Andhra Pradesh through G. O. Ms. No. 610. Food and Agriculture (CS-III) Department, dated 23rd November, 1984 had revised the prices of edibles supplied in hotels in the State in addition to fixing the quantity to be supplied. On the advice of the Government, the Corporation had also issued instructions to the Unit Managers to enforce implementation of these prices and quantity of food stuff supplied by the canteens located in Andhra Pradesh State Road Transport Corporation bus stations. Copies of the Government Order were also sent to the Managers for serving on the lessees of the canteens for implementation. Thus the prices and quantity of food stuffs to be supplied in the canteens located in Andhra Pradesh State Road Transport Corporation bus stations are also regulated and these lessess are liable for penalty/ termination of contract if found violating the orders of the Government, besides the powers of the Government Department to prosecute or fine the lessees.

Over-Bridge Across Aranair River

28—

303 Q. — Sri R. Chenga Reddy : Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) whether there is any proposal with the Government to construct over-bridge across Araniar River near Narayanavanam, Aranyam Kandriga and Ramagiri; and

(b) if so, the details thereon?

A—(a) Yes. Sir. There are proposals with the Government to construct high level bridges across Araniar near Narayanavanam, Aranyam Kandriga and Ramagiri.

(b) Details of the bridges are as follows :

1. Bridge at Narayanavanam : This bridge is proposed across Araniar at Km. 4/2 of Puttur-Satyaveedu road. An estimate for Rs. 25.00 lakhs has been prepared but due to inadequacy of funds under Plan, this work could not be taken up.

2. Bridge at Aranyam Kandriga: The bridge is proposed across Aranair river at Km. 9/6 of Puttur-Satyaveedu road. An estimate for Rs. 62.21 lakhs has been received from the Chief Engineer (Roads and Administration) for approval of the Government. The same is under examination with reference to funds position.

3. Bridge at Ramagiri : The bridge is proposed across Aranair river at Km. 24/6-8 on Puttur - Satyaveed road. An estimate amounting to Rs. 53.4 lakhs has been received from the Chief Engineer (Roads & Admn.) for approval of the Government. It is being examined with reference to funds position under Plan.

Take-over of Z.P. Road from Sreekalahasti to Tiruttani

29—

308 Q. — Sri R. Chenga Reddy : Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) whether there is any proposal with the Government to take-over Zilla parishad road from Sreekalahasti to Tiruttani via. Pichetur by Roads and Buildings Department.

(b) If not, whether the Government consider to take-over the same?

A.—(a) No, Sir,

(b) It will be considered as and when the funds position of the Roads and Buildings Department is improved.

Railway Line to Karimnagar

30—

410 Q. — Sarvasri Ch. Vidyasagar Rao and A. Narendra Will the Minister for Transfort, Roads and Buildings be pleased to state :

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :– అదికాదు. మనము ఫోరం చేసుకొన్న రూల్సుకు వ్యతిరేకంగా పొమ్మని, వ్యతిరేకంగా నడిపించమని ప్రభుత్వమే చెప్పడం ఎంతవరకు సమంజసమో ఆలోచించండి. వారే స్పష్టంగా చెబుతున్నారు. మీ రూల్సు ప్రకారం మేము నడుపుతాము. మీరు 14-15 మందివి లేబర్స్‌ని ఎక్కించమని అన్నారు. మీరు ఎక్కించండి. లేదా లేబర్ తక్కువ వున్నాసరే ఇద్దరున్నాసరే దానిలో జరిగే నష్టానికి ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ యివ్వాలసిన నష్టానికి మీరు బాధ్యులని వ్రాతమూలకంగా వ్రాసి యివ్వండి. లేదా ఒకరున్నా సముద్రములోకి పోవచ్చునని అంటే రూల్సును చేంజి చేయమనండి. అట్లా కాకుండా, మీరు మాత్రం రూల్సును ఫ్రేం చేస్తారు, దానికి వ్యతిరేకంగా వారిని నడపమని చెప్పడం ఏమిటీ? మన ప్రభుత్వము రచ్చిన తరువాత నిరుద్యోగులకు ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెబుతూ వస్తున్నాము. అక్కడ ఎక్కువ ఉద్యోగాలు ఇంప్లిమెంటు కావలెనని, ఉద్యోగాలు మేము ఇస్తామని వాళ్ళు అంటూవుంటే కొత్తవారిని ఎందుకు రిక్రూట్ చేసుకోవడంలేదు. అక్కడ కొంతమంది స్వార్థపరులు ఎక్కువ ఉద్యోగావకాశాలు కలుగకుండా కొన్ని అవరోధాలు కల్పిస్తున్నారు. కాబట్టి ఎంతవరకు మంది అవసరమో అంతవరకు తీసుకొని, ఈ 'క్రూ' ఎంత అవసరమో అంతమందిని సముద్రంలోకి పంపి, బోటు ఓనర్ తప్పుడు మార్గాలలో ఏదయినా చేస్తే వెంటనే చర్యలు తీసుకోవలెనని కోరుతూ, చర్చర్సుకు కావలసిన సేఫ్టీ ఎక్విప్‌మెంట్ యివ్వకుండాపోతే అది రూల్స్‌ను అతిక్రమించడం అవుతుందని, అటువంటి వారినివిష్ చేయాలని కోరుతున్నాను. మధ్యలో ఏదో పెట్టుదామని ఈ విధంగా చేయడం బాగులేదు. కొందరు సభ్యులు మాట్లాడుతూ ఈ సెక్షన్ రాకపోతే లేదా ఈ యాక్టు కాకపోతే యింకొకటి ఏదైనా వెతికి, దానిక్రింద అరెస్టుచేయండి, దానిక్రింద హేరాస్‌చేయండి. బెయిల్ ఎట్లా తెచ్చారు అని అనటం సమంజసం కాదు. స్పెసిఫిక్‌గా క్లారిఫికేషన్ ఇవ్వండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- క్రొవ్వుదోపిడి, కార్మికదోపిడి ప్రసక్తి ఇక్కడ ఏమీ లేదు. అభిప్రాయ భేదాలే మూలకారణం. గతములోని నియమాలని అతిక్రమించే ఆలోచన లేదు. ఏ పద్ధతి ప్రకారం లైసెన్సులు యిచ్చామో దానిప్రకారం కావలసిన రక్షణ సామాగ్రి, సిబ్బంది వున్నప్పుడే నడుపగలుగుతాము. యిబ్బంది పడ్తే మరొక ప్రత్యామ్నాయ మార్గానికి ఆలోచన చేస్తాము.

శ్రీ జి బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా. 14 వ తారీఖున రాజీ చేయడం జరిగింది. 16 వ తారీకునుంచి బోటులు త్రిప్పుతామని యజమానులు చెప్పడం జరిగింది. 16 వ తారీకునుంచి బోటులు త్రిప్పకుండా వాళ్ళుచ్చి కోర్టులో స్టే తీసుకోవలసిన ఆవశ్యకత ఏమి వచ్చింది. దోపిడీలేదు అంటున్నారు. మొత్తం ఒక్కొక్కరూ యజమానికి 5, 6 పడవలు ఉన్నాయి. ఒక్కొక్క పడవకి నెలకి 8 వేల రూపాయలు ఈ కార్మికులు సంపాదించిన దాంట్లోనుంచి 50 శాతము యజమానులకు పెట్టుబడి వుంది. ఇక్కడ ఈ కార్మికులు కొంచెం ఎక్కువ మొత్తం చస్తుంది అన్న విషయంలో యజమానులు వేరై వారిని అవలంభిస్తున్నారు. ఇక్కడ చీలో విధంగా చీలిక తెచ్చి వారిని విడదీయాలి అనే ప్రయత్నములో ఇది వుందిగాని మేలుచేసే విషయం కాదు. రూల్సు వైలేషను అంటే ఇన్నాళ్ళకు చి ఎందుకు చేయలేదు? సేఫ్టి మేజర్సు ఇన్నాళ్ళబట్టి తీసుకుంటా ఇప్పుడు గుర్తుకు వచ్చి దా యాజమాన్యానికి? రూల్సు వైలేషను ఇప్పుడు వచ్చిందా ఇక్కడ? అందుకోల్ల పోర్టు అధికారుల అశ్రద్ధకూడా వుంది ఈ విషయంలో. పోర్టు అధికారులు కనుక సహృదయముగా మొదటినుంచి ఇంప్లిమెంటుచేసి అక్కడ సేఫ్టి మేజర్సు తీసుకుని వుంటే అసలు ఈ పరిస్థితి వచ్చేదికాదు. అసలు యాజమాన్యం వేరే వైఖరి అవలంభిస్తున్నది కనుకనే ఈ 16 వ తారీకునుంచి అక్కడ పడవలు నడవడంలేదు. ఆ విషయం మంత్రిగారు గమనించారా లేదా?

శ్రీ ఎన్, ఇంద్రసేనారెడ్డి : ఇంప్లిమెంట్ చేయనటువంటి ఆఫీసర్సుమీద ఏమి వీక్షన్ తీసుకుంటారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇది సరంగులకు కళాసీలను మధ్యన వచ్చిన అభిప్రాయ బేధాలు అన్నాను నేను. పోర్టు ఆఫీసర్సు, సరంగులు, కళాసీలు, ప్రయివేటు బోటు ఓనర్సు వీరందరు కలసి ఇదివరకు కొంత చట్టాన్ని ఉల్లంఘించి కావలసిన రక్షణ పరికరాలు కావలసినంతమంది సైనికైడు స్థైర్యత లేకుండా సముద్రంలో ప్రయాణం చేసిన మాట వాస్తవమే. ఈ విషయాలు నా దృష్టికి నిన్న మాత్రమే రావడం జరిగింది. దీనిపైన తప్పనిసరిగా చర్య తీసుకోడానికి ప్రభుత్వానికి ఏ ఒకమైన ఆక్షేపణ లేదు. అధ్యక్షా, ఒక ఇబ్బంది ఉన్నది ఇక్కడ. రెండు ట్రేడు యూనియన్లకు మధ్యన ఈ గొడవ ప్రారంభం కావడంచేత సరంగులకు మాత్రమే కళాసీలను అప్పాయింటు చేసుకునే అధికారం వుంది. మిత్రులు బుచ్చయ్య చౌధరిగారు చెప్పినట్లు పడవలో వచ్చే ఆదాయంలో

సగము బోటు ఓనర్సుకి ఇస్తున్నారు మిగిలిన సగములో వాళ్ళ భాగాలు పంచుకుంటూ వున్నారు. 15 మందికి బదులు 10 మంది పని చేసుకుంటూ ఉండడంవల్ల 15 మంది పంచుకోవలసినటువంటి లాభాలను తామే తీసుకోవచ్చునని అధికంగా సంపాదించుకోవచ్చును అనేటటువంటి ఆలోచన కొద్దీ ఈ కార్యక్రమం గతంలో జరిగింది.

ఇన్సూరెన్సు వగైరా క్లెయిము చేయడానికి పడవలు మునిగిపోయినటువంటి సందర్భములో ప్రాణాపాయ పరిస్థితులనుంచి తప్పించుకోవడానికి కావలసినటువంటి మంది బలముకూడా అవసరము అనేటటువంటి విషయం నోటిపై చేశారు అధ్యక్షా. ఈ కలెక్టరు ఆర్. డి. ఓలు వగైరాలు అందరు కలిసి ఏర్పాటు చేసినటువంటి నిబంధనలు వారు ఏర్పాటుచేసిన ఒడంబడికలకు కట్టుబడకుండా పోవడానికి ఇవే కారణాలు ఏమో. వెంటనే బోటు ఒనర్సు అంటున్నారు. మేము ప్రత్యేక సిబ్బంది ఉంటేనేగాని పోమని. రక్షణ పరికరాలు కావాలే అంటున్నారు, గతములో లేనటువంటి రక్షణ పరికరాలు తెప్పించడానికి బోటు ఓనర్లు అందరుకూడా ఈ పాటికే కలకత్తా వగైరా తలోకవైపుకి వెళుతున్నారు. ఈ పాటికివచ్చి ఉండవచ్చు. లేదా రెండు మూడు రోజులలో మొత్తం రక్షణ పరికరాలు వస్తాయి. రక్షణ పరికరాలతోబాటు పూర్తి సిబ్బందివుంటే తప్ప మేము పోము అని వాళ్ళు అంటున్నారు. సిబ్బందిని వెంటనే ఆప్పాయింటు చేసుకోవడంవల్ల కష్టం అవుతుంది. అనే ఉద్దేశముతో వేరే యూనియన్ అంటున్నారు. ఏది ఏమైనా ఈ సమస్యలు అన్నీ ఈ రోజు పరిష్కార మార్గానికి వస్తాయి. దానికిగాను నా ఆఫీసులో ఈ చర్చలకు గాను వాళ్ళందరిని ఆహ్వానించడం అయినది. ఆ ప్రాంతానికి సంబంధించినటువంటి శాసన సభ్యులుకూడా ఆ కార్యక్రమంలో పాల్గొని సునాయాసంగా పరిష్కరించడానికి చేదోడు వాదోడుగా వుంటే అన్నీ సత్వరముగా జరుగుతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి (రాయచోటి) : మంత్రిగారు ఎంతసేపూ 14 వ తేదీ స్టీరింగు కమిటీ చేసిన ప్రతిపాదనలే త్రిప్పి త్రిప్పి చెబుతున్నారు తప్ప అసలు ఇప్పుడు మనం ఏమి చేస్తున్నామో స్పష్టంగా చెప్పలేదు. ఇకపోతే నాసాక్రిందనో అంకో ప్రత్యేక చట్టము క్రిందనో వాళ్ళని అరెస్టు చేయమని నేను కోరడములేదు. అసలు ఆ కార్మిక చటమేలేదు. కార్మిక శ్రేయస్సుకి భిన్నంగా జరుగుతున్నది. కార్మికుల శ్రేయస్సుకి మీరు ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించే ప్రతిపాదన ఉన్నదా? లేదా? రూపొందించి తీరాలి అని మాత్రము మేం డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఏదయినా లేబరు యూనియన్‌గా సొసైటీగావస్తే వాళ్ళకు వర్క్స్ చేసుకోడానికి కొంత ప్రయారిటీస్ ఇస్తామని. ఈ వేళ ఒక లక్ష రూపాయలు చేస్తుంది ఒక్కొక్క పడవ ఈ కళాసీలు వాళ్ళు సొసైటీలుగా ఫారమ్ అయివస్తే ప్రభుత్వము వారికి సహాకారము అందించి సహాయ పడడానికి ఏదయినా ప్రయత్నం చేస్తుందా? దానికి మంత్రి గారు క్లియరుగా సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : యీ ఇష్యూ వేరు. ఇప్పుడు మినిట్ అవుతున్నది. మిస్ లీడింగు ఎందుకు?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : మిస్ లీడింగు కాదు. వాళ్ళు సైలెంటుగా ఫారమ్ అంటే అవకాశం కల్పిస్తారా అని అడుగుతున్నాను

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : గౌరవ శాసనసభ్యులు చట్టాన్ని సంస్కరించి అవసరమయితే యజమానాన్ని అరెస్టు చేయండి. శ్రమ దోపిడీ అంటున్నారు. ఇప్పుడు ఏరీతిని ఏ రకంగా అరెస్టు చేయాలి అనేటటువంటి విషయం చాలా కాంప్లికేటెడ్ ఇష్యూ. బోటు ఓనర్సే తీసుకువెళ్ళడానికి సిద్ధముగా ఉన్నాము రమ్మని కూలీలను పిలుస్తున్నారు. కూలీలు అన్నీ ప్రొవైడు చేస్తేనేగాని రాము అని కొందరు అంటున్నారు. కొంతమందే ఉండాలని పూర్తి మందిని అప్పాయింటు చేసుకోవడానికి వీలు లేదని మరికొంతమంది అంటున్నారు. కేవలం చట్టపరిధిలో వారిని అరెస్టు చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. వాళ్ళందరినీ ఐకమత్యంతో అన్యోన్యంగా పరిష్కారం చేయడానికి కావలసిన అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. ఇంద్రసేనారెడ్డిగారు అడిగినట్లు ప్రత్యేక రక్షణ ప్రొజాపాయ పరిస్థితినుంచి తప్పించుకోవడానికి కావలసిన రక్షణ పరికరాలు కొని ఇస్తున్నాము. [illegible] వాత బోటులకు ఎంతమంది ఉండాలో అంతమంది ఉండేటట్లు నియమాళి వీర్పాటు చేస్తున్నాము. ఇది బోటు ఓనర్సుకి లేబరుకి మధ్య జరిగినటువంటి స్థానికమే. దీనిలో ప్రభుత్వం ప్రత్యక్షంగా ప్రభుత్వం చొరవ చేసుకోవలసిన అవసరం లేదు. అయినా ప్రభుత్వం చొరవ చేస్తున్నది. ఎందుకంటే కొన్ని కోట్ల రూపాయలు వస్తువులు స్థభి చిపోయడంచేత. మేము మేగ్జిమం చేయగలిగేది చట్టరీత్యా ఆ బోటు ఓనర్సుది. వీరయినా పొరపాటు ఉంటే వారు రానటువంటి పరిస్థితిలో మేము వాళ్ళ లైసెన్సులు కాన్సిలు చేయడంగాని ఆ బోటులు స్వాధీనం చేసుకోవడం కాని చేయవచ్చు. ప్రత్యేకంగా నాగిరెడ్డిగారు చెప్పినట్లు దీనిపై ఏదో ఏక్షను తీసుకోవడం అనేది అవసరంలేదు. తీసుకోవలసిన అవసరంలేదు. మేము ఏక్షను తీసుకుంటామని అనే ఉద్దేశంతోనే వారు హైకోర్టుకి పోయి స్టే తెచ్చారు. [illegible] బుచ్చయ్యచౌదరిగారు చెప్పారు. ఇది పరిశీలించవలసి వుంటుంది. బోటు ఓనర్సు అందరు కళాసీలు ఏదైనా ఒక సహకార పరిధిలో ఒక సంఘాన్ని స్థాపించారు అనుకున్నప్పుడు దీనికి కావలసిన నిబంధనల మేరకు వీలు ఉందేమో చూసి తప్పకుండా కార్మిక శ్రేయస్సు కోసం ప్రయత్నం చేస్తుంది ఈ ప్రభుత్వం.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి) :- ఎంతసేపు ప్రయివేటు సెక్టారు గురించే ఆలోచిస్తున్నారు. ప్రభుత్వం తరపున కార్మికులకు ఎమైనా రక్షణ కల్పిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- కార్మికులకు అన్యాయం జరిగిన సందర్భంలో కార్మికులకు రక్షణ కల్పించడం జరుగుతుంది. వెల్ఫేరు ఫండు అనేటటువంటిది వారి వారి ఇష్టా ఇష్టాలపైన ఆధారపడి ఉన్నది.

శ్రీ ఎ. నరేంద్ర :- కొత్తగా వర్కర్సుని ఆప్పాయింటు చేయడానికి ఏమైనా ప్రభుత్వం ఆలోచిస్తోందా? ఎవరిని ఎట్లా అరెస్టు చేయాలి అని మంత్రిగారు అంటున్నారు. అధికారులు ఏమిచేశారు. అధికారులు ఇంప్లిమెంటు చేయకుండా ఉండడంవల్ల సమస్య ఉత్పన్నం అయింది. కాబట్టి అధికారులమీద చర్య తీసుకున్నారా, తీసుకోకపోతే తీస్తారుంటారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- ఈ వ్యవహారం ముగ్గురు కలిసి జరుపుతున్నారు అనే మాట నా దృష్టిలోనికి నిన్ననే వచ్చింది. లైసెన్సులో స్పెసిఫై చేసిన ప్రకారం కాపలసిన నిబంధనలను ఉల్లంఘించి తప్పచేసిన అధికారులను శిక్షించడానికి భవిష్యత్తులో ఈ రకమైన కార్యక్రమాలు లేకుండా పూర్తిగా ఫుల్‌ఫిల్ చేసినవారికి మాత్రమే లైసెన్సులు ఇవ్వడానికి మాకు ఆక్షేపణ లేదు. కాపాడినంత వరకూ ఉంటేగాని ప్రమాదాలనుంచి తప్పించుకోడానికి గాని ఇన్సూరెన్సు క్లెయిమ్ చేయడానికి గాని వీలుండదు అనే విషయం స్పష్టమయింది. తప్పకుండా నిబంధనలకు అనుగుణంగా ఉంటుంది.

re : Closure of D. B. R. Mills.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, ఈ డి. బి. ఆర్, మిల్సు విషయంలో 4, 5 రోజుల క్రితము మేము యిచ్చిన 829 మోషన్‌ను యాక్సెప్ట్ చేయకుండా త్రోసిపుచ్చారు. పరల ఒకసారి యిలర సభ్యులు యిచ్చినదానిని యాక్సప్ట్ చేస్తూ మొదలు యిచ్చిన మమ్మల్ని పిలవకుండా సీతారాంగారి పేరు మొదలున పెట్టారు. ఇదంతా చూస్తూ వుంటే లెజిస్లేచర్ డిపార్టమెంటు సెక్షన్‌లో మేనేజ్ చెస్తున్నారని అనుకోవాలి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :- విప్‌గారు ముందు మాట్లాడిన తరువాత వారు చెప్పిన విషయాలకంటే ఎక్కువ ఏమైనా ఉంటే తమరుకూడా మాట్లాడవచ్చును.

శ్రీ ఎ. నరేంద్ర :- విప్‌గారు మాట్లాడటమేమిటి? ముందుగా నేనే మాట్లాడాలి.

శ్రీ డి. సీతారామ్ :- ఏదైనా ఒక తప్పు జరిగినపుడు ప్రతి శాసన సభ్యునికి, యీ సభలో చెప్పే హక్కు ఉన్నది. మా ఆలోచనను కూడా వ్యక్తపరుస్తూ రూలు 829 క్రింద నోటీసు యిచ్చి ప్రభుత్వం సకల చర్యలు తీసుకోవాలని కోరడంలో తప్పులేదు. ఇపుడు ముఖ్యవిషయం ఏమిటండే ఆగస్టు రెండవ తేదీనుండి యీ మిల్సు మూత పడిపోయినాయి. ఆక్కడ ప్రయివేటు మెనేజిమెంటు దీనిని నడుపుతున్నది. ఆ మిల్సును మూసివేయడం మూలంగా కార్మికులకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని దీని ముఖ్య ఉద్దేశ్యం. మిల్లుదగ్గర బి. జె. పి. వారు యాత్రగా వచ్చినపుడు ఆక్కడ పోలీసులచే లారీచార్జీ జరుపబడింది. ఆక్కడ డి. బి. ఆర్. మిల్సులోని కార్మికులు వారికి జరుగుతున్న అన్యాయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నారు. అటువంటపుడు పోలీసులు తీసుకున్న ఆ లాఠీచార్జీ చర్యను ప్రతిఒక్కరము

ఖండించాము. డి. బి. ఆర్. మిల్స్ ఓపెన్ చేయించవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద ఉంది.

మన ప్రభుత్వం యింతకు ముందు తప్పకుండా యీ మిల్స్ తెరుస్తామని హామీ యివ్వడం జరిగింది. ఆ హామీని యిపుడు ముఖ్యమంత్రిగారు నిలబెట్టుకోవాలి. ఇక్కడ యీ డి.బి.ఆర్. మిల్స్‌ను మేనేజ్‌మెంటువారు తీసుకోవారి అప్పటపు లీగల్ కిటికల్టీలు ఉన్నపుడు శ్రీ కృష్ణంరాజుగారు దీనిని తీసుకోవడానికి ముందుకు వచ్చి ప్రభుత్వంలో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ కృష్ణంరాజుగారు తరువాత రూ.50 లక్షం రూపాయల సేకరణ కోసం రిజర్వ్ బ్యాంకు గవర్నర్‌ను కాంటాక్ట్ చేయడం జరిగింది. ఈ విషయంలో యీ రాష్ట్ర ప్రభుత్వం కూడా కృష్ణంరాజుగారికి తోడుగా ఉండి డబ్బు అందేలా వారికి చూస్తే యీ మిల్లు త్వరలో తెరుచుకుని కార్మికులలో అశాంతి తొలగిపోతుంది. అపుడే రాష్ట్ర అభివృద్ధికి కూడా దోహదం అవుతుంది. మేనేజ్‌మెంట్లు ఎక్కడయినా అన్యాయాలు చేస్తూ ఉంటే యీ ప్రభుత్వం చూస్తూ ఊరుకోకూడదు. ఆ అన్యాయాలను సరిదిద్దాలి. ప్రభుత్వము ముందుకు వచ్చి యీ కార్మికులకు రెండు నెలల జీతం యిచ్చి, కార్మికుల మేనేజ్‌మెంటువారికి ఉన్న తగాదాలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ (అసిఫ్‌బాద్) :- అధ్యక్షా, హైదరాబాదులో మన ఎమ్మెల్యేకి సమీపంలో 520 రోజులనుంచి డి.బి.ఆర్. మిల్స్ లాకౌట్ జరిగిన తరువాత నుండి కార్మికులు నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ డి.బి.ఆర్. మిల్స్ మరల తెరిచే సమస్యను మన రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పరిష్కరించవలసి ఉంది. ఈ విధంగా లాకౌట్ 520 రోజులనుంచి జరుగుతున్నా లేబర్ డిపార్టుమెంటు, ప్రభుత్వం నుంచి ఏవిధమైన కదిక జరగలేదు. ఒకవేళ జరిగి ఉన్నా ఫలితాలు కలుగలేదు. దీనివల్ల ఆక్కడ డి. బి. ఆర్. మిల్లులో పనిచేసే కార్మికులు ఎటువంటి నిక్కృష్ట పరిస్థితులలో ఉన్నారంటే తీతాలు లేక పెళ్ళాం మెడలో పుస్తెలు సహితం అమ్ముకొని జీవిస్తున్నారు.

ఇది కార్మికులకు డి.బి.ఆర్. మేనేజ్‌మెంటువారికి వచ్చిన సమస్య. కార్మికుల యిబ్బందులు తెలుపుకోవడానికి గాను సమ్మె చేస్తామని మేనేజ్‌మెంటువారికి నోటీసు యిచ్చి నపుడు మిల్సువారు లాకౌట్ ప్రకటించారు. కాని అట్లాగి లాకౌట్ ప్రకటించడం మంచి పద్ధతి కాదు. అసలు కార్మికులు సమస్యలు వీలిలో అవగాహన చేసుకొని వారియిబ్బందులను పరిష్కారం చేయడానికి ప్రభుత్వ పరంగా చేసే సహాయం వీలిలో చెప్పాలి. ఆ విధంగా ఆ కార్మికుల ప్రాణాలను కాపాడాలి. రాష్ట్ర ప్రభుత్వము మాటలలో ఏమో చెప్పినా చేతలలో ఏమి చేయడం లేదు. రాష్ట్రంలో మొత్తం కార్మికుల జీవన మరణ సమస్యగా ఉన్న యీ డి.బి.ఆర్. మిల్సు తెరుచడం ఆవశ్యకం కాబట్టి వెంటనే యీ సమా

వేశము ముగించుకొనే లోపలనే దీనిని పరిష్కారం చేయాలి. అపుడే న్యాయం జరుగుతుంది.

ఇది ఈ శాసన సభ సమావేశాలు ముగిసేలోగా జరిగితేనే వారికి న్యాయం జరిగే అవకాశం వుంది. లేకపోతే బడ్జెట్ సమావేశాలు ముగిసాక మళ్ళీ ఆరునెలల వరకు శాసన సభ గుర్తుకు రాదు. అందువల్ల దీనినిగురించిఇప్పుడేతెల్పిచెప్పవలసినబాధ్యతమంత్రిగారిపై ఉంది. ఆ మిల్స్‌కు కమర్షియల్ బ్యాంక్సు నుంచి ఆరు కోట్ల రూపాయలు ఇప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఆ పని చేయండి, అవసరమైన సహాయము చేసి ఆ ఫ్యాక్టరీ నడిచే ఏర్పాటు చేయండని మనవి చేస్తున్నాను. యాజమాన్యం లాకౌట్ ఎత్తివేయకపోతే ప్రభుత్వమే దానిని టేకోవర్ చేసి నడిపించడానికి వెనుకాడకూడదు. ఈ ఒక్క పరిశ్రమే కాదు. రాష్ట్రంలోని అనేక పరిశ్రమలలో లాకౌట్స్ ఉండడమువల్ల కార్మికవర్గంఆందోళన చెందుతోంది,ఈ మిల్లులు లాకౌటును ఎత్తివేసి కార్మిక సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చి. వెంకటేశ్వరరావు (మధిర) - అధ్యక్షా, మూడు వేల మంది కార్మికులు పని చేస్తున్న ఈ మిల్లుకు యాజమాన్యం లాకౌట్ ప్రకటించి 520 రోజులు గడిచిపోయిందంటే ప్రభుత్వం యొక్క కార్మిక వ్యతిరేక విధానం ఇందులో ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ మిల్లు కార్మికులు తమ కోర్కెల వినతి పత్రాన్ని సమర్పించడానికి ముఖ్యమంత్రిగారి వద్దకు వెడుతోంటే వారిపై పోలీసులు తీవ్రంగా లాఠీ చార్జీ జరిపారు. ఇది చాలా విచారకరం అని ఇంతాక అధికారపక్ష సభ్యుడే చెప్పారు. లాకౌటు ప్రకటించి 520 రోజులు గడిచిపోయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందంటే ప్రభుత్వం కావాలనే కార్మిక వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తోందనే అనుమానం కలుగుతోంది. నెల నెలా వేతనాలు వస్తున్నా రోజు రోజూ పెరిగిపోతున్న ధరలతో వచ్చే డబ్బు సరిపోక సతమతమవుతున్నప్పుడు వేతనాలు లేకుండా హైదరాబాదువంటి నగరంలో మూడు వేల మంది కార్మికులు జీవించడం ఎలా సాధ్యమవుతుందో అర్థం కాని పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని సిక్ పరిశ్రమలను స్వాధీనం చేసుకోవడము జరుగుతుంటుంది. అలాంటప్పుడు అవసరమైతే ఈ పరిశ్రమను స్వాధీనం చేసుకొని కార్మికులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇది ఒకరిద్దరి సమస్య కాదు, మూడువేల మంది కార్మికుల సమస్య ఇది. అందువల్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరైంది కాదనీ, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ మిల్లును స్వాధీనం చేసుకొని సమస్య పరిష్కారం చేయడానికి పూనుకోవాలని విన్నవిస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, డి.బి.ఆర్ మిల్ లాకౌటు పట్ల గౌరవ సభ్యులు ఆందోళన ప్రకటించారు. ఈ విషయమై గత సమావేశాల్లో మేము రూల్ 329 క్రింద

నోటీసు ఇస్తే మంత్రిగారు సమాధానం చెప్పటం త్వరలోనే ఆ మిల్లును తెరిపించడం జరుగుతుందని అన్నారు. కాని ఆ పని జరగలేదు. అందుకల్లా నేను మరచి చేసేదేమి టంటే దీనికి కార్మిక శాఖా మంత్రి బదులు ముఖ్యమంత్రిగారు సమాధానం ఇచ్చినట్లయితే సరైన పరిష్కార మార్గం వీలుపడే అవకాశం ఉంది. కాని ఇప్పుడు కార్మికశాఖా మంత్రి గారే దీని గురించి ప్రకటన చేయబోతున్నారు. కార్మికశాఖా మంత్రిగారు 28-1-1985వ తేదీనాడు కృష్ణంరాజు అనే ఒక ఇండస్ట్రియలిస్టును పిలిచి లయాలో మాట్లాడటం జరిగింది. ఆయన ఈ మిల్లును తీసుకుంటారని కూడా మాపు చెప్పడం జరిగింది, కార్మికులు సెక్రెటేరియట్ ద్వార లరు రోజులపాటు నిరాహారదీక్ష జరిపిన తరువాత కృష్ణంరాజుగారు గారు వచ్చి నేను ఈ మిల్లును తీసుకొంటాను, నిరాహారదీక్ష విరమించండి అని కార్మికులతో చెప్పడం జరిగింది కాని ఆ మిల్లును తెరవలేని ఆయన చెప్పడం జరిగింది. తరువాత ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు స్టేట్‌మెంట్సు ఇవ్వడం, కార్మికులకు అన్యాయం జరగకుండా చూసే భాధ్యత తమపై ఉందని చెప్పడం జరిగింది. కొన్ని రాజకీయ పార్టీలు కావాలని ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నాయని మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు. ఆ స్టేట్‌మెంటులో కొద్ది భాగం చదివి వినిపిస్తాను.

"When the State Government is taking all possible steps to get the mill reopened early, some interested Political Parties and Organisations have resorted to attributing motives to the Government and are creating confusion among the workers. There is no truth in the propaganda appearing in the Newspapers and therefore the attributions made by the interested parties are uncalled for and baseless and also deserve all condemnation from all quarters.

కార్మికులు ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడల్లా తొందరలోనే ఈ మిల్లును తెరుస్తామని చెప్పడం జరుగుతోంది. మా మిల్లును తెరుస్తామని ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు హామీ యిచ్చారు. తొందరలోనే మిల్లు తెరిచాక అప్పు తీర్చివేస్తామని కార్మికులు బయట అప్పులు తెచ్చుకొని సమయానికి అప్పులు తీర్చలేక సుమారు 50 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడంకూడా జరిగింది. ఆ మిల్లును తెరవాలని ఉందా లేక అక్కడ విష్ణుప్రియ ఏంటి పైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించాలని ఉందా ?

[అంతరాయము]

గౌరవ సభ్యుడు :- ఇది అసందర్భం.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- వారు పరిష్కారం చేయవలసిన సమస్యను పరిష్కారం చేయడం లేదు. ఆ ఇష్యూ గురించి చెపుతున్నా. పేపర్లో వచ్చింది. మీకు చేతకాకపోతే

సెంట్రల్ గవర్నమెంట్ క్రింద వున్న ఏన్.టి.సి. సిక్ మిల్స్‌ను తీసుకొంటుంది. అలాం టప్పుడు వారికైనా ప్రాకారా, కేంద్ర ప్రభుత్వానికైనా ప్రాకారో లేదో తెలియదు. ఆ పని చేయాలి కాని ఆ స్థలంలో హోటలు నిర్మించాలనే ఉద్దేశంతో మూడు వేలమంది కార్మికులను నిరుద్యోగులను చేసి వారిని బాధపెట్టడం మంచిది కాదు. ఆ మిల్లును ప్రారం భించేందుకు తొందరలో చర్య తీసుకొంటారో లేదో తెలియజేయండి. మీరు ఏం చేస్తారో కార్మికులకు తెలిపితే వారు వేరే దారి చూసుకొంటారు.

[అంతరాయము]

శ్రీ టి. సీతారాం :- స్పెసిఫిక్‌గా చెప్పకుండా ముఖ్యమంత్రిగారు హోటల్స్ తెరిపిస్తారు అని ఆయన మీద అభియోగం చేయడం మంచిది కాదు. ఇప్పుడు డి.బి.ఆర్. మిల్స్ ఓపెన్ చేయాలని విషయంమీద చర్చ జరుగుతోంది. ఆ సబ్జక్టుకు కన్‌ఫైన్ అయి మాట్లాడటం సరైన పద్ధతి.

[అంతరాయము]

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఈ ప్రభుత్వం మీద, ఈ ముఖ్యమంత్రిగారి మీద, ఈ మంత్రిగారి మీద మాకు నమ్మకం లేదు. ఎందుకంటే ఈ మిల్లును తొందరలోనే తెరిపిస్తా మని ఇంతకు ముందు అసెంబ్లీ సమావేశంలో చెప్పడం జరిగింది. తొందరలో అంటే ఇంకా ఎప్పుడు? బయట ఉపన్యాసాలు చెప్పారు, అసెంబ్లీలో చెప్పారు, కృష్ణంరాజు అనే వ్యక్తి తీసుకొంటారని మంత్రిగారు ఇచ్చిన ప్రెస్ స్టేట్‌మెంట్ ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు సబ్జక్టు కన్‌ఫైన్ కండి, ఏమైనా ఉంటే క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ టి. సీతారాం :- ప్రభుత్వం దానిని ఓపెన్ చేయడానికి కృషి చేస్తోంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ఏం కృషి చేస్తోంది? ఈ ప్రభుత్వం కార్మికులపై మొసలి కన్నీరు కారుస్తోంది తప్ప కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి, డి.బి.ఆర్. మిల్‌ను తెరిపించేందుకు ప్రయత్నించడం లేదు. ఈ మిల్లును తెరిపించేందుకు చర్య తీసు కోవాలని మంత్రిగారిని కలవడానికి కార్మికులు సెక్రెటేరియట్‌కు వెడుతోంటే వారిపై లాఠీచార్జ్ చేసారని గౌరవ సభ్యులు చెప్పారు. ఇది సిగ్గుచేటు. పదిహేడు నెలలుగా మిల్లు మూతపడి బాధపడుతున్న కార్మికులు ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కలవాలని పోతుంటే వారిపై లారీచార్జ్ చేసి పంపించడం జరిగింది. ఎంతమంది తలలు పగిలి పోయాయో మీరు పోలీసు రిపోర్టు తెప్పించుకొంటే తెలుస్తుంది. ప్రభుత్వానికి డి.బి.ఆర్. మిల్‌ను తెరిపించాలని ఉందా లేకపోతే విష్ణుప్రియ పంటి పైవ్‌స్టార్ హోటల్ ఉందో మీద్వారా తెలుసుకోవాలని అనుకొంటున్నాను.

11-30 a.

శ్రీ బద్దం బాస్‌రెడ్డి (కార్వన్) :- అధ్యక్షా, యీనాడు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా వుందని ఈ డి.బి.ఆర్. మిల్లుయొక్క కార్మికులకు అన్యాయం జరుగుతున్న విషయం ఒక దార్శనికంగా తెలియజేస్తున్నాను. నిజంగా, శ్రీ ఎన్. టి. రామారావు (ముఖ్యమంత్రి) గారికి యీ డి. బి. ఆర్. మిల్లు గురించి 10 సార్లు, హామీ యిచ్చినప్పటికీ కూడా, తెలుగుదేశం ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చినప్పుడు కార్మిక మంత్రిగా గౌరవనీయ ఇంద్రారెడ్డిగారు వారుకూడా 18 సార్లు హామీ యిచ్చారు. యీ ఫ్యాక్టరీని 10 రోజులలో తెరుస్తామని పదే పదే చెప్పడం జరిగింది. దీనికి కేసు ధార్మిక మజ్దూర్ సంఘానికి అధ్యక్షులుగా వుండి, నేను ఎన్నోసార్లు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి, గౌరవనీయులైన కార్మికమంత్రి ఇంద్రారెడ్డిగారికి విజ్ఞాపన పత్రాలు యివ్వడం జరిగింది. అయితే యిప్పటికీ వారు దాటవేస్తున్నారు.

యీ డి, బి. ఆర్. మిల్లు కష్టాంతో నడుస్తున్న విషయం - దీనిని ముఖ్యమంత్రి చాలా జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయం - కార్మికులకు అన్యాయం జేయము రాస్త ఓపికగా వుండాలి అన్నారు. కాని, ఓపిక అన్నది ఎంతవరకు ఆని తెలుగుదేశం ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. 18 మాసాలు జరుగుతున్నది. మూడువేలమంది పోషిస్తున్నారు. తిండి, తిప్పలు లేక కార్మికుల మరణాలు, హత్యలు చేసుకున్నా యీ ప్రభుత్వం ఎంతవరకు ఓపిక పట్టమంటుందో నాకు అర్థం కావడంలేదు. అయితే, వారిమొక్క కోరికలు సాధించడానికి ముఖ్యమంత్రిగారికి విజ్ఞాపన పత్రాలు సమర్పించడానికి కార్యాచరణ సమితి నాయకత్వంలో డి. బి. ఆర్. మిల్లునుంచి సెక్రటేరియట్‌వరకూ ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళుతూంటే, అక్కడ సరోజర్ పోలీస్‌దగ్గర ఎసిపి వారు రావడం, శాంతియుతంగా వచ్చిన ఊరేగింపుపై ఏమాత్రం ఉత్తర్వులు జారీ చేయకుండా అక్కడ ఉన్నటువంటి శాసనసభ్యుడినైన నన్నుకూడా కనీసం అడగకుండా వారిపై లాఠీచార్జీ చేయడానికి ఎందుకు దిగవలసి వచ్చిందో అర్థం కావడంలేదు.

దీనిబట్టి తెలుగుదేశం ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తున్నది. కార్మిక చట్టాలను అణగద్రొక్కుతున్నది. డి. బి. ఆర్. మిల్లులో ఏదో చేయాలని ఆలోచన చేసేటటువంటి వ్యక్తిగా, కార్మిక సంక్షేమం గురించి ఆలోచన చేసేటువంటి లేబరు కమీషనరు పార్థసారథి అనేటటువంటి వారిని యీ ప్రభుత్వం ఏకారణంచేత బదలాయించడానికి పూనుకున్నదో అర్థం కావడంలేదు. మరి యీనాడు, సామాన్య ప్రజానీకానికి కార్మికుల శ్రేయస్సు బాగుచేయడానికి పుట్టిన ఆఫీసర్స్ ఎసోసియేషన్ (ఐపిఎన్, ఐఎఎస్) వారిని రెండు రోజులు, రెండు నెలలు కాకముందే, అక్కడ వున్న స్థితిగతులు తెలుసుకోకుండానే మాటి మాటికి తెలుగుదేశం ప్రభుత్వం ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేస్తుందిః ఒకడుగ్గరకాదు, రెండవడుగ్గరకాదు మూడవదగ్గర పార్థసారథిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి కారణం ఏమిటిః ఫ్యాక్టరీ తెరిపించడానికి ఎన్నో విజ్ఞాపన పత్రాలు పెట్టినా

సస్టెలతో కూడింది అన్నారు. దానికి మేము మాత్రం (కార్మికులు) బాధ్యులంకాము. మరు కారణం - అక్రమంగా మూతపడిన మిల్లును తెరిపించడం. కాబట్టి, ముఖ్యమంత్రి గారు, ఫ్యాక్టరీ యాజమాన్యం అక్రమంగా మూత వేసినటువంటిదానికి వారిని చట్టబద్ధంగా అరెస్టు చేయవలసిన బాధ్యత వున్నప్పటికీకూడా ఆ విషయాన్ని ప్రభుత్వానికి చెప్పినా కూడా, ఇంతవరకు ఆ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు తీసుకోకపోవడానికి కారణమేమిటి?

ఒక విషయం చెపుతున్నారు. త్వరగా ఫ్యాక్టరీని తెరిపించడానికి మన రాష్ట్రంలో వున్న నిపుణులు - యాజమాన్యాన్ని వెతుకుతున్నదని, అలాంటి యాజమాన్యం దొరకినపుడు ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. దానికికూడ కార్మికుల కార్యాచరణ సంఘం ఒప్పుకుంది. ఆయితే, కృష్ణంరాజుగారిని కొత్త యజమానిగా ప్రవేశ పెట్టారు. ఇదిమాత్రం ఒక సాకుగా కనిపిస్తున్నది. యీ కృష్ణంరాజు వచ్చి ఫ్యాక్టరీని తెరుస్తామని చెప్పుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వం మాకు సహకరించడంలేదని చెపుతున్నారు. అక్కడ కేంద్రప్రభుత్వం సహకరించడంలేదని చెపుతున్నారు. రిజర్వుబ్యాంకు నుంచి లోన్ దొరకడంలేదని చెపుతున్నారు. అతను చెప్పడం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. ఎగ్రిమెంటు చేసుకోవడానికి మూడుసార్లు ముందుకు వచ్చింది. 28 ఫిబ్రవరి 1985న కృష్ణంరాజుగారితో ఎగ్రిమెంటు చేసుకుంది. యీ ఫ్యాక్టరీని మేమురుంచి, దాన్ని త్వరలో తెరిపిస్తామన్నది కార్మికులను మభ్యపెట్టడమే. డి. బి. ఆర్. మిల్లు కార్మికులు సెక్రటేరియట్ వద్ద సుమారు నెలరోజులు రిలే హంగర్ స్ట్రయిక్ చేయడం జరిగింది. యీ స్ట్రయిక్ గురించి కార్మిక మంత్రిగారు దీన్ని రాజకీయంగా కుట్ర పన్నుతున్నారన్నారు. యిపుడు పార్థసారథిగారిని బదిలీ చేయడం ఎంతవరకు సమంజసమా? యీనాడు తెలుగుదేశం ప్రభుత్వానికి బాధ్యత వున్నదా లేదా? వారియొక్క కోరికలను ప్రభుత్వం మన్నించాలని ప్రభుత్వానికి ఒక ఉద్యమంద్వారా శాంతియుతంగా కొన సాగిస్తుంటే, శాంతియుతముగా హంగర్‌స్ట్రయికు చేస్తుంటే, శాంతియుతముగా ఊరేగింపులు చేసినపుడు యీనాడు కార్మికులకు వ్యతిరేకముగా దౌర్జన్యముచేసి, లాఠీచార్జీ చేయడం తెలుగుదేశం ప్రభుత్వమునకు న్యాయమా? కాబట్టి, దీన్ని శాంతియుతముగా కొన సాగించడానికి ప్రయత్నము చేస్తున్నాము. శాంతియుతముగా పుంటామని హామీ యిస్తున్నాము కాని, నడిరోడ్డునపడ్డ కార్మికులను ఉపాధి కల్పన చేయాలని మీతో కోరుతున్నాను. అక్రమముగా మూతపడిన బి. బి, ఆర్. మిల్లును తెరిపించాలని కోరుతున్నాము. కృష్ణంరాజుగారు మేము వున్న స్థలానికి వచ్చి మాయొక్క రిలే హంగర్ స్ట్రయిను విరమించాలని స్పష్టంగా కోరారు. 10 రోజుల్లో తెరుస్తామన్నారు. అయితే విరమించడం జరిగింది. విరమించిన తరువాతకూడా పేచీ పెట్టడం జరుగుతున్నది.

అతనికి స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు, స్యూదాను ఆఫ్ ఇండియా వారు లోన్ డబ్బు యిస్తారనే విషయాన్ని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకువచ్చి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారు లోన్ డబ్బు యిస్తారనే విషయాన్ని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారు లక్ష్యపెట్టలేదు. డబ్బు దొరకదని చెప్పారు. యీ ఫ్యాక్టరీకివున్న అప్పుంపై ఎంత అయితే కట్టి వున్నారో కూడా ఇస్తున్నారు అని స్పష్టముగా చెప్పారు. సుమారు ఒక కోటి రూపాయలు కట్టి ప్రూ ములో వున్నది రైటాఫ్‌చేస్తే ఈ ఫ్యాక్టరీ తెరుస్తామని ఒప్పందానికి వచ్చారు. కాని, బ్యాంకు - అధికారులు కాని ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వంగాని ఈ రైటాఫ్ విషయములో దారి తెలుపలేక పోతున్నారు. రెండవ విషయం. అతను 4, 5 కోట్ల రూపాయలు పెట్టి ఫ్యాక్టరీ కట్టించడానికి ప్రయత్నము చేస్తున్నామని చెప్పారు కాని ఆ పాత యాజమాన్యము క్రిందే యిస్తున్నారు. 4 కోట్లు రూపాయలు అప్పుగావున్న మాట రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు. కాబట్టి కోటి రూపాయలు కట్టి మొత్తము రు. 5 కోట్లు అని స్పష్టంగా తెలిసిందే. తర్వాత సమాచారం మాకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. రిజర్వు బ్యాంకు పూచీపడలేదు అంటున్నారు. బ్యాంకులు రైటాఫ్ చేయడములేదు. కేంద్ర ప్రభుత్వము మాకు అనుమతి ఇవ్వడము లేదని తెలుగుదేశం ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడానికి ప్రయత్నం చేస్తున్నది. దీంట్లో ఆశ్చర్యము చేయవలసిన లేదు. దిశానిర్దేశం మిత్రపక్షంగా వారికి సహకారము ఇవ్వడం జరుగుతుంది. ఎందుకు రాష్ట్రాలలో చేసిన కార్మిక వ్యతిరేక విధానాలను ఈనాడు కూడా తెలుగుదేశం ప్రభుత్వము చేయకూడదని తెలియచేస్తున్నాను. నడిరోడ్డున పడిన 8 వేల కార్మికులకు ఉపాధి కల్పించడానికి తెలుగుదేశం ప్రభుత్వము పూనుకోవాలని కోరుతున్నాను. అదే కాకుండా, వారికి ఇంతవరకు జీతభత్యాలు ఇస్తామని ఆనాడు ముఖ్య మంత్రిగారు వాగ్దానము చేశారని - జీతభత్యాలలో సగం ఇస్తామని చెప్పారు. రెండు నెలలు మాత్రము సగము జీతాలు ఇచ్చారు. గారికి హామీ ఇచ్చారు. ఆ పాత యాజమాన్యము వారికి ఇచ్చే జీతభత్యాలు సగము ఇవ్వకుంటే సర్కారు వారి బొక్కసమునుంచి యిస్తాము అన్నారు. ఆ మాట ప్రకారము ముఖ్యమంత్రిగారు ఇవ్వవలసి అవసరము వుంది. కాబట్టి ఈ విధంగా కార్మికులకు అన్యాయము జరుగకుండా చట్టపరముగా దాన్ని సంపూర్ణముగా నెరవేరుస్తారన్నది మా కోరిక.

కాబట్టి జాప్యము చేయకుండా, ప్రభుత్వము ఇంతవరకు చేసిన తప్పుకు గుర్తు చేసుకొని పాత యాజమాన్యాన్ని కఠినముగా శిక్షించవలసిన అవసరము వున్నది. పి.టి. ఆర్. మిల్లును ప్రభుత్వమే స్వయంగా స్వాధీనము చేసుకొని కార్మిక క్షేమానికి, రాష్ట్ర శ్రేయస్సుకు, పారిశ్రామిక శాంతిని కాపాడడానికి పూనుకోవాలనేది మా ముఖ్య కోరిక. మరి పొరుగు రాష్ట్రం అయిన కర్ణాటకలో ఇదే విధంగా మూతపడిన ఒక మిల్లును ఆక్కడి ముఖ్యమంత్రిగారు ఏ విధంగా ప్రభుత్వ స్వాధీనములోనికి తీసుకున్నారో. అదే విధముగా మన ముఖ్యమంత్రిగారు కూడా ఈ మిల్లును స్వాధీనము చేసుకోవాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను. శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ ఇన్ ది చైర్.

శ్రీ ఎ. నరేంద్ర : అధ్యక్షా, ఇది హైదరాబాద్ నగరములోనేకాదు. యావదాంధ్ర ప్రదేశ్‌లో పున్న, కార్మిక రంగములో పనిచేస్తున్నటువంటి నాయకుల హృదయాలను, అన్ని రంగాంలో పనిచేస్తున్న కార్మికులను కదలించిన సంఘటన. 18 మాసాలు దాటి పోతున్నాయి. 18 మాసాలుగా వాగ్దానాల పరంపరలను ముఖ్యమంత్రిగారు అయితేనేమి, తెలుపడేరం ప్రభుత్వము అయితేనేమి ఇస్తూ వస్తున్నది. వాగ్దానాలు వాగ్దానాలుగానే వుంటున్నాయి తప్ప సమస్య మాత్రము పరిష్కారము కావడంలేదు. ఇది ఎంతో గంభీరమైన సమస్య. ఎక్కడనో ఒక దగ్గర హత్య జరిగించేనే దాన్ని సభముందు పెట్టి, 329 క్రింద స్వీకరించి అందరమూ ఆందోళనను వ్యక్తపరుస్తూ వున్నాము. కాని ఈ రాజ్యములో, రెండు రూపాయంకు కిలో బియ్యము ఇస్తామన్న అన్నగారి రాజ్యంలో రెండు రూపాయంకు ియిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న అన్నగారి రాజ్యంలో కార్మికులు ఆకలి చావులు చస్తున్నారు. ఆయన ఆఫీస్ ప్రక్కనేవున్న కర్మాగారములో పనులుచేసే వారి గోడు అర్థము చేసుకోలేని, అర్థము చేసుకునే ఆలోచనలేని ప్రభుత్వము నడుస్తున్నట్లు కనబడుతున్నది. దాదాపు 80 మంది ఈ యొక్క దుర్మరణానికి పాల యాశారు, వాకు బాగా తెలుసు. మా ఇంట్లో అద్దెకు వుంటున్న ఒక కార్మికుడు, కుటుంబాన్ని నడపలేక రాత్రి 9-30, 10-00 గంటల ప్రాంతములో భార్యను ఏదో పనిమీద బజారుకు పంపించి తిరిగి వచ్చే వేళకు విషము త్రాగి అతను చనిపోవడము జరిగింది, అప్పటికి అన్నం తినక 8 రోజులు అయిందట. ఈ పరిస్థితి హైదరాబాద్ నగరములో కార్మికులపట్ల జరుగుతూ వుంటే చూసీ చూడనట్లు లేదు, ఆలోచిస్తున్నాము అంటున్నారు. ఏమిటి ఆలోచించేది? కృష్ణంరాజుగారికి యాజమాన్యము ఇచ్చాము అంటున్నారు. అసలు విషయం ఏమి చేశారు? పాత మేనేజ్‌మెంట్ 30 సంవత్సరాలుగా పరిశ్రమను నడిపి, ఆ 30 సంవత్సరాలలో కోట్లాది రూపాయల లాభాలను ఆర్జించి, కార్మికుల రక్తం పీల్చి కుబేరులుగా మారి, ఏమి చెప్పకుండా, పక్క వాడికికూడా తెలీకుండా అర్ధరాత్రి ఫ్యాక్టరీకి తాళాలువేసి పారిపోతే, ఈ ప్రభుత్వము దమ్ములులేని ప్రభుత్వముగా చూస్తూ వుండిపోయంది. మేనేజ్‌మెంటును పట్టి తీసుకువచ్చే బాధ్యతనుకూడా స్వీకరించలేదు.

ఆ మాత్రం బాధ్యతను కూడా స్వీకరించలేదా ప్రభుత్వము? ఈ ప్రభుత్వాన్ని బాధ్యతా రహిత ప్రభుత్వం అనకపోతే మరి ఏమంటారు? ఆ మేనేజ్‌మెంట్ తప్పిపోతే తెప్పించే పరిస్థితి కూడా లేదు. పోలీస్ బలగం వుంది, ఆనేక హంగులు వున్నాయి. అయినప్పటికీ ఆ మేనేజ్‌మెంట్‌నుతెప్పించే పరిస్థితిలోలేకపోయింది ప్రభుత్వం. ఆ మేనేజిమెంట్ విషయము ప్రక్కకుపెట్టి క్రొత్త మేనేజ్‌మెంట్ గురించి ఏదో చేస్తున్నాము అంటున్నారు. పాత మేనేజ్‌మెంట్ కోట్లాది రూపాయల నష్టం చూపిస్తే క్రొత్తమేనేజ్‌మెంట్ ఎంత లాభాలు తెస్తారు అధ్యక్షా? ఎవరూ ముందుకు రావడం లేదు. చివరకు బలవంతంగా, కంపెనీ లాస్‌లతో నడుస్తున్నా, కృష్ణంరాజుగారిని తీసుకువచ్చాము అన్నారు. ప్రస్తుతం అది చర్చనీయాంశం కాదు. కొత్త మేనేజ్‌మెంట్‌కు అన్ని సదుపాయాలనూ సమకూర్చడానికి ఆలోచన ఏమయినా చేశారా? మేము 100 లక్షల రూపాయలు పెడతాము అంటే, 100

క్షల రూపాయలు పెట్టినా ఇంతకంటే మంచి ఫ్యాక్టరీకి ఎరు దొడుకుతారు అని ప్రైవేటువాళ్ళు న్నారు కానీ, కాపలసిన సదుపాయాలు యిచ్చిన పాపాన పోలేదు, రిజర్వ్ బ్యాంక్‌కు ంబంధించి ఆయనకు కాపలసిన లోన్స్ యిప్పించడానికి ప్రయత్నం చేస్తామని అంటు న్నారు. అది సాధ్యమే అని ప్రభుత్వము భావిస్తున్నదా ? నా దృష్టిలో అది అసాధ్యం. 6 శాతం వడ్డీ అంచే, అందులో 1 శాతం వడ్డీ తగ్గిస్తే 14 శాతం వడ్డీ కట్టి మూతపడిన కాటినుండి వడ్డీ కట్టి ఎరు తీసుకుంటారు ? 18 నెలలుగా పరిశ్రమ మూతపడడం వల్ల వడ్డీ రూ. 90 లక్షలకు పెరిగిపోయింది. వచ్చేవాడు ఆ 90 లక్షలు రూపాయలు వడ్డీ ఎరుప కడలారు ? ఎందుకు కట్టాలి ? బంద్ వున్న సమయములో (ఫ్యాక్టరీ మూతపడిన సమయములో) వడ్డీ కట్టాలంటే అది సాధ్యమైన విషయంగా కనిపించడం లేదు. అంచేత అధ్యక్షా.....

[బెల్]

మూడు వేల కార్మికుల కడుపుకు సంబంధి చిన సమస్య యిది. మీరు నిమిషాల్లో బెల్ కొడితే ఎలా అధ్యక్షా ? వారి జీవితాలు అన్యాయమై పోతున్నాయి అధ్యక్షా, సమస్య సీరియస్‌గా వుంది. ముఖ్యమంత్రిగారికి గానీ, ఈ ప్రభుత్వానికి గానీ, కార్మికుల సమస్యలు చర్చించాలనే ఆలోచన పూర్తిగా ఈ సభలో నాకు కనబడడం లేదు. మొన్ననే విజయవాడలో వున్న విజయ స్పిన్నింగ్ మిల్స్ విషయం చర్చించం. ఆప్పుడు వాళ్ళకప్పిదం మనకుఅర్థం అయింది. డి.బి.ఆర్. మిల్లు గురించి మాట్లాడాలంటే గంటల మీద గంటలు కొడితే మాట్లాడటానికి అవాంతరము కలుగుతుంది కనుక దయచెసి తమరు ఆ విధంగా అవాంతరం లేకుండా అవకాశం యివ్వాలి.

వచ్చే కొత్త మేనేజ్‌మెంట్ ఒక కొత్త ప్రపోజల్ పెడుతోంది. వీవింగ్ సెక్షన్‌ను మూసి వేస్తే దాదాపు 700 మంది నిరుద్యోగులు అవుదారు. ప్రభుత్వం రిహబిలిటేషన్‌ను గురించి ఏమయినా ఆలోచన చేస్తున్నదా ? ఇది వీవింగ్ సెక్షన్‌లో ముడిపడి వున్న యిండస్ట్రీ. అది తీసివేస్తే 700మంది నిరుద్యోగులు అవుతారనితెలిసి పూర్తిగా తీసివేయడానికి అంగీకారం కుదుర్చుకున్నది. అది అన్యాయం,అక్రమం, కార్మికవ్యతిరేక విధానం. దాన్ని తీసివేయడానికి ప్రభుత్వము అనుమతి యివ్వకూడదని మనవి. 700 మంది వీధిన పోవాలి ? వారికి లోన్స్ యిస్తారా ? పరిశ్రమను నడిపించడానికి ముందుకు వచ్చిన వ్యక్తికి లోన్స్ యిప్పించామని ప్రభుత్వ విప్ సీతారాంగారు చెప్పారు. రూ. 6 కోట్లు ప్రభుత్వం యివ్వడానికి ఆలోచించిందని కూడా అన్నారు. ప్రభుత్వము ఎక్కడ యిస్తుంది ? అది శుద్ధ పొరపాటు. సభను, కార్మికులను తప్పు త్రోవన నడిపించడానికి చెప్పే మాటలు. రూ. 6 కోట్లు కాదు సరికదా 6 పైసలు కూడా ప్రభుత్వం ఈ విషయంలో యివ్వడానికి సిద్ధంగా లేదని మంత్రిగారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంతవరకూ ప్రభుత్వం ఆటువంటి ఆలోచన చేయలేదు. ప్రభుత్వం నా వద్దర దున్ను

ఎక్కడ వున్నదని అంటున్నది. కార్మికులకు వేతనాలు ఎందుకుయివ్వడం లేదు? బ్యాంకులను అడ్డంపెట్టి ఐ.సి.సి. వారి పుణ్యమా అంటూ సగము జీతాలు మాత్రం కొద్ది నెలలకు యిప్పించారు. ఆ తరువాత యింతవరకు ఏ విధంగాను యివ్వలేదు. సగం జీతం కాదు గదా, ఒక్కపూట గడపడానికి అరకాశం వుండే డబ్బు యిప్పించే పరిస్థితి లేదు. ఆకలి, ఏదైనా దారి చూపించండి అంటూ ఆరుకోట్ల ఆంధ్రుల అభిమాన నాయకుడు అయిన ముఖ్యమంత్రిగారిని కలవాలని, అందరి మంచి చెడ్డలను చూస్తాము. కార్మికులను ఆదుకుంటాము. పేదవారిగురించి ప్రభుత్వం వెలసిందనే అన్నగారిని కలవాలని - అన్నగారికి విజ్ఞాపన పత్రం సమర్పించాలని - ఈ నెల 12 న అసెంబ్లీ సమావేశాలు జరగడానికి 10 రోజులు ముందు- 2 వ తారీకునాడు ఊరేగింపుగా వస్తున్న కార్మికులకు బహుమానం ఏమి యిచ్చారంటే లారీ బెబ్బలు. అన్నంకాదు, తిండి గింజలు కాదు, చేపలం లారీ చెల్లు. సెక్రటేరియట్ ముందు, అన్నగారు కూర్చునే దగ్గర, వాడు రక్తం కళ్ళ చూడాలనో మరెందుకో తెలీదు గానీ అక్కడ లారీ చార్జీ చేశారు. దాని ఫలితంగా రక్తపాతం జరిగింది. గౌరవసభ్యులైన ఎం.ఎల్.ఏ, లను కూడా నిర్దాక్షిణ్యంగా త్రోసిపారవేసి, పోలీసులు ఎం.ఎల్.ఏ. ల మీద అరాచక దౌర్జన్యం జరిపారు. వారి మాటలు ఖాతరు చేయకుండా వారిని చెదరగొట్టడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలు తమ గోడును చెప్పుకోడానికి కూడా అరకాశం యివ్వరా? ఆ కార్మికులు విజ్ఞాపన పత్రము యిస్తాము అంటే స్వీకరించడానికి కూడా సిద్ధంగా లేరా?

మరి ఎందుకు అయ్యా ప్రభుత్వాన్ని నడుపుతున్నది. ఎవరి కోసం నడుపుతున్నది? జనార్ధనరెడ్డిగారు చెప్పిన దానిలో తప్పులేదు. ఈ డి. ఆర్. బి. మిల్స్‌కి సంబంధించినటువంటి స్థలమేదయితే ఉందో ఆ స్థలం ఈనాడు హైదరాబాదు నగరములో కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలం. నిజముగా నాకు అనిపిస్తున్నది ముఖ్యమంత్రిగారు మరి అది చేస్తున్నారు ఇది చేస్తున్నారు అది ఏదో సెటిల్ కాకుండా ఆ స్థలాన్ని దేనికోసం ఉపమోగించాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నదో లేదో తెలియడం లేదు. ఎందుకంటే హైదరాబాదులో వార్తలను వింటున్నాము. ఈ డి. బి. ఆర్. మిల్లు అందుకోసమే అడ్డి పెట్టారేమో అనిపిస్తుంది. ఇది కనక వాస్తవం ...

(ఇంటరప్షన్స్)

(ఎక్స్‌పంజు, ఎక్స్‌పంజు అని ట్రెజరీ బెంచి సుంచి సభ్యుల కేకలు)

ముఖ్యమంత్రిగారిని అంటే ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు. హైదరాబాదులో expunged నేను సవాల్ చేస్తున్నాను. విప్ గారు ఆవిధంగా అడగడం అనేటటువంటివి న్యాయం కాదు.

(ఇంటరప్షన్స్)

Please allow me to say. I am not going to yield.

Chairman : I will do justice.

Sri A. Narendra : I will prove.

Hon.'ble Member : Please give your ruling.

Chairman : I will give my ruling.

(చైర్మన్‌గారు సభ్యులను కూర్చోమని నిలుచుని విజ్ఞప్తి చేశారు)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :– తమరు నిలుచుని ఉండగా సభ్యులు ఎవరూ నిలుచుని ఉండకూడదు. ఆది సభా సాంప్రదాయం. స్పీకరుగాని, చైర్మన్‌గాని నిలుచున్నప్పుడు ఏ సభ్యుడూ నిలుచోకూడదు. అందరూ కూర్చోవలసిందే. దయచేసి సభా సాంప్రదాయాన్ని ఆ పీఠాన్ని మనము గౌరవించాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి :– పాయింటు ఆఫ్ ఆర్డర్ సార్. ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు, తప్పుడు మాటలే మాట్లాడాడు అనుకోండి. అటువంటప్పుడు ఆ సభ్యునిపై ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేసే అధికారం సభ్యులందరికి ఉంది. దానిని చదలి అల్లరి పెట్టి ఈ సభను గందరగోళం చేస్తే సభా కార్యక్రమాలు సరిగమం చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఆ విధంగా కాకుండా ఏ సభ్యుడైనా కాని ఈ సభలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేటటువంటి అధికారం సంపూర్ణంగా కలిగి ఉన్నాడు. అది తప్పు అభిప్రాయమే కావచ్చు. నేను కాదనను. ఆలాంటి తప్పుడు అభిప్రాయం వ్యక్తం చేసినప్పుడు ఏదైనా పొరపాటు చేసినప్పుడు ఇతర సభ్యుల గౌరవానికి భంగం కలిగినప్పుడు ప్రివిలేజ్ తీసుకు రావచ్చు. దానిని అవలంభించాలేగాని ఇలాంటి గందరగోళం సృష్టిస్తే అందరికి అమర్యాదగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

Chairman : I will expunge.

శ్రీ ఎ. నరేంద్ర :– ఇది నేను పొరపాటున మాట్లాడడం లేదు.

(ఇంటరప్షన్స్)

నేను ఏదో ఎగ్జాజరేటు చేసి లేక ఎక్కడెక్కడో పుకార్లు విని, ఎవరో చెప్పిన విషయాలు విని నేను సభలో మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం లేదు. ఇది వాస్తవముగా కార్మికులు అనుకుంటున్నటువంటి, వారి మనస్సులో మెదులుతున్న విషయం మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యమంత్రిగారి మీద ఈ విధంగా

ఆరోపణలు చేసే పరిస్థితి తీవ్రంగా పెరిగిపోతూ ఉంది. కాబట్టి మీరు వెంటనే దీనిని తీస్తారా, తెరుస్తారా అని కాదు. పోయిన అసెంబ్లీలో వాగ్దానము చేసి ఉన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలోనే మిల్స్‌ను తెరిపిస్తాము అన్నారు కాని ఇంతవరకు మిల్స్‌ను తెరిపించినపాపాన పోలేదు. మళ్ళా ఈసమావేశంవచ్చింది. ఈసమావేశంముగిసేలోగా తెరుస్తామనే హామీకాదు ఇది ఎవరు తెరుస్తారో వారే చెపుతారనికాదు. ప్రభుత్వంవెంటనేయుద్ధప్రాతిపదిక మీద వెంటనే మేము కేకప్ చేస్తున్నామని ఈ సభలోనే స్టేట్‌మెంటు ఇవ్వాలి. దానికి కార్మికసాఖామాత్యులు సరిపోడు. అది మాకు తెలుసు. ఇది ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన విషయం. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఉండి ఈ విషయాన్ని తెలిపేటువంటి పరిస్థితులలో సభ నడుస్తూ ఉండగా ఈ సభలో ముఖ్యమంత్రిగారు లేకపోవడం మరీ శోచనీయమైన విషయమని మీలో మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

Chairman ; He has got some urgent meeting.

శ్రీ ఎ. నరేంద్ర :– అసెంబ్లీ సమావేశం కంటే అర్జంటు సమావేశాలు బయట ఉన్నాయా ముఖ్యమంత్రిగారికి వాకు అర్థం కాదు. బడ్జెటు సమావేశాలు నడుస్తూ ఉన్నాయి. ఈ బడ్జెటు సమావేశాలలో రాష్ట్ర నాయకుడిగా, సభా నాయకుడిగా ఎన్. టి. రామారావుగారు సభలో లేకపోవడము సభ జరుపుకుంటూ ఉంటే ఇంతకంటే ముఖ్యమైనా మీటింగు బయట ఉందా రామారావుగారికి ? నిజముగా చెప్పాలంటే ఇక్కడ ఉన్నటువంటి సభ్యులందరూ కూడా సభలో లేనందుకు ముఖ్యమంత్రిగారి మీద ప్రివిలేజు మోషన్ మూవ్ చేయాలి.

(ఇంటరప్షన్)

చైర్మన్ :– మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎ. నరేంద్ర :– ఈ క్లిష్టమైన సమస్య మీద ఓక నిర్దిష్టమైన ప్రతిపాదనను ప్రభుత్వం చేసి ప్రభుత్వమే స్టార్టు చేస్తామన్న హామీ ఇవ్వాలి. కార్మికులను రక్షణ కలుగ చేయాలి. కార్మికులు బజారున పడకుండా వారిని ఆదుకోవలసిన కనీస నైతిక బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఆ హామీని ఈ సభలో ఇవ్వకపోతే ఈ ప్రభుత్వానికి కార్మికుల పట్ల వీమాత్రం ప్రేమాభిమానాలు లేనుకోవలసి వస్తుంది. ఆ పరిస్థితికి తావు యివ్వక ముందే ఈ సమస్యను వెంటనే ప్రభుత్వం టేక్ ఓవర్ చేయడమో లేక ఓపెన్ చేయించడమో చేయాలని మనవి చేస్తున్నాను.

00 noon శ్రీ ఎన్. నరసింహారెడ్డి :– అధ్యక్షా, ఈ డి. వి. ఆర్. మిల్స్ నా నియోజక వర్గంలో వుంది. అక్కడ పనిచేసే కార్మికులలో ఎక్కువమంది నా నియోజనవర్గము

లోనే నిలబెస్తున్నారు. గత అసెంబ్లీ సమావేశాలలో దీనిపైన 329 తీర్మానము తీసుకు వచ్చినపుడు అతి తొందరలోనే ఈ మిల్ని ఓపెన్ చేయిస్తామని రెవిన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడ చెప్పారు. మేము ఒకసారికాదు, ముఖ్యమంత్రిగారికి 10 సార్లు మెమోరాండములు యిచ్చాము. 10 సార్లు కలిశాము. కాగితాలు తీసుకొంటారు. చూస్తాము, చేస్తాము అంటారు. ఎన్నిసార్లు చూస్తారు, చేస్తారు అంటే లాండ్ లో అధికారులు వీళ్ళాటు చేస్తామంటారు. అన్నగారు అధికారంనుంచి దిగిపోవడము ఈ మిల్ ఓపెన్ అయింది. అన్నగారు మరల అధికారములోకి వచ్చిన తరువాతకూడా ఇంకా ఈ మిల్ ఓపెన్ కారేదు. ఇది శోచనీయమైనవిషయం. దాదాపు 100 మంది చేనేత కుటుంబాలవాళ్ళు, ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఇంటి నందర్లతో సహా, క్షేత్రంలో దుకి యిస్తాము. నా సొంత నియోజక వర్గములో 100 మందికి పైగా ఆత్మహత్యలు చేసుకొన్నవాడు వున్నాడు. వారిగుంటూరు రోడ్ పైబడి తిరుగుతున్నారు. ఏవిధంగా దు. 4/-లు సంపాదించుకోవాలా అని చూస్తున్నారు. ఎన్నికలముందు ప్రభుత్వాలు వరికి కార్మికులను పిడ్డకిస్తామని చెప్పిన తెలుగుదేశం ప్రభుత్వం ఈవిధంగా సంతకాల్ని ప్రేమను చూడడం న్యాయం కాదు మాట చేస్తున్నాను. చర్య తీసుకొన దలచుకొంటే ఆ మిల్ యాజమాన్యమైన క్లోజర్ గా నాట్ బెట్ చేసినందుకు జైలులో పెట్టాలని చెప్పాము. వారిని జైలులో పెట్టలేదు. తెలుగుదేశం ప్రభుత్వంపెట్టుబడిదారుల వీడుట్లు అని ఆరోపణ చేస్తున్నాము. పెట్టుబడిదారులైన యాజమాన్యానికి తెలుగుదేశం ప్రభుత్వం సహకరించుకుంటున్నారు మిల్లులో పనిచేస్తున్న 8 వేలమంది కార్మికులను తీసివేసి వస్తున్నాడు. అక్కడకు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహకులు వెళ్ళి చూడాలని మనవి చేస్తున్నాను. ఇక్కడ అసెంబ్లీలో వీనో సంఖ్యాబలము వుండి గోలచేసి ఈ సమస్యను ఆపలేరు. తీవ్రమైన సమస్య. మానవ సమస్య. పొట్ట సంబంధించిన సమస్య. దీనిలోకి రాజకీయాలను తీసుకురాకుండా తీసుకువస్తే మేము టార్గెట్ చేయము నరేంద్రగారు, జనార్ధనరెడ్డిగారు చెప్పింది నూటికి నూరుశాతము నిజము. తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి ముఖ్యమంత్రిగారిపైన. నిజమో, అబద్ధమో మాకర్థం కావాల్సి అయితే లేవు. మిల్లును ఓపెన్ చేయించకపోవడానికి ఎన్. టి. రామారావుగారి చేయి వుందా కృష్ణంరాజుగారు, ఎన్. టి. రామారావుగారి బంధువులు కలసి ఏదో కాంట్రాక్ట్ కుదిరిందా రంటూ పత్రికలలో వచ్చింది. అది నిజం కాకపోవచ్చు.

Sri P. Ashok Gajapathi Raju .- Mr. Speaker, submission is that if any Member wants to level any allegation on any Member, he has to give notice to the speaker ; then only he can raise it in the House. The Hon'ble Speaker has to give an opportunity to the other Member on whom the allegations are made, to refute the charges; otherwise, it is waste of time.

Mr. Speaker :- I will give opportunity to that Member also.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- ఎలిగేషన్‌కాదు. సమాచారాన్ని అందిస్తున్నాం. ప్రభుత్వానికి తెలియకపోతే ఎట్లా? ఇంత ముఖ్య సమస్యను అక్కడ చర్చిస్తున్నపుడు, ముఖ్యమంత్రిగారిని 10 సార్లు కలిసి చెప్పినప్పటికీ ఇప్పుడు ఈ హౌస్‌లో ఎందుకు లేరని ఆరోపణ చేస్తున్నాను. ఈ పరిశ్రమ 18 నెలలనుంచి మూతపడి వుంది. ఇది ముఖ్యమంత్రికి సంబంధించినది కాబట్టి వారు సమాధానం చెప్పాలి. లేబరు మినిష్టరగారైతే లాక్ డౌట్ గురించి మాత్రమే చెబుతారు. ఓపెన్ చేయడం, చేయకపోవడం పైన లేబరు మంత్రిగారు ఏమి చెప్పగలరు?

గౌరవసభ్యుడు :- రికగ్నయిజ్డ్, రిజిష్టర్డు యూనియన్స్ బి. జె. పి., సి. పి. ఐ వారివి వున్నాయి. ఆ పార్టీల నాయకులు ఏమి చేస్తున్నారు?

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- అక్కడున్న శాసనసభ్యులు ఇన్‌ఫ్లుయెన్స్ తీసుకుని పని చేస్తున్నారు. అందుకనే రూలు 329 తీర్మానము యిచ్చాము. అవసరమనుకొంటే 100 మందిని తీసుకుపోయి పికెటింగ్ చేయిస్తాము. 3 వేల మంది జైలుకు పోవడానికి సిద్ధముగా వున్నారు. ఆ పరిస్థితికి మేము దిగజారలేదు. శాంతియుతంగా పరిష్కారం కావాలి. కార్మికులకు పని కల్పించాలి. తెలుగుదేశం ప్రభుత్వంపైన ఆరోపణ చేయాలనేది మా కోరిక కాదు. కార్మికులు బజారులో అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నాము. మిత్రపక్షాలవారు ఎందుకు చేయించడంలేదు అంటున్నారు. కృష్ణరాజుగారితో ఆగ్రిమెంటు అయినది, నేను వారితో మాట్లాడాను. లాక్ డౌట్‌కి పీరియడ్‌కి నష్టము ప్రభుత్వము భరిస్తే రీ ఓపెన్ చేస్తాను అంటున్నారు. నష్టాన్ని ప్రభుత్వమే భరించి వెంటనే మిల్‌ని ఓపెన్ చేయించి 3 వేల కార్మికులకు పని కల్పించే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. కార్మికులకు తీరని అన్యాయం జరుగుతున్నది. చెయ్యి జారిపోకముందే చర్య తీసుకోవాలి. దీనిపైన ప్రభుత్వం అనవసరంగా నిందారోపణలకు గురి కాకుండా కృష్ణంరాజుగారు కాంపోతే ప్రభుత్వమే టేక్ ఓవర్ చేసి కార్మికులకు పని కల్పించాలి. ఈ సమస్యను ఇట్లా వుంచడం మంచిదికాదు. లేకపోతే కార్మికులు కార్యాచరణలోకి వస్తారు. సిటీలో ఇది సీరియస్ యిస్యూ కాబోతున్నది. వెంటనే ప్రభుత్వం దీనిని పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ (చిరియాలగూడ) : అధ్యక్షా, ఈ డి. బి. ఆర్. మిల్ సమస్య ఈ రోజు వచ్చింది గాదు. ఈనాడు జరుగుతున్న చర్చను మనం సద్వినియోగం చేసుకుని అక్కడి కార్మికులకు న్యాయం కలుగచేయడానికి ప్రయత్నించాలి. యజమానులు లాకౌట్ ప్రకటించినప్పుడు కార్మికులు ప్రజాస్వామిక పద్ధతుల్లో తమ హక్కులకోసము శాంతియుతంగా ఉద్యమం నిర్వహిస్తున్నప్పుడు, ప్రభుత్వానికి తమ కష్టాలు చెప్పుకుంటు నిస్సహాయులు వారిపై లాఠీచార్జి జరపడం సమంజసం కాదు. కార్మికులు తుపాకులతో, లాఠీలతో ప్రభుత్వముపై పోరాటానికి రాలేదు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమస్యను పరిష్కరించు

కోర్టానికి వచ్చారు, రాత్రిపూటంగా తమ హక్కులు సాధించుకోవటానికి వచ్చినవారిని చేయటానికి రాగా వారిపై లాఠీచార్జీ చేయటంపై ఆందోళన వ్యక్తం పరిశీలించాలి, పార్థసారథి అనే కమిషనర్‌గారు ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వటానికి, ఈ విధంగా న్యాయంగా నెరవేరుస్తూ వుంటే ఎందుకు ఇంకో కమిషన్‌ను ప్రకటించి చేయడమూడా అక్రమమని మరవి చేస్తున్నాను. కేవలం తిరుగుబాటుదారులా ఈ సమస్య పరిష్కారము కాదు. వాగ్దానాలవల్ల కాదు. పాత మూడేడిపోయి కార్మికులు ఎంతో ముచి పోయింది. ఆ కార్మికులు అయిదు నెలలనుండి అష్టకష్టాలూ పడుతున్నారు. పాత మేనేజిమెంటు పారిపోతున్నప్పుడు ప్రభుత్వం కాని, అధికారులు దాని వారిని పారిపోకుండా చూడవలసి వుంది, దాని అది చేయకుండా ప్రస్తుతము ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ మరలా కార్మికులకు పనులు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది, అని ఇప్పుడు ప్రభుత్వానికి మరో మార్గం లేదని మరవిచేస్తున్నాను. కనుక ప్రభుత్వము వెంటనే ఫ్యాక్టరీని తీసుకొని కార్మికులకు రావలసిన బకాయిలను ఇచ్చి ప్రభుత్వం తరపున నడిపించి నిలిపి పించుకోవాలని మరవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, ఒక సబ్‌మిషన్, ఇది ఒక మెంబర్ ఇన స్ట్రీకి సంబంధించిన విషయం. అటోగార ముఖ్యమంత్రిగారు కాని, మరో మంత్రిగారుగాని ఫిజికల్‌గా ఇక్కడ వున్నప్పుడు వారి పవర్స్ ఇంకొకరికి డెలిగేట్‌చేసి అనవసరము. సెషన్స్ జరిగేటప్పుడు సామాన్యంగా బయటకు వెళ్ళవలసిరావచ్చినప్పుడు, అనారోగ్యంతో వున్నప్పుడు పవర్స్ డెలిగేట్ చేయాలి తప్ప ఎసెంబ్లి సమావేశాలు జరుగుతున్నప్పుడు ఏ మంత్రి మరొక మంత్రికి తన పవర్స్ డెలిగేట్ చేయడం మంచిదికాదు. దానికి స్పీకర్ పర్మిషన్ ఇవ్వడం సబబుకాదు. 80నుండి 100 మంది వరకూ ఆత్మ హత్య చేసుకొని, వేలాదిమంది కార్మికులు రోడ్డుపైబడ్డప్పుడు ఈ సమస్యపై ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి కాని ఇంకొకరు సమాధానం చెప్పడం న్యాయంగాదు. ఇది హౌస్‌ను ఇన్‌సల్టు చేసినట్లు నేను భావిస్తున్నాను. ఇది ఓవర పార్టీ మీటింగుకాదు. ఎసెంబ్లిలో ముఖ్యమంత్రి సమాధానం చెప్పుండా...

(ఇంటరప్షన్స్)

It is a burning problem, therefore, give us a chance to express our views.

Chairman : The Chief Mini ster is in an important meeting.

Sri Kudupudi Prabhakara Rao : Can,'t he avoid it ?

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- ముఖ్యమంత్రిగారు ఉదయం కాబినేటా? పెట్టి వెళ్ళారు మీటింగుకు కాదు.

Sri Kudupudi Prabhakara Rao : It is an important issue, the Chief Minister should have been here. It is an insult to the House if he is not here.

Chairman : It is purely the subject of the Labour Minister and he would reply.

ముఖ్యమంత్రిగారికి కబురు చేయండి. మేము ఒకటిన్నర తరువాతకూడా ఉంటాం.

Chairman : If you are not satisfied, then I may consider

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : మీరు ముఖ్యమంత్రిగారిని పిలిపించండి. అవసరమైతే మేము ఒకటిన్నర తరువాతకూడా కూర్చుంటాము. అంతేగాని ఇంకో మంత్రిగారు సమాధానం చెప్పడానికి మేము ఒప్పుకోము.

Chairman : I have already told that he is in an important meeting, and the Minister for Laobur would reply.

శ్రీ ఎ. నరేంద్ర :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ప్రభాకరరావుగారు కాని, మిగిలిన సభ్యులు కాని ఆందోళన వెలిబుచ్చటం సబబైనది. ఇది కేవలం లేబర్‌కు సంబంధించింది కాదు. ఇండస్ట్రీస్‌కు కూడా సంబంధించింది. ఇందులో రెండు సమస్యలూ ఇమిడి వున్నాయి. మేజర్ డెసిషన్స్ తీసుకోవలసిన విషయాలు వున్నాయి కనుక ముఖ్యమంత్రిగారు వున్నప్పుడు ఈ విషయాన్ని చర్చించడానికి మరొక అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు పెళ్ళికి వెళ్ళారనే వార్త వచ్చింది. సమావేశము ఏదిలి పెళ్ళికి వెళ్ళవచ్చా?

Chairman : I will ask the Minister for Labour to reply.

శ్రీ పి. ఇంద్రారెడ్డి : అధ్యక్షా, డి. బి. ఆర్. మిల్ సమస్య విషయంలో కృష్ణంరాజు అనే ఆయన ఆర్థిక సంస్థలనుండి సహాయం పొందిన వెంటనే మిల్లును లీజుగి ప్రారంభించటానికి అంగీకరించాడని, యంత్రాల సర్వేసింగ్ పనికూడా చేపట్టడనీ నేను 19-8-1985 న వివరణ చేసిన విషయం గౌరవ సభ్యులకు తెలిసినదే.

అప్పటి నుండి డి. ఆర్. బి. మిల్లును పునఃప్రారంభించడానికి, పునరావాస కార్యక్రమాలు రూపొందించాలనే ఉద్దేశముతో అఖిల భారత ఆర్థిక సహాయ సంస్థలతో పరుసగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. భారత ప్రారిశ్రామిక ఆర్థిక సంస్థ, భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు, భారత పారిశ్రామిక పునర్వాస బ్యాంకు, రిజర్వ్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, న్యూబ్యాంక్ ఆఫ్ ఇండియా, యీ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నది. ఈ కార్యక్రమం గురించే రిజర్వు బ్యాంకు ఉన్నతాధికారులతో కూడా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రిజర్వు బ్యాంకు ఖరారు చేసి త్వరగా ప్రముఖ ఆర్థిక సహాయ సంస్థ అయినటువంటి భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థకు తెలియ జేయగలదని ఆశిస్తున్నాను.

ఈ రోజు డి. బి. ఆర్. మిల్లు విషయములో యిక్కడ కాసేపట్లు చేసినటు వంటి ప్రకటనలు చూస్తే ఒకటి మాత్రము స్పష్టంగా కనబడుతున్నది. ఈనాడు యీ సమస్య యిలా వుంటే - డి. బి. ఆర్.కు సంబంధించిన భూముల విషయములో తెలుగు దేశము ప్రభుత్వము పూర్తిగా పెట్టుబడిదారీ విధానం అవలంభించింది అని యీ సమస్యను ప్రక్కదారిన తీసుకుపోవడం జరుగుతుందని వారు చెప్పడం జరిగింది. అది మాత్రం సమంజసము కాదు. ఈనాడు డి. బి. ఆర్. మిల్లు విషయములో ముఖ్యమైనటువంటి యిబ్బందులు ప్రభుత్వానికి వున్నవి అని గౌరవ సభ్యులకు తెలుసు.

15 నెలల నుండి డి. బి. ఆర్. మిల్లు మూతపడిన విషయములో తెలుగుదేశము ప్రభుత్వం చిత్తశుద్ధితో యావత్తు భారత దేశములో వున్నటువంటి ఫైనాన్షియల్ యిన్‌స్టిట్యూషన్సుతో ఎన్నోసార్లు చర్చించడం జరిగింది. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా తెలుగుదేశ ప్రభుత్వం చిత్తశుద్ధిని అర్థం చేసుకోకుండా, సమస్యను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు సరికాదు చేయడం ఏ మాత్రం ఒప్పుకోదగానికి లేదు, దురుద్దేశములో కూడిన ప్రకటనలు చేయడం మంచిదికాదు. డి. బి. ఆర్. మిల్లు విషయములో చర్య తీసుకొని కార్మికులకు బాగుపర్చాలనే ఒక నిర్మాణాత్మక కార్యక్రమము తీసుకొని వారికి న్యాయం జరగాలని కోరుకుంటున్న సందర్భములో ముఖ్యమంత్రిగారు యీ భూములను ఆక్రమించడానికి లేకపోతే తన కుటుంబ సభ్యులు కొనుక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారనే ప్రకటనలు చేయడం ఏ మాత్రం సమంజసముగా లేదు, సముచితముగా లేదని మనవి చెస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, ఉపన్యాసం చెప్పడం కాదు.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :- డి. బి. ఆర్. మిల్లు విషయం చెప్పమనండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించడానికి, డి.బి.ఆర్. మిల్లును త్వరగా తెరిపించడానికి తెలుగుదేశము ప్రభుత్వము శాయశక్తుల కృషి చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరములో చర్చలు జరిగిన తరువాత ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం కలిగింది. డి. బి. ఆర్. మిల్లును తెరిపించడానికి 6 కోట్ల 50 లక్షల రూపాయలు ఎస్టిమేటు చేయడం జరిగింది. ఆ డబ్బును సమీకరించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. త్వరగా మిల్లును తెరిపించి కార్మికులను ఆదుకోవడం జరుగుతుంది. ఈ సమస్యను దేనికో ముడిపెట్టి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు కార్మికుల వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నారని అనడం సమంజసము కాదు.

ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రములో సూటికి నూరుపాళ్ళు లాకౌట్స్‌ను

ప్రొహిబిట్ చేసి పెద్ద పెద్ద యజమానులను క్షమించకుండా కార్మికుల చట్టాలను పగడ్బందీగా పరిపేసి కార్మికులను ఆదుకుంటున్నదని మనవి చేస్తున్నాను. అయితే కొన్ని మౌళిక సమస్యలు వున్నవి, వాటిని గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. ఈ సమస్య విషయములో పక్కదారులు తొక్కకుండా చూసుకోవాలి. జనార్థనరెడ్డిగారు ఆరోపణలు చేయడం జరిగింది, వాటిని మేము గర్హించడం జరుగుతున్నది. ఆ భూముల విషయంలో విష్ణుప్రియ, మరోప్రియ అని ఆరోపణలు చేయడం జరిగింది. ఈ సమస్యకు సంబంధించి సభలో ఆ విధంగా పక్షపాతం చేయడం బట్టి చూస్తే నిజంగా కార్మికుల విషయములో డి. బి. ఆర్. మిల్లు విషయములో వారికి ఏ మాత్రం మంచి ఉద్దేశం లేనట్లు కనబడుతున్నది.

ఈ విషయములో ప్రభుత్వం వెనుకాడబోదు. అలాంటి ప్రకటనలు చేయడం సమంజసం కాదు. ప్రతిపక్ష నాయకులు ఆవేశకావేశాలు వెలిబుచ్చడం జరిగింది. అదే విధంగా తెలుగు దేశము సభ్యులకు, ప్రభుత్వానికి కూడ వుందని మనవి చేస్తున్నాను. నిజంగా వారికి సమస్య పరిష్కారం కొరకు చిత్తశుద్ధి వుంటే, ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమస్యను పరిష్కారం చేయడానికి ముందుకు రావలసిన అవసరం వారి మీద వుంది. ఫైనాన్సియల్ యిన్వెస్టిగేషన్ ఒప్పుకోవడం జరిగింది. త్వరగా యీ సమస్యకు తుది రూపం వస్తుంది, డి. బి. ఆర్. మిల్లు విషయములో కార్మికులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవడము జరుగుతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది. ఆర్థిక సంస్థలు ముందుకు రావలసిన అవసరం వుంది. ఏ మాత్రం వైరుద్ధమైన ప్రకటనలు చేసినా సమస్య ప్రక్కదారిన పోతుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం చిత్తశుద్ధితో యీ సమస్యను పరిష్కారం చేయడానికి ముందుకు వస్తుంది. అది గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. ఒక సభ్యుడు 40 మంది చనిపోయారని, మరొక సభ్యుడు 80 మంది చనిపోయారని చెప్పారు. అట్లా ఆకలి మంటలతో చనిపోయినట్లుగాని, విషం త్రాగి చనిపోయినట్లుగాని. ఉరి వేసుకుని చనిపోయినట్లుగాని ప్రభుత్వ దృష్టికిరాలేదు. అది మాత్రం స్పష్టం చేయదలుచుకున్నాను. ప్రజలలో ప్రక్కదారి పట్టించడానికి, ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించడానికి కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని అనిపించే దానికి గౌరవ సభ్యులు దురుద్దేశముతో ప్రకటనలు చేయడం జరిగింది. అది మాత్రం తప్పు. అలాంటి ప్రకటనలు యీ సభలో చేయడం సముచితం కాదు. సమస్య కార్మికులను ఆదుకోవడం. డి. బి. ఆర్. మిల్లును తిరిగి త్వరగా తెరిపించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :- అధ్యక్షా, తమరికి ముందే తెలియజేయడం జరిగింది. గౌరవ సభ్యులు చేసిన ఆరోపణలను గురించి రూలింగు యిస్తామన్నారు. యిస్తారా ?

చైర్మన్ :- అవి అప్పుడే తీసివేశాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ కార్మిక శాఖా మంత్రిగారు యీ సమస్యను చిత్తశుద్ధితో పరిష్కారం చేసే చర్యలకు ప్రారంభం వుంది అని చెప్పారు. చాలా సంతోషం. కాని దానితోపాటు చిత్తశుద్ధి వున్నట్లుగా నిరూపించుకోవలసిన బాధ్యత వుందని ప్రభుత్వం గ్రహించాలి. డి.వి.ఆర్. మిల్లు 18 నెలలు పని చేయట్లేదు. మూతవేయబడి వుంది. ఆ యజమాన్యం పైన ప్రభుత్వం తీసుకున్న కఠినమైనటువంటి చర్యలు ఏమైనా వున్నవా ? కార్మికులు బజ్జోన్లపడి తిరుగుతూ వుంటే చూస్తూన్నారు. వారు హాయిగా కాలం గడుపుతున్నారు. వారిని ఏమి చేయకుండా ప్రభుత్వం వదిలిపెట్టడం ఎంతవరకు న్యాయం ? వారికి చిత్తశుద్ధి వుంటే దీనికి జవాబు చెప్పాలి. కొండపది, ముఖ్యమంత్రిగారి గౌరవాన్ని గురించి ఏమి మాట్లాడిన ఒక్కసారి అందరు లేస్తారు. ముఖ్యమంత్రిగారిగారి గౌరవం కాపాడవలసిన బాధ్యత వారిదైనట్లే ప్రజలను కోరడం పొరపాటు, వారు మాకు కూడా ముఖ్యమంత్రే. వారి గౌరవం పోతే రాష్ట్రి గౌరవం పోతుందనేది అందరు గ్రహించారు. ఎప్పుడైనా వీసమెత్తైనా వీరైనా ఆలోచన చేస్తేవేదైనా పొరపాటుగా మాట్లాడితే దానిని ఎపోజ్ చేయడానికి మార్గాలు వున్నవి. రూల్స్ ఆఫ్ ప్రొసీజరు వుంది. ఆ విధంగా ప్రయత్నం చేయాలి. కాని ఎన్టిప్పుకు సభలో గందరగోళం లేపడీస్తే యీ సభ అప్రతిష్ట పాలు అయిపోతుంది. దానికి వారే దాట్యాలు అవుతారని మనవి చేస్తున్నాను. ఇకపోతే మూడువేల మంది కార్మికులు యీ రోజు నిరుద్యోగులైనారు. అసలు నిరుద్యోగాన్ని తొలగించి వుద్యోగం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వము మీద వుంది. రెండులక్షల మంది నిరుద్యోగులు వున్నారు యిప్పుడు-చారంచకీ వుద్యోగాలు ప్రొవైడ్‌చేసే విషయం వేరు. కానివుద్యోగము కోల్పోయినవారి విషయములో ఎంతో ప్రాముఖ్యత యివ్వాలి. ఇది కఠినమైనటువంటి సమస్య. ప్రాథమికమైనటువంటి సమస్య. దీని గురించి ఆలోచించవలసిన అవసరం లేదా ? దీని గురించి ఆలోచించి ఆ సమస్యను పరిష్కారం చేసిన రోజున చిత్తశుద్ధి వుందని చెప్పుకోడానికి ప్రభుత్వానికి అధికారం వుంది. అంతేగాని ఊరకనే మాటలు చెపితే సరిపోదని మనవి చేస్తున్నాను. మంత్రిగారు యీ సమస్యను వీనాటికి పరిష్కారం చేస్తారు. ఈ డి. వి. ఆర్. మిల్లును ఎప్పుడు తెరిపిస్తారు ? కార్మికులకు ఎప్పుడు పని కల్పిస్తారు ? 15 రోజుల్లోనా, నెల రోజుల్లోనా, ఆరు నెలల్లోనా, సంవత్సరము లోపలనా, ఖచ్చితంగా చెపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(Mr. Speaker in the chair)

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ఈ సమస్య విషయంలో ప్రభుత్వము చర్యలు తీసుకొనడం జరిగింది. ఈ రోజున ఉన్నటువంటి చట్టాలు యాజమాన్యంమీద చర్యలు తీసుకొనుటకు బలహీనంగా ఉన్నాయి. వాటిని మార్చాలని ముఖ్యమంత్రిగారు కేంద్ర కార్మిక శాఖామాత్యులను కోరడం జరిగింది. డి.వి.ఆర్. మిల్లులో ప్రభుత్వ పరంగా 50 లక్షల రూపాయలు వారి జీతభత్యాలకు చెల్లించడం జరిగింది. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది 12-30 p.m.

న్యాయమైన కోర్కెల పరిష్కారానికి ముందుకు రావాలని మనవి చేస్తున్నాను. దీనికి ప్రాధాన్యత ఇచ్చి ఒక నెల రోజులలో పరిష్కారం చేస్తామని మనవిచేస్తున్నాను.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- కార్మికులకు 17 మాసాలుగా జీతాలు రావడం లేదు, వారిలో జీతాలు లేక కొంతమంది చనిపోయారనేది విషయం, మాకు తెలిసినంత వరకూ ఎవరూ చనిపోలేదని మంత్రిగారు చెబుతున్నారు. చనిపోయారని శాసనసభ్యులు చెప్పేది అబద్ధమా అనే విషయం గురించి పట్టించుకోవలసిన అవసరం లేదు. 17 మాసాల నుంచి జీతాలు రాలేదు. వారికి ఎప్పటిలోగా జీతాలు ఇస్తారు? ఆ మేనేజిమెంటు దగ్గర డబ్బు లేదు. కనుక కనీసం అంతరకు అయినా అడ్వాన్సు చేసి ముందు ఆక్కడ పని చేస్తున్న కార్మికులకు జీతాలు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తారా? ఒకవేళ ఆ ప్రయివేటు యాజమాన్యానికి ఇష్టం లేకపోతే గవర్నమెంటు టేకోవర్ చేయడానికి ఆలోచిస్తారా? ప్రయివేటు మేనేజిమెంటు ముందుకు రాచ్చి ఆ మిల్లును లెవరూలేకపోతే గవర్నమెంటు టేకోవర్ చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవాలో అవి తీసుకొని వారికి న్యాయము చేస్తాము. నెల రోజుల లోపల పరిష్కారం చేసి కార్మికులకు న్యాయం చేస్తాము. జీతాల విషయంలో ప్రభుత్వ పరంగా 45 లక్షల పైన వారికి ఇప్పించడం జరిగింది.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఈ నెలాఖరులోగా కార్మికులకు ఇవ్వవలసిన మొత్తం బకాయి జీతాలు ప్రభుత్వం ఇస్తుందా?

Mr. Speaker : He will not be in a position to answer unless the financial commitments are known.

డా. వై. యస్. రాజశేఖరరెడ్డి : కార్మికశాఖ మంత్రిగారు ఇండిపెండెంటుగా ఈ ప్రశ్నను అడగరు చేసే అవకాశం లేదు. కనుక ముఖ్యమంత్రిగారు జవాబు చేపితే బాగుంటుంది?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర :- రు. 45 లక్షలు ఇచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. మంత్రిగారు ఈ సభను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. రు. 45 లక్షలు ఎవరు ఇచ్చారు? ప్రభుత్వం ఇచ్చిందా? అది తప్పు.

శ్రీ కె. జానారెడ్డి (రవాణాశాఖామంత్రి) :- పాయింటు ఆఫ్ సబ్‌మిషన్. గౌరవ సభ్యులు విషయం యొక్క తీవ్రతను అనేక విధాలుగా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రజాస్వామ్య పద్ధతిలో హౌసులో ఆ విషయం యొక్క తీవ్రతను ప్రభుత్వం

దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు దానికి సమాధానం చెప్పారు. ఈ విషయం మొదట్లో

Please listen to me. When I am speaking someting to the House, you should not interrupt me. In this way, are we going to conduct the House? You cannot go on interrupting me like this. When I am going to say some thing, if three or four members, every time, go on interruting me like this, I am not going to conduct this House. You are going to monopolise and every time you are telling that Heavens are falling for every issue. Let us discuss about the Budget please, which is an important one and 40 minutes are hardly left for discussing Budget and there is already a complaint that sufficient time is not being given for general discussion on the Budget. Then again you are disturbing the House. When I say-it is a very serious problem, the Government has to look into it. The responsible Cabinet Minister has stated that the Government was also seized of the matter and that all the other Ministers were very serious about it and that they were going to look into this. If you go on saying that an Assurance be given, already the Assurance is given. There is an Assurances Committee and they will look into the matter. If the Government has failed in implementing the Assurances, then we also will take them to task.

(Interruptions)

(Some of the Members standing and making noice demanded that the Chair should permit them to speak)

No. I am not going to allow any further discussion on this.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- ఎష్యూరెన్సెస్ కమిటి అంటే- ఆ ప్రొసీజర్ చాలా పెద్దది. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిరసన తెలుపుతూ మేము వాకౌట్ చేస్తున్నాము.

[జనతా పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు]

(Interruptions)

Mr. Speaker :- Let them evolve it. They will evolve it but not now, That is all. That is enough now. They will evolve the methods to be adopted. Mr. Reddy, a very clear answer was given. You cannot go on pestering the Minister to give the answer which you like, which he may not do it. Even he may refuse it. You cannot compel him to do it. If you are dissatisfied.. that is all and even he may refuse. There is a limit to it for every thing.

Sri Kuchipudi Prabhakara Rao :- Sir, as a responsible Deputy Leader of the Opposition, I am on my legs. So, I may be given an opportunity. Will you please hear me Sir?

Mr. Speaker :- Yes, I am listening to you.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- మంత్రి సరైన సమాధానం చెప్పిచుంచే - ఉప ప్రశ్నలు వేసే అవసరం ఉండదు. వారికి సరైన సమాచారము లేక చెప్పలేక పోతున్నారు. ఆ విధంగా వారు పూర్తి సమాచారంతో రాకపోతే - మీరు మమ్మల్ని నిందిస్తే ఎలా ? సరైన సమాధానం రానప్పుడు లాభం ఏమిటి ?

you have to pull up the Minister to give the full information to the House. It is an exercise in futility. As a Speaker you have to come to our rescue.

Mr. Speaker : I have been coming to the rescue of all the Members very often and more than required.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- మంత్రి సమాధానం సక్రమంగా ఉంచే- హీట్ పచ్చినా కొంత లైట్ కూడా పడేది. నెలరోజుల్లో ఏదో ఒకటి చేస్తాము అన్నట్లు నాకు అర్థం అవుతున్నది. వారి చేత వోపెన్ చేయిస్తాము అకుండా ఏదో ఒకటి చేస్తాము అంచే- ఆగమ్యగోచరంగా సమాధానం ఉంచే ఎలా ?

మిస్టర్ స్పీకర్ :- నెలరోజుల్లో పరిష్కారం చేస్తామని అన్నారు - ఏదో ఒకటి అనలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- పోనీ వోపెన్ చేయిస్తామని చెప్పమనండి-

either by the Management or by taking over by the Government. Opening is a crucial point and you tell us Sir, as to whether it would be taken either in the Public Sector or private Sector?

వారు నిరుద్యోగులైపోయి - తిండిలేక చచ్చిపోతున్నారు - వోపెన్ చేయకపోతే వారికి ఉపయోగం ఏమిటి ?

With what satisfaction we are going to remain here?

పోనీ రేపు జవాబు ఇప్పించండి- మాకు అభ్యంతరము లేదు-

this way or that way ?

This is not the answer. In the Parliamentary experience, this is an evasive answer. This is not acceptable because it is

an evasive answer. It is not positive and categorical answer to the Members of the House.

Sri P. Ramachandra Reddy (Sangareddy) :- Sir, keeping in view the age of the Hon'ble Minister and keeping in view the seriousness of the large number of employees of the Textile Industry, which is very problematic, I suggest to the Hon'ble Speaker to defer this and let the Hon'ble Minister come forward with all the information, as to whether any private party has come forward to take up the Unit. If so, what are their conditions and whether the Government has accepted them.

Secondly, whether the A. P. I. D. C. is prepared to take up with their subsidiary to run as their industry to restore all the employees who are on the roads.

Thirdly whether the Textile Corporation of India which came to the rescue of the sick units, is prepared to take that up. On these aspects let him come forward Everybody will be satisfied, even those friends who staged a walkout. There must be some certiainity because this is going on for the last two years. I am not supposed to answer, I know many facts because I was the Director in A. P. I. D. C. As such I am not supposed to answer. This information is lacking in the Hon'ble Minister's reply. Therefore I suggest to be kind enough towards all of us to avoid the controversy. Let him come to-morrow or day after, with this background and let us stop this, at this stage.

Mr. Speaker :- Now whatever the Minister has mentioned, he has categorically stated. Even though he is young in age he is very agile and very intelligent. I do not question his competence. Because the entire House is very much agitated, I do not wish to postpone the matter or anything like that. immediately. I think the Labour Minister and the concerned wold take up the matter seriously in all earnestness and give assurance to the House what he is going to do. If he is in a position to do it, he can do it. Otherwise he can say that.

Sri P. Ramachandra Reddy :- Sir, the Demands on Labour and Industries Departments are coming up on the first day and let him say at that time.

Mr. Speaker :- That he will do. Please let us have some consensus. Let the House go satisfied. When you go out of the House, you must be satisfied, feeling, "We have achieved

something today" - instead of generating heat every time. I think I was too much proud that this Assembly in the country is going to be conducted in a very nice manner and all the Members are rising to the occasion and stardards, even though they are generating heat. It has to be generated and without generating heat, nothing can come out. So, nobody is upset about that. Still, I think, let us also give the elected Government an opportunity and the option to do it. It is not as though every time the Opposition is dictating or some body is dictating or 'X' .. 'Y' are dictating. It is not like that. Let the Government also be responsible to the people. It is a responsible Government. So, let, the Minister say if he wants; I am not compelling anything or the other. If you (Labour Minister) want to say anything in this regard, please say and we will switch over to the next item.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- అధ్యక్ష స్థానంతో ఉన్నటువంటి వారి సమక్షంలో యిక్కడ ఉన్న గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు నేను స్టేట్‌మెంట్ చేసినప్పుడు లేరు. అప్పుడు నేను స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఒక ప్రయివేటు యజమాని వద్దకు రాజుగారికి వివిధ ఆర్థిక సంస్థల ద్వారా సహాయం యిప్పించడం జరిగిందని చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker : We are not concerned with this. I cannot compel you to say.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- దీని విషయంలో ప్రభుత్వం అన్ని విధాలా ఆలోచించి తొందరలోనే...

మిస్టర్ స్పీకర్ :- తొందరలోనే అంటే చర్చ యేమిటి ?

Now the point is 3,000 labourers are on the roads since last two years. Now the question is what is it that our Government going to do.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ప్రభుత్వ వర్చల ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కన్‌సెంట్ యివ్వవలసిన అవసరం వుంటుంది. దీని విషయంలో మొత్తం ప్రాజెక్టును కోఆర్డినేట్ చేయడం కోసం రూ. 6 కోట్ల 50 లక్షలు అవసరం ఉంటుంది. రూ. 6 కోట్ల 50 లక్షల వివిధ ఫైనాన్స్ యినిస్టిట్యూషన్స్ రాష్ట్ర ప్రభుత్వం పరంగా హోల్డ్‌బేక్ జరుగుతుంది. త్వరగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫైనల్ కన్‌సెంట్ యివ్వగానే

సమస్య పరిష్కారం అవుతుంది ఈ విషయం గురించి సభ్యులకు — స్టేట్‌మెంట్‌లో ముందే తెలియచేయడం జరిగింది.

Sri P. Ramchandra Reddy : You can direct him to come prepared with the details at the time of demands. It is the First Demand we are going to take up.

Mr. Speaker : Yes, we will do it.

CALLING ATTENTION MATTERS

re : Pollution of water due to discharge of dangerous chemicals from 13 Saggu Biyyam Industries around the belt of Samarlakota.

శ్రీ కె. కళావెంకట్రావు (మున్సిపల్ పరిపాలనశాఖ మంత్రి) :- అధ్యక్షా, మాధపాడు, వేట్లపాలెం, హుస్సేనిపురం ఈ మూడు గ్రామాలలో సామర్లకోట కాలువ ప్రక్కన సుమారు 18 సాగో పరిశ్రమలు వున్నాయి. ఈ ఫ్యాక్టరీలు అన్నీ సామర్లకోటకు 8 కి.మీ. పరిధిలోపలే వున్నాయి. అవి పనిచేసే కాలంలో వాడినుంది వెలువడే జలాలు అప్పుడప్పుడు పల్లపు ప్రాంతాలలో వుండే పంటకాలువలలో కలుస్తుంటాయి. ఈ సాగో పరిశ్రమలు అన్ని రానున్న పనికాలంలోగా అంటే 1986, జనవరినుండి మార్చిలోగా తమ వ్యర్థ పదార్థాలలో కాలుష్యం లేకుండా పుండేందుకు చర్యలు తీసుకోవలసిందిగా వారిని ఆదేశించటం జరిగింది.

2. పై ప్రాంతంలో వున్న సాగో పరిశ్రమలన్ని ప్రతి సంవత్సరం జనవరి నుండి మార్చివరకు సీజనులుగా మాత్రమే పనిచేస్తాయి. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది ఈ ఫ్యాక్టరీలను పనిచేసే కాలంలో తనిఖీచేసి, వ్యర్థపదార్థాలలో కాలుష్యం లేకుండా చేసే చర్యలను చేపట్టి, కాలుష్య నియంత్రణ మండలి ఆమోదం పొందవలసిందిగా వారిని కోరుతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి కోరిన మీదట ఈ సాగో ఫ్యాక్టరీలు వ్యర్థ పదార్థాలను నేరుగా కాలువలోకి పదలడం నిలిపివేశాయి. ఆ ఫ్యాక్టరీల నుండి వెలువడే జలాలు కాలువలోకి అకస్మాత్తుగా లేదా అప్పుడప్పుడు రాకుండా నిరోధించటానికి వీలుగా 1984 సీజనునుండి అడ్డుకట్టలను ఫ్యాక్టరీలు నిర్మించాయి. కాలువలో కలుషిత పదార్థాలు ఏవీ కలువకుండా కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది ఎల్లప్పుడు జాగ్రత్తగా గమనిస్తూ ఉంటారు.

1986, జనవరి నుండి మార్చినాటికి అంటే రానున్న పనికాలం ప్రారంభం కావటానికిముందే వ్యర్థపదార్థాలతో కాలుష్యంలేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవలసిందిగా అన్ని సాగో యూనిట్లను కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది కోరుతున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, యిది చాలా ప్రాముఖ్యమైన సమస్య. ఈనాడు యేదైతే గోదావరి కాలుష్యం సామర్లకోట, కాకినాడకు పోతోంది. దీని ఒడ్డున ఉన్న మాడపాడు, వేట్లపాలెం, హుస్సేనిపురం ఈ మూడు గ్రామాలలో దాదాపు 18 సగ్గుబియ్యం ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఆ ఫ్యాక్టరీలనుంచి వచ్చే వ్యర్థాయినిక పదార్థాలు నీళ్ళతో కలిసి గోదావరి నదిలో కలుస్తున్నాయి. అయితే యీ గోదావరి నదీ నీటిలోనుంచి యీ నీటిని ముఖ్యంగా సామర్లకోట, కాకినాడ రెండు పట్టణాలకు వర్షాలు చేస్తారు. అక్కడ సాంబమూర్తి రిజర్వాయరు, నాగార్జున రిజర్వాయర్ అని రెండు రిజర్వాయర్స్ ఉన్నాయి సాంబమూర్తి రిజర్వాయర్‌లో ఫిల్టర్స్ ఉన్నాయి. కాకినాడ పట్టణానికి దీనిద్వారా నీళ్ళు పోతూ ఉంటాయి. కాని 1983 లో అక్కడ ఉన్న కలెక్టర్ యీ నీరును పరీక్షచేసి యిందులో ఎంత ఫిల్టరేషన్ అయినా కాని 25 పర్సంట్ డేంజరస్ కెమికల్ ఎఫ్లుయంట్స్ ఉంటాయి; కనుక ప్రజలకు ఆది ప్రమాదం అని చెప్పడం జరిగింది. కలక్టర్‌గారు వెంటనే మొత్తం ఫ్యాక్టరీస్ క్లోజ్ చేయమని ఆదేశించినారు. అయితే కాకినాడలో రిజర్వాయర్స్‌కు ఫిల్టర్స్ ఉంటాయి కాబట్టి కొంతమంది సామర్లకోటపు డైరెక్టుగా వారు వాటర్ మాత్రం పంప్‌చేయడం జరుగుతోంది. ఆ విధంగా డైరెక్టుగా వాటర్ పంప్ చేయడంవల్ల ఆ కెమికల్స్ దీనిమీద పడడంవల్ల చాలామంది చనిపోవడం జరిగింది. దీనిమీద యెన్నో ఎజిటేషన్స్ వచ్చినాయి. కలక్టరుగారు దీనిమీద యెన్ని ఆదేశాలు యిచ్చినప్పటికీ కొంతమంది అధికారులకు, యీ తెలుగుదేశం పార్టీ నాయకులకు యీ ఫ్యాక్టరీ యజమానులతో సంబంధం వుండడంవల్ల దీనిని మూసివేయకుండా ప్రయత్నం చేస్తున్నారని చాలామంది అనుకుంటున్నారు. కలక్టరుగారి ఆదేశం ఉన్నప్పటికీ రెండు సంవత్సరములయినా యీ ఫ్యాక్టరీలు యెందుకు క్లోజ్ చేయడం లేదు? ఎప్పుడు మూసివేయబోతున్నారు?

శ్రీ కె. కళావెంకట్రావు :- అధ్యక్షా, యీ గ్రామాలలో ఉన్నటువంటి యీ సగ్గుబియ్యం ఫ్యాక్టరీలనుంచి యీ కాలుష్య నివారణ మండలివారు 1983 నుంచి యీ మురుగునీటిని కాలువలోనికి రాకుండా నివారించడానికి అడ్డకట్టలు నిర్మించినారు. సభ్యులు చెప్పినట్లు అక్కడ ఉండేవారితో ప్రభుత్వానికి యేమీ సంబంధాలు లేవు. 1983 లోనే దీనిని నివారించడానికి చర్యలు తీసుకున్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, యీ మురుగుకాల్వలు డైరెక్టుగా కెనాల్‌లోకి ఓపెన్ చేయబడినాయి. ఆ నీటిని యేవిధంగా అయినా వేరే ప్రక్కకు మళ్ళించే అవకాశం లేదు. ఒకవేళ మళ్ళిస్తే, యేవైపుకు మళ్ళిస్తున్నారో చెప్పండి. ఈనాడు కాల్వలో పారే నీరు సగం నీరు యీ నీరు కెమికల్స్‌లో కలిసి పోతోంది. ఈ నీరు యేవిధంగా అయినా డైవర్ట్ చేయడానికి అవకాశం లేదు. కేవలం

యేదో ఒక జవాబు చెప్పడానికి, ఫ్యాక్టరీని లిరిగి నడిపించడానికి చెబుతున్నారు. వారు దానిని యెటువైపు మళ్ళిస్తున్నారో చెప్పమనండి.

The Collector has ordered for the closure of the factories.

కలక్టర్ గోవెల్‌గారు ఎంక్వయిరీ చేసి ఫిల్టరేషన్ అయినప్పటికి 15 పర్సంట్ కెమికల్స్ ఆర్ అన్ ఎవాయిడబుల్‌గా ఉన్నాయని. తప్పకుండా క్లోజ్ చేయాలని ఆర్డర్ యిచ్చి ఉన్నారు? వాస్తవమేనా?

మిస్టర్ స్పీకర్ : వెంకట్రావుగారూ వారు చెప్పేదేమిటంటే కలక్టరుగారు పొల్యూషన్ పాయింట్ ఆఫ్ వ్యూనుంచి దానిని క్లోజ్ చేయాలని ఆదేశాలు ఇచ్చి ఉన్నారని, అటువంటి సమాచారం ఏదయినా మీ దగ్గర ఉందా?

శ్రీ కె. కళా వెంకట్రావు : లేదు.

Mr : Speaker : It is alright. He has to look somewhere. It is not nice.

Dr. Y. S. Rajasekhara Reddy : He has not come prepared.

Mr. Speaker : The Minister will show his mettle, whether he has come prepared or not.

Dr. Y. S. Rajasekhara Reddy : He has to come prepared.

శ్రీ కె. కళా వెంకట్రావు : అధ్యక్షా, 1988 లోనే దీనిమీద వారిపైన చర్య తీసుకోవడం జరిగింది. ఇప్పుడు సభ్యులు చెప్పిన విషయాన్ని, ఆందోళనను ప్రభుత్వము అర్థం చేసుకున్నది. ఈ 1986 నుంచి వారు అడ్డకట్టలు కట్టినాకూడా అప్పుడప్పుడు వచ్చే పరిస్థితి ఉందని సభ్యులు ఆందోళన తెలియజేస్తున్నారు, దీని ప్రకారం 1986 న జనవరి నుంచి మార్చిదాకు రాబోయే సీజన్‌లో పూర్తిగా వారేదైనా ప్రక్కగా తీసుకొనిపోయి, ప్రత్యామ్నాయ యేర్పాట్లు చేయకపోతే 1986 నుంచి వాటిని ఆడించే పరిస్థితి లేకుండా తగిన చర్య ప్రభుత్వము తీసుకుంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు : ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోతే అంటే ఆ యొక్క డేంజరస్ కెమికల్ ఎఫిలియంట్స్ గోదావరిలో కలుస్తున్నట్లే కదా. ఆ గోదావరిలో ఈ మొత్తం డేంజరస్ కెమికల్ ఎఫిలియంట్స్ అన్నీ కలుస్తున్నట్లు వారి సమాధానంలో ఉంది. ఆ వాటర్ ఏ విధంగా ఏ వైపు మళ్ళిస్తారనేది స్పష్టంగా లేదు. కలెక్టరు గారి ఆ దేశం ఉన్నదా? లేదా చెప్పడంలేదు. కలెక్టరుగారు చూసి కెమికల్ ఎనాలిసిస్ చేయించి ఇవి తప్పకుండా క్లోజ్ చేయించాలి లేకపోతే కాకినాడ ప్రజలు కొన్ని లక్షల

మందికి ఎఫక్టు అయి ఇదిగాకే కొంతమంది చనిపోయినారని, చిన్నపిల్లలకుకూడా ప్రమాదకరమయిన రోగాలు వస్తాయని, వాటిని క్లోజ్ చేయాలని ఆదేశాలు యిచ్చిన మాట వాస్తవమేనా ?

1-00 p.m.

శ్రీ కె. కళా వెంకటరావు : ఈ వాటరులో కాలుష్యము కలుస్తుందనే ఉద్దేశ్యముతో 1988 సంవత్సరములో చర్యలు తీసుకున్నారు. ఫ్యాక్టరీలు మూసి వేయమని ఆదేశాలు యిచ్చారా లేదా అనే సమాచారం నా దగ్గరలేదు. కాలువలోకి కాకుండా వేరే ఆ నీరును మళ్ళడం జరిగింది. అడ్డకట్టలు వేశారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఆ నీరును గోదావరి కాలువలోకి మళ్ళడం లేదా ?

శ్రీ కె. కళా వెంకటరావు : గోదావరి కాలువలోకి ఈ కాలుష్యము నీరు పోవడం లేదు. వేరే పొలాలలోకి విడిచి పెడుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : కలెక్టరుగారు పర్మిషను ఇచ్చినట్లయితే ఆ ఫ్యాక్టరీలు మూయించి వేస్తారా ?

[మంత్రి సమాధానం లేదు)

శ్రీ జి. ఖుచ్చయ్య చౌదరి : ప్రస్తుతం మీరు ఆ నీరును పొల్లాలోకి విడుచుతున్నారు. అక్కడ దగ్గర్లోవున్న ఏలేరు వాగుకు ఆ కాలుష్య నీరు కలిపితే బాగుంటుంది. ఆ నీరు సముద్రములోకి పోతుంది. అక్కడ దగ్గర్లో అయిదు కిలో మీటర్లలలో ఈ ఏలేరు వాగు ఉన్నది. ఎందుకంటే గోదావరి కాలువ నీరు పెద్దపట్నం, కాకినాడ, పెద్దాపురం పట్టణాలతో నీరు త్రాగుతారు. కాబట్టి కాలుష్యము నీరు పొల్లాలోకి కాకుండా అక్కడకు అయిదు కిలో మీటర్ల దూరములో ఉన్నటువంటి ఏలేరు వాగుకు కలిపి నీరు సముద్రములోకి పోతుంది కాబట్టి మీరు దాని గురించి పరిశీలన చేస్తారా ?

శ్రీ కె. కళా వెంకటరావు : చిన్న ఇండస్ట్రీస్‌కు ప్రభుత్వ తరపునుంచి ఒక కన్‌సల్టేటివ్ ఇంజీనీరును తీసుకోవాలి అని వారికి చెప్పడం జరిగింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి : ఈ కాలుష్యం నీరు గోదావరి కాలువలోకి పోతున్నది. అక్కడ నీలమ చెరువు, వాడలమ్మ చెరువు అనే రెండు చెరువులు వున్నాయి. అక్కడ చేపల పట్టుకోవడానికి ఈ మధ్యన వేలము పాట పెట్టారు. వారు చేపలు పెంచడంకోసం అమ్మోనియం, పేడ కలిపి ఆ చెరువులలో వేయడము జరుగుతున్నది. దానిని మంచినీటి గురించికూడా వాడుతూ ఉంటారు. కాబట్టి ఈ విధముగా కలపడంవలన కాలుష్యము అవుతున్నది. వాటిని మంచినీటి గురించి వాడుతున్నారు కాబట్టి ఆ విషయంలో ప్రభుత్వము చర్యలు తీసుకోవాలి. గోదావరి కాలువలోకి ఈ కలుషితము వాటరు కలిపినప్పుడు అది

త్రాగడానికి ఇబ్బందిగా ఉందని అక్కడ ఉన్నటువంటి ప్రజానీకం బాధపడుతున్నారని ఈ విషయంలో అప్పటు ఉన్నటువంటి భాగ్ తీసు ఒనచాపాల్టి ప్రజాఉద్యమం సాగి చి-ది. అయినా ఫ్యాక్టరీ యజమానులు ఆ కలుషితం నీరును ఇప్పటికి గోదావరి కాలువలోకి వదులుతూనే ఉన్నారు. సగ్గ బియ్యం ఫ్యాక్టరీయి లాగ అక్కడి ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నారు, కలుషితం నీరు వాడకి హాని చేస్తున్నది. ఆ సాంబమూర్తి ఇజర్వాయర్‌లోకి ఈ గోదావరి కాలువ నీరు కలవడంలాగ ఆ నీరుకూడా కలుషితం అవుతున్నది ఆ నీరును గోదావరి కాలువలోకి మళ్ళించకుండా ఊరుబయటకు మళ్ళించితే బాగుంటుందని అందుగురించి కార్పోరేషను అధికారులు తగిన శ్రద్ధ తీసుకోవాలి, అట్లాగే హైదరాబాదులో కూడా ఐ. డి. పి. యల్. ఫ్యాక్టరీ కలుషితం నీరు హుస్సేన్‌సాగర్‌లోనికి కలుస్తున్నది...

Mr. Speaker : You confine yourself to the subject.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి : ...మంచినీరు సక్రమంగా అందించడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి...

శ్రీ కుసుమ కృష్ణమూర్తి ప్రభాకరరావు : నేను అచ్చంపేటనుంచి వచ్చిన వాడినే. ప్రకృతినుంచి పోతూ ఉంటే కాలుష్యము వాసన వస్తున్నది. భరించలేనటువంటి వాసన వస్తున్నది. సల్ఫరిక్ హైడ్రిక్ వాసన వస్తున్నది. ఆ కలుషితం నీరు పోవడానికి డైరెక్ట్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ కెనాల్ సామ్లకోటనుంచి తీసుకునిపోతే బాగుంటుందనే ఉద్దేశ్యముతో ఇరిగేషను డిపార్టుమెంటు పర్మిషను అడిగితే ఆ డిపార్టుమెంటు వారు పర్మిషను ఇవ్వలేదు. వారు అడ్డము పెట్టారు. దీని గురించి ప్రభుత్వము ప్రత్యేకముగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

Mr. Speaker : He has already stated that all steps will be taken and the Government will take.

PAPERS LAID ON THE TABLE

Annual Report of A. P. Housing Board for the year 1981-82

Sri N. Yethiraja Rao : Sir, I beg to lay on the Table :

"A copy of the Annual Report of the Andhra Pradesh Housing Board for the year 1981-82 as required under Sec. 65 of the Andhra Pradesh Housing Board Act, 1956."

Housing Programme, Budget and Schedule of Staff of A. P. Housing Board for the year 1984-85.

Sri N. Yethiraja Rao : Sir, I beg to lay on the Table.

"A copy of the Housing Programme, the Budget and Schedule of Staff for the year 1984-85 sanctioned by the Government as required under Section 26 read with Section 28 of the A.P. Housing Board Act, 1956."

Amendment to A P. Arrack Manufactory (Possession, Transport and Export) Rules, 1971.

Sri M. Padmanabham : Sir, I beg to lay on the Table :

'A copy of the Amendment issued to the A. P. Arrack Manufactory (Possession, Transport and Export) Rules, 1971 issued in G. O. Ms. No. 375, Revenue (T) Department, dated 15-4-1985 and published at pages 1 & 2 of the Rules of Supplement to Part-II Extraordinary of the A. P. Gazette dated 18-4-1985 as required under Sub-Section (4) of Section 72 of the A.P. Excise Act, 1968.'

Special Order issued in G.O. Ms. No. 893, Revenue (X) Department, dt. 4-6-1984.

Sri M. Padmanabham : Sir, I beg to lay on the Table :

'A copy of the Special Order issued in G. O. Ms. No. 893, Revenue (X) Department, dated 4-6-1984 annulling the orders of the A. P. Administrative Tribunal dated 6-4-1984, as required under clause (6) of Art. 371-D of the Constitution of India.'

Mr. Speaker : Papers laid.'

GOVERNMENT RESOLUTIONS

Election of Representatives to the Divisional Railway Users' Consultative Committee of Madras Division.

Sri K. JanaReddy : Sir, I beg to move :

"That as the Southern Railway Administration requested the Government to communicate the name of the representative of the State Legislature to serve on the reconstituted Divisional Railway Users' Constultative Committee of the Madras Division for the period ending with 31-12-1985, the Assembly do recommend to the Government to communicate to the General Manager, Southern Railway, Madras the name of the Member elected by this Assembly to serve on the aforesaid Committee, due consideration being given to SCs, STs and Minority Community Members."

Mr. Speaker : Resolution moved.

Now the question is :

'That as the Southern Railway Administration requested

the Government to communicate the name of the representative of the State Legislature to serve on the reconstituted Divisional Railway Users' Consultative Committee of the Madras Divisional for the period ending with 31-12-1985, the Assembly do recommend to the Government to communicate to the GeneralManager, Southern Railway, Madras the name of the member elected by this Assembly to serve on the aforesaid committee, due consideration being given to SCs, STs and Minority Community Members.'

The Resolution was adopted.

Divisional Railway Users' Consultative Committees Secunderabad (BG), Hyderabad (MG), Vijayawada, Hunbli and Guntakal.

Sri K. Janareddy : Sir, I beg to move :

'That as the South Central Railway Administration requested the Government to communicate the names of the representatives of the State Legislature to serve on the reconstituted Divisional Railway Users' Consultative Committees Secunderabad (BG), Hyderabad(MG) Vijayawada, Hubli and Guntakal for the period ending with 31-12-1985, the Assembly do recommend to the Government to communicate to the General Manager, South Central Railway, Secunderabad, the names of the members elected by the Assembly to serve on the aforesaid committees, due consideration being given to SCs, STs and Minority Committee Members'.

Mr. Speaker : Resolution moved.

Now the question is :

"That as the South Central Railway Administration requested the Government to communicate the names of the representatives of the State Legislature to serve on the reconstituted Divisional Railway Users, Consultative Committees Secunderabad (BG),Hyderabad (MG), Vijayawada, Hubli and Guntakal for the period ending with 31-12-1985, the Assembly do recommend to the Government to communicate to the General Manager, South Central Rai way, Secunderabad, the names of the members elected by the Assembly to serve on the aforesaid committees, due consideration being given to SCS, STS and Minority Community Members."

The resolution was adopted.

GOVERNMENT MOTION

re : Election of Members to the State Library Committee.

Sri CH. Ayyanna Patrudu : Sir, I beg to move :

"The Andhra Pradesh Legislative Assembly do agree to elect four members of the Assembly to serve on the State Library Committee for a period of 5 years, as required under clause (H) of sub-section (2) of Section 3 of the Andhra Pradesh Public Libraries Act, 1960 and do proceed to elect in such manner as the Speaker may direct from among the Members of the Assembly to serve on the said Committee."

Mr. Speaker : Motion moved.

Now the question is that :

"The Andhra Pradesh Legislative Assembly do agree to elect four members of the Assembly to serve on the State Library Committee for a period of 5 years, as required under clause (h) of sub-section (2) of Section 3 of the Andhra Pradesh Public Libraries Act, 1960 and do proceed to elect in such manner as the Speaker may direct from among the members the Assembly serve to on the said Committee."

The motion was adopted.

ANNOUNCMENT

re : Programme of Election to the Divisional Railway Users' Consultative Committees and State Library Committee.

Mr. Speaker : I am to announce that for the conduct of election to the Divisional Railway Users' Consultative Committees and State Library Committee, I fix the following programme.

Last date for filing nominations :	3.00 P. M. on 30th August, 1985 (Friday)
Date for scrutiny of nomintions :	11.00 A.M. on 2nd September, 1995 (Monday)
Last Date for withdrawal ofcandidature :	3.00 P. M. on 4th September, 1985. (Wednesday)

The date on which poll shall, if necessary be taken :	11 00 A.M. to 2 00 P. M. on 11th September, 1985 (Wednesday) in the Committee Room of Assembly buildings.

Sri Ch. Rajeshwar Rao : The Minister concerned has to consult the Opposition and come to a conclusion.

Mr. Speaker : That is always there and this House will maintatin those good old traditions.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1985 86
(General Discussion)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, మాకిచ్చిన బడ్జెటు గైడ్‌లైన్స్ పుస్తకములో బడ్జెటు అనే పదము ఫ్రెంచి భాష నుండి వచ్చిందని బడ్జెట్ అంటే "లెదర్ బ్యాగ్" అని వుంది హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఇందులో వున్నట్లుగా చాన్సెలర్ ఆఫ్ ఎక్స్‌చెక్కర్ ఫయినాన్సియల్ ప్రపోజల్ హౌస్ ఆఫ్ కామన్స్‌కు తీసుకొని పోయినపుడు...

మిస్టర్ స్పీకర్:- బడ్జెటు అన్న పదము కాన్‌స్టిట్యూషన్‌లోనే లేదు. ఇఫ్ ఐయామ్ రైట్, ఐ థింక్

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- కాన్‌స్టిట్యూషన్‌లో లేదు. కాని మాకు గైడ్ లైన్స్‌లో మాత్రం యిచ్చారు... సవ్వలు... అయితే ఫయినాన్సియల్ ప్రపోజల్‌ని చాన్సెలర్ ఆఫ్ ఎక్స్‌చెక్కర్‌ను హౌస్ ఆఫ్ కామన్స్‌లోకి లెదర్ బ్యాగ్‌ను తీసుకొని పోయారని అందులో వుంది. ఆర్థిక శాఖా మంత్రిగారు బడ్జెటుపు గురించి దాదాపు సుదీర్ఘమైన ప్రసంగము చేశారు. గంటన్నర సేపు వారిని చూస్తూనే వున్నాను. వారు చాలాసేపు ప్రసంగము చేస్తున్న సందర్భములో వారి చేయిని డెస్కులో పెట్టుకొని ఏదో తీసుకొంటున్నట్లుగా నేను చూచాను. హౌస్ ఆఫ్ కామన్స్‌లో బడ్జెటును లెదర్ బ్యాగ్‌లో తీసుకొని పోతే మన మంత్రిగారు వారి డెస్కులోనుండి తీసుకొని వచ్చారా యని నేను తీక్షణంగా చూచాను. కానీ వారు ఎంతసేపూ ఖాళీ చేయినే డెస్కులో నుండి తీశారేగాని, డెస్కులో నుండి ఏమీ రాలేదు. అలాగే ఈనాడు రాష్ట్రానికి ఒక విచిత్రమైన బడ్జెటును ప్రవేశ పెట్టారు. బ్రహ్మాండమైన మెజారిటీ తెచ్చుకోవడానికి వుంది. ప్రజల అవసరాల కూడా వారు తెలుసుకొన్నారు. చాలా ఆలోచించి ధైర్యంగా కర్తవ్యములకు లోనుకాకుండా ఒక పెద్ద బడ్జెటును ప్రవేశ పెట్టవలసిన అవసరము ఎంతయినా వుంది. ఇంతకు ముందే స్పీకర్ గారి నోటి నుండి వచ్చినట్లుగా రు. 20 వేల కోట్ల బడ్జెటు గురించి చర్చించవలసి

వుందని అన్నట్లుగా, అదేవిధంగానే బడ్జెటును ఈనాడు రాష్ట్రానికి ప్రవేశపెట్టవలసిన అవసరము ఎంతయినా వుండింది. 1984-85 లోని అంకెలు తారుమారయ్యాయి. ఓట్ ఆన్ ఎకౌంటులో చెప్పినట్లుగా ఆ అంకెలు కూడా ఈనాడు బడ్జెటులో తారుమార యయ్యాయి. దీనికి కుదింపు చేయవలసిన అవసరము రాష్ట్రానికి ఎందుకు వచ్చింది? రాష్ట్రములో రిసోర్సెస్ లేవా? కేంద్రంనుండి వచ్చే వాటాను ధైర్యములో ఎందుకు తీసుకొని రాలేదు? దాని విషయం తరువాత చెప్తాను.

ప్రజాస్వామ్యానికి పెన్నుపోటు పొడిచిన సందర్భములో యావత్ ఆంధ్ర దేశములో ఎంతో మంది బయటకు వచ్చారు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసము తెలుగు దేశం కార్యకర్తలం, మేము అందరం కలిసి ప్రభుత్వంగా ఉపన్యాసాలు యిచ్చాము. రాష్ట్ర పురోభివృద్ధికి దుఃఖ, పీడిత, బీద ప్రజానీకం కన్నీళ్ళు తుడిచి వారి కడుపుకు గుక్కెడు కూడు పెట్టాలని మేము ఎన్నికలలో నిలబడ్డాము. ఈ రాష్ట్రములో అవినీతి, అరాచకము, అరాచకం అనే పీడిత భూత పిశాచాలను పారద్రోలటానికి మేము గర్వంగా ప్రచారంలో చెప్పాము. గత 35 సంవత్సరాలుగా వున్న కాంగ్రెసు పార్టీని కూకటి వ్రేళ్ళతో పెకలించిన మనత తెలుగు దేశానికి వచ్చింది. అయినప్పటికీ, భయంకరమైన ప్రజల అవసరాలను చూసుకోకుండా ఒక చిన్న బడ్జెటును ప్రవేశపెట్టారు. ప్రజలంతా మనకు వారి సార్వభౌమాధికారాన్ని ఓటు ద్వారా యిచ్చారు. ఆ హక్కును మనం తీసుకొని, వారికున్న హక్కులను హరింపదలచి, ఆర్డినెన్సు రూపంలో ఈనాడు ఆర్డినెన్స్ యొక్క రథ చక్రాం క్రింద మురుమురాలు, ఇడ్లీ, ఇంకా ఎన్నెన్నో తినుబండారాలను చేసే చిన్న వ్యాపారస్తులను నలిచివేసింది ఈ తెలుగు దేశం పార్టీ తన మొదటి పనిగా. ఆశోక గజపతిరాజుగారు మరొక ఆర్డినెన్సును తెచ్చారు. రాజు తలచుకుంటే కొరడా దెబ్బలకు కొదువ లేదన్నట్లుగా వుంది. ఈనాడు నిధులు సమకూర్చడానికి నాకు సామాన్య వ్యాపారస్థుల మీద పన్నులు వేయటానికి ఆర్డినెన్సును తెచ్చారు. అయితే నేను ప్రశ్నించేది ఒకటే. బజారులో చిన్న వ్యాపారస్థుడు మనకు పాలిచ్చే గేదెలా వున్నాడని, ఆతన్ని పిండుకొనడమే మన ఆలోచన అయితే అది మంచిది కాదు. సేకరించుకోడానికి ఎన్నో మనరులు, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలున్నాయి. ఇపుడున్న సేల్స్‌టాక్స్ రిజర్వ్స్. తర్వాత ఎక్సైజుల్ల వచ్చే లాభాలను ఈ బడ్జెటునుకూడా రెండింతలుచేసే అవకాశముంది.

ఉదాహరణకు- పార్లమెంటులో వున్న అయ్యపురెడ్డిగారు ఇక్కడ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీకి ఛైర్మన్‌గా వున్నపుడు ఒక రిపోర్టు ఇచ్చారు. అందులో వారు పర్మనెంటుగా ఈ సమస్యను పరిష్కరించడానికి కొన్ని సూచనలు చేశారు. దానిని మన అసెంబ్లీలో 1979 లో ప్రవేశపెట్టారు. అందులో పన్నులు ఎగవేతను అరికట్టాలనే అంశము మీద వారు స్పష్టంగా చెప్పారు. ఆనాడు 1978-74, 1974-75 లో వారొక లెక్క ఇచ్చారు. టాక్స్ ఎవేషన్‌ని మధ్యదళారులు ఏ విధంగా మన యొక్క సంపదను కొల్లి

గౌతుత్ఫరాది వారు చెప్పారు. 1974-75 సంవత్సరములో 80.88 కోట్ల రూపాయలు విలువగల మిర్చీ పంట అమ్మినట్లుగా డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ మనకొక రిపోర్టు యిచ్చారు. సేల్స్‌టాక్సు డిపార్టమెంటు ద్వారా తెలిసింది ఏమిటంటే 22.1 కోట్ల రూపాయలు విలువచేసే సేల్స్ అయిందని చెప్పారు. అంటే అందులో 27.40 పర్సంటు సేల్సు టాక్సు ఇవేజను అయిపోయింది.

మధ్య దళారీలు ఈ మొత్తాన్ని తీసుకుని రాష్ట్రాలకు ఆర్థికపరిస్థితిని దిగజార్చారు అనే అంశం ఇందులో చెప్పడం జరిగింది. దీనికి వారు నిర్దుష్టంగా సూచించిన సూచనలు ఏమిటంటే ఈ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగును ఈ సేల్సుటాక్సు డిపార్టుమెంటును రెండిటిని ఒకే పరిధిలోనికి తీసుకుర్చిగట్టయితే ఈ టాక్సు ఇవేజను ఉండదు. దీనివల్ల మనకు ఉన్న వనరులు, మనకు వచ్చే ఇన్‌కమ్ రెండు మూడు రెట్లకి తెచ్చుకునే అవకాశం ఉంటుందని వారు సూచించడం జరిగింది. నేను అందులోనుంచి రెండు లైనులు చదివి వినిపిస్తాను :

"The Committee recommends that the Commercial Tax Department and the Directorate of Marketing must wortk in close collaboration, if necessary under one common Head. The committee fiqds that it is possible to double and even treble the revenue from the sales tax, if proper care and attention is bestowed. It is also advisable some of our Universities undertake research on this aspect."

అయితే పర్మనెంటుగా ఈ సమస్యను పరిష్కారం చేయకుండా కేవలం ఇ కో ప్రభుత్వం వచ్చినప్పుడల్లా కొన్ని టాక్సెస్ వేసి వసూలుచేసి అదే ఫార్మల్ బడ్జెట్ చేయడం జరుగుతోంది గాని టాక్సు వేసేదానికి ఒక నిర్మాణాత్మకమైన ఆలోచన జరగడంలేదు. ఈ ప్రభుత్వంకూడా అందుకు ఎలాంటి ఆలోచన చేయలేదు అని నేను మీతో మనవిచేస్తున్నాను. మనకు కేంద్రంనుంచి నిధులు వచ్చే దారులు ఏవైతే ఉన్నాయో ఫైనాన్స్ కమిషన్ అనుకోండి—ముఖ్యంగా ఫైనాన్స్ కమిషన్‌వారు రాష్ట్రాయొక్క అవసరాన్ని వారు చూడడంలేదు. ఈ రాష్ట్రానికి ఎన్ని నిధులు అవసరము, ఈ రాష్ట్రము యొక్క బీదపరిస్థితులు ఏమిటి, ఆర్థిక పరిస్థితులు ఏమిటి అని చూసి ఒక ప్రిన్సిపుల్డుగా వారు పోరడంలేదు. ఇర్రెగ్యులర్‌గా వారు చేస్తున్నారని అర్థశాస్త్రనిపుణులు ఈనాడు మొత్తం దేశంలో అనుకుంటున్నారు. ఈనాడు ఐదవ రిపోర్టు స్టేటుగా మూడోదానిలో చూస్తు బడుతున్న బెంగాల్ రాష్ట్రానికి వచ్చే ఎలోకేషన్సు ఎవార్డ్స్ మన ఆంధ్రప్రదేశ్‌కి రావడం లేదనేది చాల విచారకరమైన విషయం. ఫైనాన్స్ కమిషన్ ఈవిధంగా ఉంది. ప్లానింగు కమిషను ఎడ్మినిస్ట్రేటివ్ ఇన్‌స్టిట్యూషను ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్సు మొత్తం నాయగు సంస్థలు ద్వారా మన రాష్ట్రానికి నిధులు వచ్చేది ఉంది, సెంట్రల్

గవర్నమెంటును-చి. వాటిని పార్టీలయొక్క విషత లేపుండా అన్ని పార్టీలూ రండి మనకు న్యాయంగా ధర్మంగా రావలసిన వాటాను కేంద్రప్రభుత్వంనుంచి రాబట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మనకు ఇప్పుడు ఉన్న ఈ బడ్జెట్‌కు డబుల్ బడ్జెట్ వీవిధంగా ప్రవేశపెట్టవచ్చు అని అనుకోవద్దు. మనం చూస్తున్నాము. ఇప్పుడు ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీకూడ చాల లాసెస్‌లో నడుస్తున్నాయి. వీటిని అన్నిటినికూడా కేవలం లాభం లేకపోయినప్పటికి లాస్‌తో లేకుండా నడిపే విధంగా చేసి ఈ డబ్బులు అన్నిటికీ అయ్యపురెడ్డిగారు సూచించిట్లు ఆవిధంగా వసూలుచేసి పొదుపు కార్యక్రమాలు చేసి సబ్సిడరీ కార్యక్రమాలు కేవలం 4, 5 కార్యక్రమాలవరకే పెట్టివేసినట్లయితే మనకు ఉన్న బడ్జెట్‌కు డబుల్ బడ్జెట్‌కూడా ప్రవేశపట్టవచ్చును అని నేను ధైర్యంగా చెబుతున్నాను అధ్యక్ష. ఈనాడు మన ఆంధ్రరాష్ట్రం అన్నపూర్ణగా మారాం అనుకుంటున్నాము. కాని దురదృష్టవశాత్తు ఇప్పుడు దేశంలో దీనినికూడా ఒక పేదదేశంగాను పేర్కొంటున్నారు. వాస్తవంగా ఇది ఒక పేద దేశం అనే నేను చెబుతున్నాను. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు మన రాష్ట్రంలో వ్యవసాయరంగంలో కాస్త్వండి తరువాత ఈ ఇండస్ట్రియల్ ఉత్పత్తిలోకూడా చాల వెనుకబడి ఉన్నాము. ఈవిధంగా వెనుకబడి ఉన్నాము కాబట్టి రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి జరగాలి అంటే అన్ని రంగాలలో సక్రమంగా అభివృద్ధి జరగాలి అంటే ఏ లొకేషన్స్ సరిగా చేయవలసిన భాధ్యత ఎంతైనా మనప్రభుత్వానికిఉంది. మనరాష్ట్రంలో ఈనాడు వ్యవసాయాభివృద్ధిచూసుకొన్నట్లయితే పక్కరాష్ట్రాలతో పోల్చిచూసుకున్నట్లయితే 1968-69 నుంచి 1980-81 వరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తి 3.09 పర్సంటు అయితే మహారాష్ట్రలో 6.11 పర్సంటు పంజాబులో 5.67 పర్సంటు ఉంది. అదేవిధంగా అన్ ఎంప్లాయిడ్ యూత్ ఈనాడు రాష్ట్రంలో దాదాపు 40 నుంచి 50 లక్షల వరకు అన్ ఎంప్లాయిడ్ యూత్ అండర్ ఎంప్లాయిడు ఫెలోస్, వీరందరుకూడా ఈనాడు రాష్ట్రానికి ఒక సమస్యగా తయారైనారు.

ఎన్నో ఆశలు పెట్టుకొని మొన్న ఎలక్షన్సులో తెలుగుదేశం ప్రభుత్వానికి గణనీయముగా మద్దతుని ఇచ్చారు. కనుక వారిని గురించి ఏ ప్రోగ్రాము ఇవ్వకపోవడం చాల విచారకరమైన విషయం అని నేను మీతో మనవి చేస్తున్నాను. ఎలక్ట్రిఫికేషనుకి వచ్చినట్లయితే ఇదికూడా చాల దారుణంగా ఉంది. దారుణమైన పరిస్థితి ఉంది. ప్రక్కన ఉన్న రాష్ట్రంలో పోల్చి మనం చూసుకున్నట్లయితే ఎలక్ట్రిఫై అయిన విలేజస్ మన ఆంధ్రప్రదేశ్‌లో 77.7 పర్సంటు కేరళలో సెంట్ పెర్సంటు, మహారాష్ట్రలో 89.2 పర్సంటు, పంజాబులో సెంట్ పెర్సంటు ఎలక్ట్రిఫై అయినాయి. హర్యానాలో సెంట్ పెర్సంటు ఎలక్ట్రిఫికేషను అయినది. దీనినిబట్టి చూస్తేకూడా మన ఆంధ్రదేశం ఎంత బీదరికంగా ఉంది. దీనిని వీవిధంగా అన్ని రంగాలలో అభివృద్ధి

చేయాలి అని చాల కృతనిశ్చయంలో మరం ఉండి ఈనాడు ఎంతైనా శ్రద్ధ పెట్టి పలసిన అవసరం ఉంది. ఈ ఉన్న బడ్జెట్‌తో అయినా మనం ముందుకు సాగి పోతామా అంటే ఈ ప్రభుత్వంలో ఎడ్మినిస్ట్రేషన్ చాల నీతిపరంగా ఉండి ధర్మంగా ప్రవర్తించినప్పుడు మనం ప్రవేశపెట్టిన కోట్లి బడ్జెట్ సరిగా ఉపయోగపడి రాష్ట్రాభివృద్ధి అయ్యే అవకాశం ఉంటుంది.

కాని ఈనాడు ప్రభుత్వం చేసిన ఒక తప్పు వల్ల కొన్ని కోట్లి రూపాయల భారము ఈనాడు మన రాష్ట్రముపైన పడినది. అది ఎవరూ చేసిన తప్పు కాదు. కేవలం అది మనం చేసుకొన్న కర్మగా నేను భావిస్తున్నాను, ఇటువంటి పొరపాటు ఇకముందు చేయకుండా చూసుకుంటూ ఉంటేనే మనం సక్రమంగా ముందుపోయే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ యంత్రాంగములో ఈనాడు కేవలం మనకు కనిపిస్తున్నది పోస్టింగులు, ట్రాన్స్‌ఫర్లు తప్ప ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ మూడు అంశాలు తప్ప ప్రభుత్వ యంత్రాంగంలో ఏమీ పని జరగడం లేదు. ట్రాన్సఫర్సు విషయంలో కేవలం టీచర్ల ట్రాన్సఫర్లకి ఒక చిన్న మేళా ఉంది. ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి నచ్చని ఆఫీసర్సుని మిగతా కలెక్టర్లను కూడా ట్రాన్సఫర్లు చేయడం ఈనాడు ఈ ప్రభుత్వ చేపట్టిన మొట్టమొదటి కార్యక్రమం.

ఈనాడు మొత్తం యావత్తు ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలందరు చాలా ఉత్సాహంతో ఓట్లు వేసినారు. ఈ బడ్జెట్‌లో తెలుగుదేశం నాయకులు ఏవైతే ఫౌండేషను స్టోన్సు వేసినారో ఏ దైనా ఫ్యాక్టరీలు కానివ్వండి, పెద్ద ప్రాజెక్టులకు నదులకు వేసిన అన్నీ కూడా కావాలి అనుకున్నప్పుడు గణనీయమైన సనులు చేయవలసి ఉంటుంది. మొన్ననే ఒక చీఫ్ ఇంజనీరుని ఇంకా ఇతరులను అవినీతికి పాలుపడిన అధికారులను ఇద్దరు ష్టులను ట్టుకున్నాము అన్నారు. కాని వారి మీద ఎలాంటి చర్య తీసుకోలేదు. అట్లా చర్యతీసుకోలేని ఈ ప్రభుత్వము ఇకముందు ఏ విధంగా సక్రమంగా పోతుంది అనేది నాకు అనుమానంగా ఉంది. అదే విధంగా ఈనాడు సీత పారుదల పనులు చూసుకుంటున్నట్లయితే మనం ఎంతో శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది. పోచెంపాడు ప్రాజెక్టు, శ్రీశైలము ప్రాజెక్టు ఉన్నాయి అవి నీటి పనులు కల్గిస్తాయి. అయితప్పటికి కూడా చెయిన్ ఎండు ప్రాబ్లేమ్ అంటే మూల మూలలకు నీరు పోలేని పరిస్థితి ఈనాడు రాష్ట్రములో ఉంది. మనం ఎంతో డబ్బు ఖర్చు పెట్టాము పెద్ద పెద్ద ప్రాజెక్టుల మీద. దాదాపు 25 పర్సంటు లాండు ఈనాడు ఇంకా వేస్టుగానే ఉంది. ఈనాడు ఇంజనీర్సు రాదా అని పెట్టినారు. వారు నీరు వెళ్లేదానికి దానిమటుకు చేస్తున్నారేగాని మధ్య మధ్య బ్యారెన్సింగు రిజర్వాయర్స్ కట్టి చెయిల్ ఎండుకి కూడా చేరే సంగతి చూడాలని వారికి ఆలోచన రావటం లేదు. ఆ విధంగానే ఎనరల్ ఇరిగేషన్ డిపార్టమెంటులో ఇంజనీర్లు కేవలం వారి టాంక్సును పోచెంపాడు ప్రాజక్టును చూస్తారేగాని ఎనరల్ ఇరిగేషన్ దన్న టాంక్సు మధ్య వచ్చే

సమస్యలను పరిష్కారము చేయడానికి కూడా వారు ఆలోచన చేయడము లేదు. ఈచేపు నీటి వనరును ప్రతి గ్రామ స్థాయిలో తాలూకా స్థాయిలో మరం ఆలోచించి పెద్ద పెద్ద ప్రాజెక్టులకు పోకుండా చిన్న చిన్న ప్రాజెక్టులు గ్రామాలలో నిర్మించుకునే అవకాశాలు ఉన్నాయి. కాని ఎక్కడైనా ఒక ఎం. ఎల్. ఎ. పోయి ఇంజనీరింగ్ స్టాఫ్‌ను తీసుకుపోయి సర్వే చేసి చెబితే తప్ప వాళ్ళంతట వాళ్లు ఏ గ్రామానికైనా పోయి, ఏ టాంకు రిపేరు చేస్తే దేనికి ఎంత నీరు వస్తుంది ఎన్ని ఎకరాలు పారుతుంది అనే ఆలోచన వారిలో లేదు. వారిని వెంబడి తీసుకుపోతేనే ఆలోచన చేస్తారు. వారంతట వారికి ఆలోచన రావడం లేదు. కాబట్టి ఒక నిర్దిష్టమైన డైరెక్షను ఈ యంత్రాంగానికి ఇచ్చి ఏమైనా సోర్సెస్ ఉన్నాయా, ఏ విధంగా వున్నాయి అని ఆలోచించేట్లు చేసి ఇరిగేషన్ రంగంలో మనం అభివృద్ధి చేయాలి అని ప్రతి నెలకు ఒక మీటింగు పెట్టుకొని వారికి నిర్దిష్టమైన సూచనలు ఇస్తేనే తప్ప వారు పని చేసే విధంగా లేదు. ముఖ్యంగా డ్రింకింగ్ వాటర్ సమస్య కూడా వుంది. ఎండా కాలంలో మనం చర్చించుకున్నాము. డ్రడ్డుట గురించి మనం ఈ సమ్మర్ సీజనులో ఆలోచించుకుంటేనే తప్ప మనం దానిని పరిష్కారం చేయ లేము.

ఈనాడు చాలా గ్రామాలలో మంచినీరు లేక, వాటికి సంబంధించిన స్కీములు పూర్తికాక చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :- నేను ఒక సూచన చేస్తున్నాను. ఈ బడ్జటు చాలా ముఖ్యమైనది. కాబట్టి అత్యధిక సంఖ్యాకులకు యీ బడ్జటు చర్చలో పాల్గొనే అవకాశం కల్పించాలి. ఇపుడు టైము అయిపోవచ్చింది. కాబట్టి రెండుమూడు రోజులపాటు మధ్యాహ్న సమావేశములు కూడా పెట్టుకుంటే అందరు సభ్యులు మాట్లాడడానికి అవకాశం వస్తుందని అధ్యక్షులవారికి మనవి చేస్తున్నాను. 1-30 p.m.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- ఈనాడు డ్రింకింగు వాటర్ సమస్య గ్రామాలతో చాలా దారుణంగా ఉంది. గ్రామాలలోని స్త్రీలు నీరు చాలా దూరం నుంచి తీసుకు వస్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారితో సభ్యులందరమూ కలిసి చర్చించడం జరిగింది, కాని ఏ విధమైన పరిష్కారం జరగలేదు. స్కీములు అన్ని పైపుమీద నడుస్తున్నాయి. గ్రామాలలో వాటర్ పర్చ్ను స్కీములకు దాదాపు 70, 80 వేల రూపాయలు కావాలి. అది కేటాయించడము జరిగిరా పనులు సాగడం లేదు. దానికి కారణం ఎమీటంటే చాలామంది కాంట్రాక్టర్స్ యీ వాటర్ టాంకుకు కట్టడానికి ముందుకు వస్తున్నారు కాని వాటర్ హెడ్ టాంకులకు కట్టడానికి ముందుకు రావడంలేదు. ఈ టాంకులు కట్టలేకపోయినా గ్రామాలలో రిగ్గులు సప్లయి చేసి బోర్ వెల్స్ కూడా వేసేందుకు వీలు

కల్పించిడంలేదు. ఒక రిగ్గు సప్లయిచేసి బోర్‌వెల్ త్రవ్వినపుడు దానికి తరువాత రిపైర్స్ వస్తే బాగుచేసేందుకు మెకానిక్కులు కూడా ఉండడంలేదు. కాబట్టి గ్రామాలలో ఎపు డైనా పెర్మనెంటు సీక్కములు కావాలి. రిగ్గులు ఉండి లాభంలేదు. గ్రామాలలో వాటర్ సప్లయి కొరకు పెర్మనెంటుగా ఒక డిపార్టుమెంటును వేసి పెండింగులో ఉన్న ఓవర్ హెడ్ టాంకులను పూర్తి చేయడానికి ప్రయత్నము చేసి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని గ్రామాలలో ప్రజలకు నీరు త్రాగేందుకు అందించాలని కోరుతున్నాను. ఇకపోతే శాంతి భద్రతల సమస్య తీసుకుంటే శాంతిభద్రతల పైననే ఏ రాష్ట్రం, ఏ దేశం అభివృద్ధి అయినా ఆధారపడి ఉంటుంది. ఇపుడు పోలీసు డిపార్టుమెంటువారు కూడా యీ అశాంతి సృష్టించేవారితో చేతులు కలుపుతున్నారు. నిన్న కామారెడ్డిలో ఒక సబ్ ఇన్‌స్పెక్టరుపు ఒక టెలిగ్రాం వచ్చింది. సబ్ ఇన్‌స్పెక్టరుకు ఒక చెక్కు పంపిస్తున్నామని దానిని ఆతని దహన క్రియలకు వాడుకోమని టెలిగ్రాం యిచ్చారు. ఇటువంటి పరిస్థితులలో పోలీసులకే రక్షణనేపుడు ప్రజను వారు ఏ విధంగా రక్షించగలుగుతారు? ఇపుడు ప్రభుత్వము ముందు అనేక చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలతోనే యీ శాంతి భద్రతల సమస్యను పరిష్కారము చేయవచ్చును. ఇపుడు రాష్ట్రంలో కార్మికులు రక్షణ లేక చాలా భయపడుతున్నారు. దీనికొరకు పెర్మెనెంటుచట్టానికావాలనికోరినపుడుదానికివిస్తృంగా సాగ్లమెంటులో తెలుగుదేశం సభ్యులు వాకౌట్ చేశారు. కాబట్టి యీ ప్రభుత్వానికి దేశ శాంతిభద్రతల విషయంలో రక్షించాలనే ఆలోచన లేనట్లు అర్థం అవుతున్నది. అందువల్ల ప్రజలకు ప్రభుత్వం మీద అనుమానపడే పరిస్థితి వస్తున్నది. మనము దృఢనిశ్చయంతో ముందుకు పోతేగాని యీ శాంతి భద్రతను రక్షించలేము, రాష్ట్రంలో ఉగ్రవాద ధోరణులు తల ఎత్తకుండా చేయాలి లేకపోతే మన రాష్ట్రం కూడా పంజాబు రాష్ట్రంలాగానే తయారు అవుతుంది.

తరువాత గ్రామాలలో హాస్పటల్స్‌తో బ్లడ్‌లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్త్రీల విషయంతో గ్రామాలలో సరయిన వైద్య సదుపాయాలు, ప్రసూతి కేంద్రాలు లేక బాధలు పడుతున్నారు. ఇకపోతే రెండు రూపాయల కిలో బియ్యం పథకము మంచిదే. కాని రాష్ట్రంలో దానివల్ల అభివృద్ధి కార్యక్రమాలు రుంటుపడుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదంతో పడుతున్నది. ఈనాడు ఈ బియ్యం సప్లయి 2 రూపాయల కిలో కొరకు సబ్సిడీ కొరకు రు. 160 కోట్లు బడ్జటునుంచి ఖర్చు పెడుతున్నాము. కాని యీ 160 కోట్ల రూపాయలు ఇరిగేషన్‌మీద పెడితే ప్రాజెక్టులు కట్టవచ్చును. ఇట్లా అంటున్నానని నేను ఈ 2 రూపాయల కిలో బియ్యం పథకానికి వ్యతిరేకిని మాత్రం కాదు. ఇక హరిజనుల సంక్షేమం విషయంలో మన రాష్ట్రంలో జరిగిన కారంచేడు సంఘటన యావత్తు భారతదేశాన్ని కలచివేసింది. ఇది మన రాష్ట్రముతో జరిగిన ప్రత్యేక సంఘటన. చాలా దురదృష్టకరమైనది. ఈనాడు హరిజనులకు భూములు ఇచ్చినాము. ఇళ్ళు కట్టుకోవడానికి

స్థలాలు ఇచ్చినాము. ఈ విధంగా చాలా ఇందులో ప్రాయడం చెప్పడం జరిగింది. కాని నా నియోజకవర్గంలో 15 సంవత్సరాలనుంచి హరిజనులు ఒక చిన్న ఇళ్ళు కట్టుకోవానికి చాలా బాధలు పడుతున్నారు. ఇళ్ళు కట్టుకోకుండా గ్రామంలో భూస్వాములు హరిజనులకు ఎన్నో ఆటంకాలు కలుగ చేస్తున్నారు. ఏదయినా హరిజనులకు మేలు చేయబోతే ఆ ఆఫీసర్లను ఆ ప్రాంతంనుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. అందువల్ల హరిజనులు తమహక్కులను వినియోగించుకోలేం పోతున్నారు. ఈ విషయంలో ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఎంతయినా ఆలోచించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక మండల స్థాయికి మన యంత్రాంగాన్ని తగ్గించాం. అంతటితో సంతోషపడవలసిన అవసరంలేదు. మండల స్థాయిలోని యంత్రాంగంలోపాటు అవినీతిని కూడా మనం డిసెంట్రలైజ్ చేశాము. చాలామంది అధికారులు అవినీతికి పాల్పడి ప్రజలను బాధపెడుతున్న సంఘటనలు చాలా వస్తున్నాయి. దీనిని నివారించడానికి సత్వర మయిన చర్యలు తీసుకోవడం గురించి ప్రభుత్వము ఆలోచించాలి. ఈనాడు ప్రతి జిల్లాలోనూ హరిజనుల సమస్యల పరిష్కారానికి ఒక సెల్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే రాష్ట్రపతి ప్రభుత్వం నియమించిన కమిటీస్ జడ్జిగారు రాష్ట్రంలో జరిగిన ఒక సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఈ సజెషన్ ఇవ్వడం జరిగింది. అందువల్ల స్థానికంగా ఉత్పన్నమయ్యే హరిజనుల సమస్యలను పరిష్కరించడానికి ప్రతి జిల్లాలోనూ ఒక హరిజన సెల్‌ను ఏర్పాటుచేసి, దానికి హెడ్‌గా హరిజనుడినే నియమించి, నాన్ - అఫీషియల్ సభ్యులకు అందులో స్థానం కల్పించి, దానికి చట్టబద్ధమైన అధికారం ఇవ్వాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. రాజశేఖర్ (కంకిపాడు) : అధ్యక్షా, 1985-86 వ సంవత్సరానికిగాను ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సమర్థిస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఈ రోజునే కేంద్రంనుంచి రావలసిన వాటాం గురించిగానీ, మన పనరులుగానీ తీసుకొంటే రాష్ట్రంయొక్క డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ ఏ విధంగా జరుగుతున్నాయో చూసుకోవలసిన బాధ్యత మనపై ఉంది. ఈ రోజు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలుగానీ ఇరిగేషన్, పవర్‌కు సంబంధించిన పనులుగానే, తదితర కార్యక్రమాలనుగానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో చేస్తోంది. ఈ రోజు మన రెవెన్యూఖాతా, కేపిటల్ ఇన్‌లం రెండూ కలిపిచూస్తే రు. 3920.48 కోట్లు ఉండే ఖర్చు రు. 3815.95 కోట్లు ఉంది, ఈ విధంగా చూసుకొంటే రు. 112 48 కోట్ల లోటు బడ్జెట్ ఉండవలసిన పరిస్థితి ఉంది. గత సంవత్సరం రు. 231 కోట్ల లోటు బడ్జెట్ ఉండబట్టి మళ్ళీ ఈ రోజు రు. 119 కోట్ల లోటు బడ్జెటు ఉండవలసిన పరిస్థితి వీర్పడింది. మీకు తెలుసు, 1984-85 వ సంవత్సరములో మనకు రావలసిన పనరులు సరైన సమయంలో రానందున మన అంచనాలు

ప్రాధాన్యమార్యే పరిస్థితి ఏర్పడింది. 1984-85 సంవత్సరంలో ఎనిమిదవ ఆర్థిక సంఘం సూచించిన మేరకు ఇవ్వవలసిన నిధులను ఇవ్వకుండా ఆ డబ్బును 1985-86 వ సంవత్సరంలో ఇవ్వడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం చెప్పిన ఫలితంగా 1984 - 85 వ సంవత్సరంలో మనము వేసుకొన్న అంచనాలు తారుమారై ఆ సంవత్సరము లోటు బడ్జెట్‌లో ప్రవేశపెట్టవలసి రావడం జరిగింది. అట్లాగే ఈ సంవత్సరము కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ డ్యూటీస్, సెంట్రల్ సేల్స్ టాక్స్‌నుంచి మనకు సరయిన వాటా రావడానికి కేంద్రం నిర్ణయించలేదు. అదే విధంగా రాష్ట్రాలయొక్క వనరులు తీసుకొంటే మన రాష్ట్ర వార్షిక ప్రణాళిక 1982-83 లో రు. 546 కోట్లు ఉంటే 1985-86 వార్షిక ప్రణాళికలో దాదాపు 1044 కోట్లవరకు పెంచుకోవడం జరిగింది. ఇక మన ఖర్చుల విషయం తీసుకొంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా, వాటికి రావలసిన వాటాలను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వోద్యోగుల డి. ఏ. ను పెంచడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వము కూడా ఉద్యోగుల డి. ఏ.ను పెంచవలసి వచ్చింది. ఈ రకంగా డి.ఏ. పెంచుతూ పోవడంవల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమయ్యే పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వము తన ఉద్యోగుల డి.ఏ పెంచినప్పుడల్లా రాష్ట్ర ప్రభుత్వాలుకూడా ఆ విధంగా చేయాలంటే అందుకు కావలసిన ఆర్థిక వనరును కేంద్ర ప్రభుత్వమే సమకూర్చి పట్టయితే ప్రభుత్వము అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు ఖర్చుపెట్టవచ్చు. అదే విధంగా ప్రతి సంవత్సరం ఇచ్చే వేస్‌అండ్ మీన్స్ రు. 60 కోట్లే ఇస్తోంది. మన నెలసరి భత్యానికి సరిపోతుంది అది. ఈరోజు వేస్ అండ్ మీన్స్ రు. 60 కోట్లనుంచి రు, 160 కోట్లు ఎరకయినా పెంచితే ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకొని ప్రాజెక్టుల కార్యక్రమాలుగానీ, అభివృద్ధి కార్యక్రమాలు కానీ ఎక్కువ మోతాదులో చేపట్టడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను.

అట్లాగే కేంద్ర ప్రభుత్వము ఇచ్చే మార్కెటు బారోయింగ్ 1951 లో 80 శాతం వుంటే ఈ రోజున 20 శాతంకూడా రాని పరిస్థితిని కేంద్రము కల్పించింది. కేంద్రము రాష్ట్రానికి రావలసిన వాటాను సక్రమంగా ఇచ్చివుంటే లోటు బడ్జెట్ లేకుండా ప్రాజెక్టుల నిర్మాణపు పనులుగానీ, తదితర అభివృద్ధి కార్యక్రమాలుగానీ సక్రమంగా చేపట్టేవాళ్ళం. అప్పుడు మన రాష్ట్రాన్ని దేశంలోనే మొట్టమొదట స్థానములో నిలపడానికి అవకాశం ఉంటుంది.

మనం ప్రయోగచేసుకొనవలసిన వనరులను వీ విధంగానైనా ప్రయోగ చేసుకొనిఒకవైపు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలనూ, మరొకవైపు ప్రాజెక్టులనిర్మాణాన్నిచేపట్టవలసివుంది అంతేకాక పబ్లిక్ అండర్‌టేకింగ్ కార్పొరేషన్స్‌ను నడపవలసిన అవసరం ఉంది. ఒక విధంగా చూస్తే ఈనాడు పబ్లిక్ రంగ సంస్థలన్నీ నష్టాలతో నడుస్తున్నాయి. వాటిని సరైన పద్ధతిలో నడిపించవలసిందిగా కూడా నేను కోరుతున్నాను. ఇక సాంఘిక సంక్షేమ

కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వముకి కచ్చార ఖర్చు పెరుగుతున్నది ఎంతో గత ప్రభుత్వాలు ఎంత ఖర్చు పెట్టాయో చూస్తే గత ప్రభుత్వాలు తెలుగుదేశం ప్రభుత్వము ఖర్చుపెట్టనంతగా పెట్టలేదు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు 1982-83 లో ఆనాటి ప్రభుత్వం రు, 142.30 కోట్లు ఖర్చుపెడితే ఈ వేళ 1985-86 ప సంవత్సరములో రు. 507,97 కోట్లు మనం ఖర్చు పెట్టగలుగుతున్నాం.

తమకు తెలుసు, ఈవేళ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంకోసం రు. 165 కోట్లు ఖర్చుపెట్టి ఒక కోటి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాము. ఇదేమో కొంతమందికి జనాకర్షణ పథకంగా అనిపించవచ్చు కాని రెండురూపాయలకే ఇవ్వడం వలన ప్రజానికానికి ఉడతాదక్తిగా ఎంతో కొంత మేలు చేయాలనే ఉద్దేశముతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అంతే కాదు, ఈ రోజున వ్యవసాయ కూలీలకూ, విధోలకూ పెన్షన్ ఇస్తున్నాము. కొన్ని గ్రామాలలో పబ్లిక్ లావెట్రీస్ కట్టించడము జరుగుతోంది. నిస్సహాయ మొన్న కొంత సబ్సిడీ ఇచ్చి పిల్లలకు ఉచితంగా పాలు సరఫరాచేసే కార్యక్రమము చేపట్టడం ఒకటిగింది. ఇవేకాక గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సహాయము ఇప్పించడంకూడా జరుగుతోంది. ఇవన్నీ చూస్తే ఈ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ, అమలుజరగని సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రములో అమలుజరపబడుతున్నాయి. ఏ రాష్ట్రంలోనూ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అమలుచేయడము జరగలేదు. పొరుగున వున్న కర్ణాటక రాష్ట్రములో ఈ పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వము ఇక్కడ ఈ పథకం అమరుజరుగుతున్న తీరును పరికిశీలిస్తోంది. ఎద్రప్రభుత్వము గాసి, ఏ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టలేకపోతున్నాయి. ఈ రకంగా చూస్తే మన రాష్ట్రములో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు ఎక్కువగా తీసుకోవడం జరుగుతోంది. అట్లాగే విద్యుచ్ఛక్తి విషయం తీసుకొంటే ఈ వార్షిక ప్రణాళికలో అందుకు రు. 180 కోట్లు ఖర్చు పెడుతున్నాము.

ఈ రోజు డిస్ట్రిబ్యూషన్ తీసుకుంటే, నేను కొన్ని సూచనలు గవర్నమెంటుకు చేయదలచుకున్నాను. పగలే చాలా వున్నా డిస్ట్రిబ్యూషన్ సరిగాలేదు. వర్షాలు తక్కువ అయినా - ట్రాన్స్‌ఫారమ్స్ వుంటే, ఫీడర్లు వుండవు లేకపోతే రెండూ వుంటే వర్షం లేక పోవడము జరుగుతుంది. ఈ లోపాలను సరిదిద్ది సక్రమంగా ఎలక్ట్రిఫికేషన్ జరగాలని గౌరవ మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. ఇరిగేషన్ - దాదాపు 289 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. ఆ ప్రాజెక్టులు చాలా లాంగ్ టైం తీసుకుంటాయి. అలా కాకుండా మైనర్ ఇరిగేషన్‌లో డ్రాట్ ప్రాన్ ఏరియాలో వాటర్ ట్యాంకులు అక్కడ వున్నటువంటి సౌకర్యాలు మైనరు ఇరిగేషన్‌ద్వారా కేటాయించి బాగా చేస్తే మంచిదనే వుద్దేశం వుంది.

అదే విధముగా విముక్తి ప్రోగ్రాముద్వారా గ్రామాలలో లావెుర్స్ యిస్తున్నామని మనం వీనెున్ను చేయడం జరిగింది. ఎక్కడో టౌన్‌లో కాకుండా విముక్తి ప్రోగ్రాము పల్లెల్లో ఇంతవరకూ ఎక్కడ కూడా సరియయిన కార్యక్రమం ద్వారా తీసుకోలేదు. మీరు దాంట్లో కొంచెం శ్రద్ధ చూపించి గ్రామాల్లో అక్కడ వున్నటువంటి యీ పారిశుద్ధ్య కార్యక్రమానికి కేటాయించి వారికి లొందరగా ఏర్పాటు చేయవలసిన బాధ్యత వుంది. ప్రభుత్వము కొంచెం దానికి ఎక్కువ కేటాయిస్తే బాగుటుంది. మనం రణరోజు అట్టడుగు పేద ప్రజానీకం కొరకు పక్కా గృహాలు కట్టిస్తున్నాము. ఆ పక్కా గృహాలు, ఇల్లు రు. 6 వేలు కేటాయిస్తున్నాం. 6 వేలు కేటాయిస్తే అవి సగము వరకు పూర్తి అయి దాదాపు నివశించలేని పరిస్థితి వుంది. ఎందుకంటే, గతంలో గాని ప్రభుత్వం ఇల్లు ప్రోగ్రామును 4 వేల రూపాయలు చేస్తే అక్కడ ఇల్లు లేకుండా వుంది. కాని యీ రోజు పక్కా గృహాలు 6 వేలు పెట్టి కట్టిస్తే సగము వరకు పూర్తయి తలుపులు, కిటికీలు లేని నిర్మాణము జరుగుతున్నది. 6 వేలకు 7 వేలుగా, 7 వేలను 8 వేలుగా ఎక్కువగా పెంచవలసిన బాధ్యత వుంది. కాబట్టి, తప్పకుండా చేస్తారని ఉద్దేశం వుంది. మరి, గ్రామాధికారులను రద్దు చేశాము. ముండలాలు పెడుతున్నాము. మండలాల ద్వారా ప్రజలు ప్రభుత్వానికి దగ్గరగా తీసుకురావాలనే పరిస్థితి ఏర్పడుతుంది. అదే విధంగా అక్కడ వున్నటువంటి ఆఫీసర్స్ సరిగా పనిచేసే విధంగా ప్రజలకు సరియయిన సహాధారం చెప్పే విధంగా ఏర్పాటు చేస్తారు. ఎడ్యుకేషన్‌మీద దాదాపుగా మన ప్రభుత్వము వచ్చిన తరువాత రెండు సంవత్సరాలలో 180 కాలేజీలు ప్రారంభించడం జరిగింది. మొన్న సభ్యులు మాట్లాడుతూ యీ ప్రభుత్వము వచ్చిన తరువాత యీ ప్రభుత్వం కాలేజీలమీద సరియయిన శ్రద్ధ తీసుకోలేదని అన్నారు.

యీ ప్రభుత్వం వచ్చిన తరువాత 132 కాలేజీలు ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగా మనయొక్క డెవలప్‌మెంటు ఏక్టివిటీస్‌లో చేయడం జరిగింది. ఇంతే కాకుండా ఎడ్యుకేషనల్‌గా మనం గ్రామాలలో వున్నటువంటి సమితి స్కూల్సులో సరియైన టీచర్సుని వేసి- ఎవరో కొంతమంది డబ్బులు వున్నవారు కాన్వెంట్‌లో ప్రహ్మాండమైన పదువు చెప్పించుకుంటున్నారు కాని మన యొక్క గవర్నమెంటు వరకున్న సమితి స్కూల్సులో ఏ విధమైన డెవలప్‌మెంటు లేకపోవడం- ఆ డెవలప్‌మెంటు మరి మంత్రి గారు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి సరిగా అక్కడ స్కూల్సు (గ్రామాలలో) సీటింగు లేకుండా పిల్లలు పాడై పోయే పరిస్థితి వుంది. దానిపై సరియైన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ యీ బడ్జెట్‌లో కొన్ని సూచనలు చేస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :- ఆధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఏదో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక విస్తూత్నమైన లేక ఒక

విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ప్రజలు ఏ విధంగా ఆశించారో నేను కూడా అదే విధంగా ఆశించాను. ఈ ప్రభుత్వం తెస్తుందని బడ్జెటు ప్రజలకు చాలా కార్యక్రమాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మీరు యిచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా వుంటుందనే ఆశ ప్రజలలో ఎలా వుందో, ప్రతిపక్షాల మా పార్టీకి కూడా అటువంటి ఆశలు రేకెత్తించింది. కాని ఈ బడ్జెటు తయారు చేసిన తీరు గమనించినట్లయితే గత ప్రభుత్వంలో ఏ విధంగా యీ బడ్జెటును ఆఫీసర్లు తయారు చేశారో దాన్ని వాలు తెలియకుండా కేవలం అచరణకు దూరంగా, యిచ్చిన హామీలకు విరుద్ధంగా ఉండి, యీనాడు బడ్జెటు సెషన్ జరుగుతున్నది? ఏ విధంగానను గత ప్రభుత్వానికి విరుద్ధంగా ఏమీ లేదు. మీరు యిచ్చిన హామీలకు యీరోజు ఇంత ప్రాముఖ్యమైన బడ్జెటు సమావేశాలకు 40 రోజులు కేటాయించారు. సరిగా మీరు సమయం యివ్వకుండా, ముఖ్యంగా ప్రజలకు ఏమి చేస్తున్నది ప్రతిపక్షము చెప్పనియ్యకుండా దాచుదామని అర్థవున్న యిబ్బందులుగాని, ఆంక్షలుగాని యీ వేదిక మీద విసిపించే అవకాశం లేదు. కాని బడ్జెటును కేటాయించిన సమయం చూసినా, సభ్యులకు యిచ్చే అవకాశం చూసినా, గత ప్రభుత్వాల కన్నా మీరు ఏమీ తీసిపోలేదు. అంతకన్నా కూడా తీసిపోయేట్లుగా కనిపిస్తున్నది.

[శ్రీ పి. మహేంద్రనాథ్‌గారు డోర్నా చేసుకుంటూ, ప్రభుత్వం సమయము కోటాయించడం జరగదు అన్నారు]

ప్రభుత్వం కాదండి, స్పీకరు- ప్రభుత్వం వైపునుంచి 100 రోజులు పెట్టండి. బడ్జెటు సమావేశకాలాన్ని పొడిగించండి, సభ్యులకు అవకాశం యివ్వండి. నిజం మాట్లాడటానికి-పోతే, యీ బడ్జెటు పూర్తిగా వాస్తవాలకు తెలుగుదేశం ప్రభుత్వం ఎలక్షన్‌లో యిచ్చిన వాగ్దానాలకు దగ్గరగా లేదని మనవి చేస్తున్నాను.

ఎందుచేతంటే, ముఖ్యంగా మీరు యిచ్చిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అవసరాలకు, బలహీనవర్గాలకొరకు లేకుండే, స్త్రీలకొరకు, వితంతువుల కొరకు, ఈరోజు ప్రవేశపెట్టిన వితంతువుల పెన్షన్ పథకం మొన్ననే చూశాం. ఎంతమంది అర్హులైన వితంతువులు వున్నారు? అంచలవారీగా మనం వుంటామో లేదో - అదేవిధంగా రెండు రూపాయంకు కిలో బియ్యం దాన్నిమాత్రం యింకా సక్రమంగా, సమర్థవంతంగా పని చేయవలసి వుంటుంది. యింకా అనేకమందికి యీ రెండు రూపాయంకు కిలో బియ్యం సామాన్య పేద ప్రజలకు దొరకడంలేదు. దాన్ని పటిష్టంగా యీ పంపిణీ వ్యవస్థను ప్రజలదగ్గరకు తీసుకుని పోవాలి. చేరువుగా తీసుకెళ్ళాలి.

ఆ పంపిణీ విధానంలో మీరు యిస్తున్న సౌకర్యాలు - గోధుమ, కిరోసిన్ ఇతర వస్తువులు కాకుండా కేంద్రాలద్వారా ప్రజలకు ప్రతి వస్తువు లభించేలా చూడాలి. మేము

సహకరించడానికి అవకాశం వుంది. అరోజు అవినీతిలేని, స్వచ్ఛమైన పరిపాలన అందిస్తామని వాగ్దానం చేశారు. కాని యీరోజు వాస్తవంలో చూస్తే రాజకీయంగా కొంత అవినీతి తగ్గింది వీమో కాని యీరోజు అప్పుడప్పుడు అక్కడక్కడ చెప్పుతున్న మాట - కేంద్రీకృతమైంది. వీ ఒక్కరిద్దరి చేతిలో యీ అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రతి నోటా, అందరి నోటా వినిపిస్తున్న మాట. కాని యీ ప్రభుత్వంలో ఎవరో కాదు, మామూలుగా వీ రాజకీయ నాయకుల కొడుకులో, ఇతరులు పుండడం సర్వసాధారణమైంది. ఇది దేశం, రాష్ట్రాలలో జరుగుతుంది. కాని, నేను ఎవరిని ప్రత్యేకించి చెప్పకుండా, అటువంటి అవినీతి కేంద్రీకృతమైందంటే మీరు ముఖ్యంగా చీఫ్ మినిష్టరుగారు దీన్ని శ్రద్ధగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఇక అధికారుల అవినీతి విస్తారం. విశృంఖలంగా ఎక్కడపడితే అక్కడ కాని, వీ విషయంలోకూడా గత ప్రభుత్వాలకన్నా దాదాపు 10 20 రెట్లు 100 రెట్లు పెరిగింది. మీరు సరియైన చర్య, కఠిన చర్యలు తీసుకోకపోతే, లోకాయుక్తగాని, ఇంకా విజిలెన్సు లాంటిది చేయకపోతే యీరోజు ప్రజలు అవినీతికి బాగా అలవాటుగా, దిగ్భాగుల బాధకు తట్టుకోలేకుండా వున్నారు. దాన్ని ప్రభుత్వం పూర్తిగా అదుపు చేయవలసిన అవసరం వుంది. ఇక యీరోజు పోలీసు వ్యవస్థగురించి మనం ఒకసారి పర్యవలోకించి, గమనించి నట్లయితే రక్షించవలసిన బాధ్యత పోలీసులపై వుంది. మనం అసెంబ్లీలో ఎం ఎల్. ఎ. గాని అపోజిషన్ గాని, ప్రజలపైన రౌడీయిజం-రౌడీలపైన తీసుకున్న చర్యలు అన్నీ ప్రజాస్వామ్యంపై చేస్తే, పోలీసు లాకప్‌లో ఎంతమంది మరణించారో, ఎంతమంది మానభంగాలు చేశారో? పోలీసులు మా అదుపులో వుందని మీరు అనుమతిస్తున్నారు. ఈరోజు, రేపో అయినా సరే ప్రజా కార్యక్రమాలకు అడ్డుతగిలే ప్రమాదం వుంది.

2-00 p.m. అందుచ్చల్ల పోలీసులను అదుపులోపెట్టి శిష్టరక్షణ చేయాలి. దుర్మార్గులను, రౌడీయిజంను అణచడానికి పోలీసులు పనిచేయాలే తప్ప సరియగు ప్రజాహిత కార్యక్రమాల్లో జోక్యం పెట్టుకొని ఎం. ఎల్. వీ. లను బాధించడం మంచి సాంప్రదాయం కాదు. ఈమధ్య తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో ఎక్కడ చూసినా సక్సలైట్స్, ముఖ్యంగా రాడికల్స్, తీవ్రవాదులు చాలా తీవ్రంగా వున్నారు. ఈరోజే హైదరాబాద్‌లో ఒక యస్. ఐ. ని కాల్చి చంపినట్లు చదివాము. ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనేకాదు, భారతదేశంలోనే ఉగ్రవాదులు ఎక్కువ అయ్యారు. అందుచ్చల్ల పోలీస్ వ్యవస్థను పటిష్టంచేసి ప్రజల ప్రాణ, మాన రక్షణ చేయవలసిన అవసరం వుంది. ఎన్ని వెల్‌ఫేర్ మేజర్స్ తీసుకున్నప్పటికీ, యిటువంటి కార్యక్రమాల్లో కూడా పోలీసులయొక్క బాధ్యతలను పెంచాలి. దానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. దేశానికి రైతాంగం వెన్నెముక అని మన ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు.

మనది వ్యాపసాయిక రాష్ట్రం. మనం ఖర్చుచేస్తున్న పద్దులను గమనిస్తే వ్యవసాయానికి కేటాయింపు సరిగా లేదని అనిపిస్తుంది. ముఖ్యంగా గ్రామాలలో వ్యవసాయానికి కావలసిన నీరు అందడంలేదు. వారు పండించే ధాన్యానికి గిట్టుబాటు ధర యివ్వడంలేదు. వారికి కావలసిన యితర సామాగ్రిని సరసమైన ధరలకు అందించే పరిస్థితి లేదు. అందువల్ల గిట్టుబాటు ధరను గురించి కేంద్రప్రభుత్వంమీద ఒత్తిడితేవలసి వుంది. ఆ విషయంలో గతంలో కూడా కాంగ్రెస్‌పార్టీ మద్దతునుప్రకటించింది. కేంద్రంతో పోరాడి ధరలను కంట్రోల్ చేయడమే కాకుండా, ఆ విషయంలో రైతులను కూడా భాగస్వాములను చేయాలి. లేని ఎడల వరి, ప్రత్తి అంచే ఏమిటో కూడా తెలియని అధికారులు, రాజకీయవేత్తలు కారణంగా ఇది సమస్యగానే మిగిలిపోతుంది.

ముఖ్యంగా నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. ప్రస్తుతం వ్యవసాయికంగా వున్న నీటి వనరులను సమీక్షించుకొని, మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్‌లను దృష్టిలో వుంచుకొని, కేటాయింపులు చేయాలి. ప్రస్తుతం వీటికి కేటాయిస్తున్న పద్ధ స్వల్పం. ఈ నాలుగు సంవత్సరాలుగా అంటే, ఆరు, ఏడు ప్రణాళికలను గమనిస్తే యీ విషయం తెలుస్తుంది. ఒకవైపున ధరలు పెరుగుతున్నాయి. మీరు యిచ్చిన అంచనాలవల్ల దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలు వుంటే తప్ప మీరు అనుకున్న ప్రకారం ఈ ప్రణాళికా కాలంలో మేజర్, మైనర్ యిరిగేషన్ పనులు మీరు చేయలేరు. ఈనాడు మీరు రూ. 280 - 300 కోట్లు మేజర్, మీడియం యిరిగేషన్‌లకు యిచ్చారు. ఇంకా ఐదు, ఆరు సంవత్సరాలలో ధరలు బాగా పెరిగిపోతాయి. రైతాంగానికి నీరు యివ్వలేని పరిస్థితిలో ప్రాజెక్టులు వెనుకబడిపోతున్నాయి.

అందువల్ల బడ్జెట్ డిఫాజనితంగా వుండరాదు. ప్రజలు యిదంతా చదువుకున్నారు. నిజంగా మనం ప్రజలకు ఇంతకంటే చేయగలిగింది ఏముంది అనే విధంగా అరచేతిలో స్వర్గంలాగా యిది వుంది. బడ్జెట్ కేటాయింపుల విషయములో ఒకసారి జిల్లాలకు వెళ్ళి, అక్కడి ఎం.ఎల్.ఏలు పడే బాధలను గమనిస్తే కనీసం వారు నోరు కూడా విప్పలేని పరిస్థితులలో వున్నట్లు తెలుస్తుంది. అందువల్ల ఉత్పాదకతను పెంచేటటువంటి మేజర్, మీడియం ఇరిగేషన్ మరియు ఎలక్ట్రిసిటీకి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వండి. కాని వీటికి కావలసిన నిధులు మనం కేటాయించడం లేదు. గతంలో ప్రభుత్వాలు ప్రాజెక్టులు కట్ట కుండా నిధులను రెండు రూపాయలకు కిలో బియ్యం వంటి చిన్న చిన్న సంక్షేమ పథకాలకు ఉపయోగించి వుంటే ఈనాడు పరిస్థితి వేరే విధంగా వుండేది. అందువల్ల ఉత్పాదక కార్యక్రమాలలో ముందుకుపోతూ, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టాలి.

విద్యుచ్ఛక్తి కూడా చాలా ముఖ్యమైన విషయం. ఇతర రాష్ట్రాలలో పోల్చి

నప్పుడు మనం ప్రతి గ్రామానికి ఎలక్ట్రిసిటీ ఇవ్వలేని పరిస్థితిలో, రైతులకు పంప్‌సెట్లకు కరెంట్ ఇవ్వలేని పరిస్థితిలో వున్నాము. గత సంవత్సరము కంటే ఈ సంవత్సరం రైతులకు ఇచ్చిన పంప్‌సెట్సు చాలా తక్కువ. రైతుల పంప్‌సెట్సు, ట్రాన్స్‌ఫార్మర్సు కాలిపోతే వెంటనే చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో వున్నాము. ఓల్టేజి ఎక్కువ తక్కువల వల్ల మోటర్‌లు కాలిపోతున్నాయి. ఎలక్ట్రిసిటీ విషయంలో, యితర ఉత్పాదక రంగాల విషయంలో ఎక్కువ ప్రాధాన్యత యివ్వవలసిందిగా కోరుతున్నాను.

త్రాగు నీటి విషయం తీసుకుంటే ఇది చాలా ఆందోళనకరమైన పరిస్థితిలో వుంది. రాబోయే కాలంలో మంచినీటి సమస్య గ్రామప్రాంతాలలోనే కాకుండా, పట్టణ ప్రాంతాలలో కూడా వూహించలేనంతగా పెరిగిపోయే అవకాశం వుంది. కరువు కాటకాలను ఎదుర్కొనే పరిస్థితి వుంది. దీర్ఘకాలిక ప్రణాళికలను, ఏ జిల్లాకు సంబంధించి ఆ జిల్లాకు, అంతేకాకుండా ప్రతి గ్రామానికి నీరు బ్లూప్రింట్ తయారు చేయాలి. కనీసం రోజుకు రెండు గంటలు అయినా పుష్కలంగా త్రాగు నీరు యివ్వలేని పరిస్థితిలో మనం రాబోయే కాలంలో వుండబోతున్నాము. ఒక నెల రోజులు ముందుగా ఈ సమావేశాలను మీరు ఏర్పాటు చేసి వుంటే అక్కడి ప్రజల ఆక్రందనలను మీరు విని వుండేవారు. ఈనాడు అటువంటి అవకాశం లేదు. ఎందుకంటే వర్షాల కారణంగా త్రాగునీరు లభిస్తోంది. మునిసిపాలిటీలకు మీరు పద్దులు కేటాయించకుండా పట్టణాభివృద్ధిని మీరు కుంటుపడుస్తున్నారు. ప్రతి దానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తోంది. ప్రతి దానికి మొండి చెయ్యి చూపిస్తోంది. మునిసిపాలిటీలకు తగిన వనరులు యిస్తారా ? హైదరాబాద్, లేదా యితర మునిసిపల్ ఏరియాలలో వున్న టౌన్‌షిప్ డెవలప్‌మెంటును ప్రణాళికాబద్ధంగా చేస్తున్నారా ? గ్రామాల నుంచి ప్రజలు విపరీతంగా పట్టణాలకు వలసకు తెరువు గురించి తరలి వస్తున్నారు, ఇది చాలా తీవ్రమైన సమస్య.

ఇంకో టౌన్‌షిప్‌ను డెవలప్ చేసి అవసరాలకు తగినట్లు నీరు, తదితర సౌకర్యాలు అందించడానికి కావలసిన డబ్బు లేదు. అందుకల్ల మీరు మునిసిపాలిటీలకు కూడా తగిన వనరులను కేటాయించాలి. వారికి వున్న వనరులతోనే పట్టణాలు అభివృద్ధి చెందాలంటే సాధ్యం కాదు. ఉదాహరణకు 1955 ప్రాంతములో 50 వేల మంది జనాభాకు వీధివసతి అదే విధంగా నీటి వనరులు కల్పిస్తే, ప్రస్తుతం జనాభా మూడు లక్షలకు పెరిగిపోయింది. పెన్న పక్కనే వున్నప్పటికి నెల్లూరు వాసులు ఎండా కాలంలో త్రాగునీటికి కటకటలాడుతున్నారు. వారి బాధలను గతంలో ముఖ్యమంత్రిగారికి స్వయంగా చెప్పడం జరిగింది. ఈ సమస్యను ఎదుర్కొడానికి దీర్ఘకాలిక ప్రణాళిక, అవసరమైన డబ్బు కేటాయించ బడాలి. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, తెలుగుగంగ మొదలయినవాటి ఆధారంగా నీటి వసతి కల్పించకపోతే రామన్న రోజుల్లో ప్రజలు త్రాగు నీటికి కూడా యిబ్బందుల పాలు అవుతారు.

ఉంటుగరాల ప్రజల నీటి సమస్యల తీరును సభ్యుల ద్వారా విని వున్నారు. వారి ఆందోళనను గమనించారు. ముఖ్యంగా గ్రామాలలో నీటి ఎద్దడి తీవ్రంగా వుంది. ఆంతే కాదు టౌన్స్ డెవలప్ కావడానికి కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్, డెవలప్ చేయవలసి వుంది. నెల్లూరు టౌన్‌కు బైపాస్ రోడ్డు పెన్న మీదుగా వేయవలసింది గా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా అడగడం జరిగింది. నెల్లూరు పట్టణం చాలా విస్తీర్ణంగా పెరిగి పోతున్నది. ట్రాఫిక్ పూరి చుట్టుగా పోతోంది. చాలా ప్రమాదాలు, చావులు సంభవిస్తున్నాయి, అందుకల్ల పెన్న మీదుగా బైపాస్ రోడ్డు నిర్మించడానికిగాను కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలి. ముందు దాన్ని నేషనల్ హైవేగా గుర్తించేటట్లు, కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సూచనలు పంపితే తప్ప అది జరగదు. ఈ విషయం దృష్టిలో వుంచుకోవాలి.

ముఖ్యముగా ఈరోజు పేద ప్రజలకు మనము ఇస్తున్న సౌకర్యాలు హర్షనీయమే. కాని ఈరోజు మీరు వికేంద్రీకరణ అని చెప్పి ఊరూరా సారా అంగడుల పాటలు పెట్టి ప్రజల దగ్గరకు తీసుకుపోతున్నాము అంటే, మీరు చెపుతున్న స్వచ్ఛమైన పాలనను ప్రజల దగ్గరకు తీసుపోయే బదులు ఈరోజు సారా అంగడులు ఊరూరా పెట్టి గ్రామాలను కక్షలకు నిలయాలుగా, ఒక కేంద్రముగా తయారు చేసి పేద వాడు త్రాగే దానిని విస్తృత పరుస్తున్నారు. ప్రొహిబిషన్ గురించి ఎందుకు ఆలోచించకూడదు ? గత ప్రభుత్వము మాదిరిగానే వారి పంథాలోనే పోవాలని అనుకోవడం ఎందుకు, మీకు వేరే ఆలోచన లేదా ? పేదవారి నోరు కొట్టి వారి ఆరోగ్యాన్ని చెడగొట్టే ఈ కార్యక్రమాలను నిర్వహించేదానికి వినూత్నంగా కాంగ్రెసు ప్రభుత్వానికి భిన్నంగా మీరు ఎందుకు జరపకూడదు. అటువంటి చర్యలను అరికట్టేది కాకుండా ఊరూరా సారా అంగడులు పెట్టి గ్రామ కక్షలకు గ్రామాలను నిలయాలుగా చేస్తున్నారు. దీనికి ప్రొహిబిషన్ పెట్టి ఎందుకు కంట్రోలు చేయరని చెప్పి నేను మనవి చేస్తున్నాను. విద్య విషయంలో ఇందాక సభ్యుల ఆందోళనను కూడా గమనించారు. ప్రాథమిక పాఠశాలలు మొదలుకొని డిగ్రీ కళాశాలలు ఎమ్.బి.బి.యస్. వరకు ఈరోజు ప్రజల అవసరాలకు తగినట్లుగా స్కూల్స్ లేవు. ప్రాథమిక విద్యకు ఎంత మంది ఆర్హులు అలాగే మన అవసరాలకు తగినట్లుగా స్కూల్స్ ఉన్నాయా అనే డేటాను ఎందుకు తీసుకోకూడదు. దీనికి తగినట్లుగా ఈరోజు పైరవేటు మేనేజ్‌మెంట్స్‌ను ఒక వైపున ఖండిస్తున్నారు. మీకు కావలసిన కాలేజ్ సర్వీస్ కమీషన్ ఇప్పుడు పెట్టారు. కేవలం కాలేజీ పెత్తనం మాత్రం మీరు తీసుకోవడం లేదు. మీకు కావలసిన లెక్చరర్స్, స్టాండర్డ్స్ పెంచాలనే ఒక ఉద్దేశము కనిపించిందే కాని అక్కడ ఉన్న కాలేజీ ఏర్పడేదానికి ఫిలాంత్రఫిస్ట్స్ 5 ఏళ్ళు కష్టపడి దానిని పైకి తీసుకురావాలి. 5 ఏళ్ళ గుర్తింపు అయిన తరువాత కనీస కార్యక్రమమైన లెక్చరర్స్‌కి డబ్బు మాత్రం ఇస్తున్నారు. ఈ విధంగా లెక్చరర్స్‌ని సెలక్ట్ చేసే ఈ ఒక్కదాని పర్లి చిద్యా ప్రమా

ఖాలను పెంచగలరా ? ఈరోజు ప్రైవేటు మేనేజ్‌మెంట్‌తో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు కోకొల్లలు. అవి మీ దృష్టికి వస్తున్నాయా ? అందుల్ల వాటిని అన్నిటిని ప్రభుత్వ పరంగా మీరు ముందుకు పచ్చి ఎందుకు తీసుకోకూడదు ? ప్రజల అవసరాలకు తగినట్లు విద్యా ప్రమాణాలు పెంచే దానికి ఇది ఒక్కటే మార్గమా ? లెక్చరర్స్ ప్రైవేట్‌గా ట్యూషన్స్ ఇవ్వకూడదని ముఖ్యమంత్రిగారు రాగానే చెప్పారు. కాని ఏమైనా అమలుపర్చారా ? ఎందుల్ల ? ఈరోజు లెక్చరర్స్ కాలేజీలో చదువు చెపుతున్నారా? వారు విచ్చలవిడిగా ఉన్నారు. దానిని అరికట్టలేనప్పుడు ఇటువంటి కార్యక్రమాలను ప్రజలకు ఎందుకు చూపిస్తున్నాము అంటే ఓట్లు తీసుకునే దానికి, కేవలము మనము ప్రజలను ఒకసారి వంచించగలము కాని ఎల్లకాలం ఎవరూ వంచించలేరు.

ఆ విధంగా ఈనాడు విద్యాప్రమాణాలు చాలా తగ్గిపోయి అన్నిచోట్ల అవినీతి పెరిగిపోయింది. వైద్యం చూస్తే మీరు ఖర్చుపెడుతున్న డబ్బు గ్రామప్రాంతాల్లో కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులులేవు, డాక్టర్స్ లేని మాట వాస్తవం. ఈ రోజు మండల పరిధిలో ఒక హాస్పిటల్ పెడతాము అనవచ్చు కాని హాస్పిటల్స్ పెట్టడానికి మండలే పరిధికాదు. మనకువున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాంలో ఎంతమంది డాక్టర్స్ ఉన్నారు. వారు ఆక్కడవున్న ప్రజలకు ఎలా సహాయ పడుతున్నారు అంటే ఆది ప్రతి ఒక్క శాసనసభ్యునికి తెలుసు. అందువల్ల ఆక్కడవున్నవారు ఇందుకు టౌన్స్‌లోకి వస్తున్నారు. టౌన్స్‌లో హాస్పిటల్స్ చూసినట్లయితే అవి చాలా అధ్వాన్నముగా ఉన్నాయి. ఈరోజు డబ్బు ఇస్తే కాని పేదవారికి అడ్మిషన్‌లేదు, వారికి న్యాయం జరగడంలేదు. నేను ఒకటి మనవి చేస్తున్నాను. నెల్లూరులో హాస్పిటల్ ఉంది. దాని ప్రక్కనే ప్రజా వైద్యశాల అని కమ్యూనిస్టు పార్టీవారి తరపున ఒక హాస్పిటల్ ఉంది. అక్కడా ఇక్కడా డాక్టర్స్‌కి వారు చూపిస్తున్న నైపుణ్యానికి ఎంతో తేడా ఉంది. మనకు ఇది ఒక్కటే నిదర్శనం చాలు. అందుల్ల మనము ఎఫిషియంట్ డాక్టర్స్‌ని ప్రొవైడ్ చేయాలి. మీరు డాక్టర్స్ ప్రైవేట్ ప్రాక్టీస్ నిషేధించారు. మరి ఏమి చేశారు. దానికి ఏమైనా అవరోధం జరిగిందా ? ఈ విధంగా పేదలకు ముఖ్యమైనటువంటివి ఏమి లేకుండా ఏదో రెండు రూపాయలకు కేజి బియ్యం, వితంతువులకు పెన్సన్స్ ఇటువంటివి అదికూడా రెండువేల మంది వితంతువుంకు అని వీటిని ప్రభుత్వం నడిపి ప్రజలను మోసంచేసే దానికి వీలు లేదు. ఇది పెర్మనెంట్‌గా జరగదని ఈ అక్రమాలు అన్నిటిని సరయిన టైములో సరి చేయనట్లయితే గత ప్రభుత్వానికి పట్టినగతే పడుతుంది. ఈ రోజు అవినీతి గురించి చాలా మాట్లాడుతున్నారు. కాని ఈరోజు అవినీతి విచ్చలవిడిగా ఒక సంస్థకు లేకుండా ఒక వ్యక్తికే ధారాదత్తమైన పరిస్థితులు ఉన్నాయి. ఈరోజు మండల స్థాయిలో ప్రజల దగ్గరకు, వారికి చేరువగా ప్రభుత్వాన్ని తీసుకపోయే సంస్థ. నిజముగా హర్షించదగినది. దీనికి చాలా డబ్బు ఆవసరం. ఒక మాట్లు తీసుకు వస్తున్నప్పుడు దీనిని మనము హర్షించవలసినదే.

కాని ఈరోజు గ్రామీణ ప్రజలకు సెంట్రల్ గవర్నమెంటు ఎన్. ఆర్. ఇ. పి. క్రింద ఇతరమయినవాటి క్రింద ఇస్తున్న నిధులు గ్రామీణ ప్రజలఉత్పాదక శక్తిని పెంచే దానికి ఇచ్చే నిధులను ఈ రోజు కేవలం మండలాల ఆఫీసులు కట్టే దానికి దుర్వినియోగ పరుస్తున్నప్పుడు మనము ఇస్తున్న రాష్ట్రప్రభుత్వాలు చేపడానికి అంచడం లేదు. ఇది చాలా ఆక్షేపణీయమయిన విషయముగా చెపుతూ ఈస్సు దృష్టిలో ఉంచుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. ఆర్. పుష్పరాజు : అధ్యక్షా, అర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెటును నేను హృదయ పూర్వకంగా సమర్థిస్తున్నాను ఈ బడ్జెట్ తెలుగుదేశం ప్రజల ఆశయాలు, ఆకలను అనుగుణంగా ఉన్నటువంటి బడ్జెటు అని చెపుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాశీర్వాదం లభ్యమైనటువంటి సామాన్య సంక్షేమకార్యక్రమాలకు, తరువాత అభివృద్ధి కార్యక్రమాలకు సెంటింటికి సమతూకం ఇచ్చి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తోడ్పడే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశ పట్టారని నేను చెపుకున్నాను. మనము గమనించి నట్లయితే ఈ 1985-86 వ సంవత్సరముతో మనకు దాదాపు రు. 120 కోట్ల లోటు కనపడుతూ ఉన్నది. ఈ సందర్భంలో ఒక విషయం గమనించుకోవాలి. 8 వ ఫైనాన్స్ కమీషన్‌యొక్క సిఫార్సులు అప్పుల్‌గా 1985 వ సంవత్సరం నుంచి...

శ్రీ కె బాపిరాజు (కైకలూరు) : ఇన్ని లక్షలు, కోట్లు ఖర్చుపెట్టి అసెంబ్లీ సెషన్స్ పెడుతూ వుంటే కుర్చీలన్నీ ఏ రకంగా బాగా ఉన్నాయో అన్నది ప్రజలకు తెలియడానికి దీనిని టెలివైజ్ చేస్తే ప్రజలు చూస్తారు. ఆ రకంగా ప్రజలకు తెలపడానికి టెలివైజ్ చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. ఆర్. పుష్పరాజు : ఇందాకా మనవి చేసిన విధంగా 1985-86 సంవత్సరములో రు. 119 కోట్ల లోటు మనకు కనిపిస్తూ ఉంది. అయితే ఈ సందర్భములో మనము ఒక విషయం గుర్తించుకోవాలి. 8వ ఫైనాన్స్ కమీషన్ సిఫార్సులు ఏప్పుల్‌గా 1985-86 నుంచి అమలుకావలసి ఉంది. తద్వారా, రాష్ట్రానికి దాదాపు రు. 100 కోట్లకు పైగా ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వముచుంచి న్యాయమైనటువంటి వాటా రావలసి ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ 8 వ ఫైనాన్స్ కమీషన్ సిఫార్సులు ఒక సంవత్సరము పాటు వాయిదా వేసింది.

దాని ల్ల ఈ సంవత్సరం రు. 100 కోట్లకు పైగా నష్టపోవడం జరిగింది తద్వారా రోటు బడ్జెటు రాబ్టిములో ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకతను కేంద్రమే కల్పించిందని మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రజలకు ఒక ఆపోహ వుంది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలనుచేపడుతూ వుంటే ఫైల్స్ కదలటంలేదా బ్యూరోక్రసీ అడ్డుపడుతున్నారనే అపోహ వుంది. ఈ సందర్భంలో ఒకటి గమనించారి.

సెంట్రల్ సెక్రటేరియట్‌లో ఎవరైనా ఒక రిప్రజెంటేషన్ యిస్తే దానికి 2,3 రోజులలో స్పష్టముగా సమాధానం పస్తుంది. లేకపోతే పొజిషన్ అయినా ఇండికేట్ చేయడం జరుగుతుంది. కాని మన సెక్రటేరియట్‌లో పైల్స్ కదిలిక కన్పించదు. ప్రతి డిపార్ట్ మెంటులు ఒక సెల్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఒక సీనియర్ ఆఫీసర్ హెల్త్ డిపార్ట్ మెంటును చాలా తక్కువ కేటాయింపులు చేశారు. చేసిన కేటాయింపులు కూడా ఎక్కడ వినియోగ పబుచుకున్నది చూడాలి.

స్పష్టాలంకోసు, సూపర్ స్పెషాలిటీస్ పుస్త్ర హాస్పిటల్సుకోసం రు బడ్జెటు ఖర్చు చేయడం జరుగుతోంది. మారుమూల గ్రామాలకు వైద్య సౌకర్యాలు అందడం లేదు. వైద్యారో నడుపుకున్న చేర్ పుట్ డాక్టరు సిస్టం ఆధునీకరించి ఇక్కడ కూడా ప్రవేశ పెట్టినట్లయితే సత్ఫలితాలు యిస్తాయి. ప్రపంచంలో సైడ్స్ ఎక్కువ ప్రభుత్వం తీసుకొంటే ఎక్కువ ఫలితాలు కన్పిస్తాయి. సామాన్య మానవుడు సూపర్ స్పెషాలిటీవున్న చోట చికిత్స పొందే అవకాశం కన్పించడం లేదు. ప్రివెంటివు సైడ్‌ని ఎక్కువ కేంద్రీకరణ చేయాలని మనవి చేస్తున్నాను. విద్య, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లోగాని, జూనియర్ కాలేజీల్లోగాని ప్రభుత్వం తరుపు నుంచి ఎలాంటి చెక్ కన్పించడం లేదు. ఇదిపరకు ఇన్‌స్పెక్షన్ వుండేది. ఇప్పుడు అటువంటిది ఏమీ లేదు. ఇన్‌స్పెక్షన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని మనవి చేస్తున్నాను.

విద్యావిధానంలో మౌలికమైన మార్పులు తీసుకురావలసిన అవసరం వుంది. ఈనాడున్న పాఠ్యాంశాలు గమనిస్తే అప్పర్ క్లాసెస్ ఓరియెంటెడ్ పాఠ్యాంశాలుగా మాత్రమే వుంటున్నాయి. సామాన్య మానవుడు తన పరిసరాలలో వున్న విషయాలమీద తెలుసుకునే పాఠ్యాంశాలను పెడితే ఎక్కువగా తెలుసుకొనే అవకాశం వుంటుంది. విద్య లక్ష్యం నెరవేరుతుంది. సీట్లు కొరత, ఎన్ని కాలేజీలు పెట్టినా సీట్ల కొరత తీరడం లేదు. కాలేజీలలో సీట్లు రాని పిల్లలు సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా చదువు పొందే అవకాశానికి తగిన ప్రచారం కలుగచేయాలి. గ్రంధాలయాలు. గ్రంధాలయానికి పోతే అక్కడ మనకు కన్పించేవి 80 శాతం నవలలే. రిఫరెన్స్ పుస్తకాలు వుండవు. ఇప్పుడయినా ప్రభుత్వం ఈ వాతావరణాన్ని మార్చి విద్యార్థులకు ఉపయోగపడే గ్రంధాలను పెట్టడం అవసరం నవలలు తగ్గించాలి. మైన్స్ అండ్ జియాలజీ. ఈ శాఖకు సంబంధించిన ఆఫీసులు 9 జిల్లాలలో లేవు. రాష్ట్రానికి వచ్చే ఆదాయపు పనరుల్లో యీ శాఖ ప్రత్యేక పాత్ర వహిస్తోంది. తగిన అభివృద్ధి చేయుటకు ఆఫీసులు లేని 9 జిల్లాల్లో కూడా పెట్టాలి. దీనికి సంబంధించిన చట్టములో తగిన మార్పులు చేయాలి. ఇల్లిసిటు క్వారియింగ్ చేసినా మెటీరియల్ ట్రాన్స్‌పోర్టు చేసినా వారిపైన ఎలాంటి చర్య తీసుకొనడానికి గాని పెనాల్టీస్‌ని సీజు చేయడానికిగాని ప్రభుత్వాధికారులకు అధికారం లేదు.

దీని విషయంతో స్పష్టముగా నిర్ణయము తీసుకోవాలి. ఆక్షన్ ప్రవేశపెడతారనే భయం సామాన్య ప్రజలలో వుంది. మైన్స్, క్వారీస్ మీద ఆక్షన్ పెడితే ఎక్కువగా ఆకాశం వుండేది డబ్బు వున్నవారికే. జెక్కుయిన్ సొసైటీలు చిన్నవి అయినా దాగా పని చేస్తున్నాయి. బోగస్ సొసైటీలు వుంటే వేరు చేయాలి. కాబట్టి ఆడిట్ సిస్టమ్ ప్రవేశపెట్టే విషయంలో పునరాలోచన చేయాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం ఎక్కువగా వ్యవసాయంపైన ఆధారపడి వుంది. మెట్టప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించడానికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలి. దీనివల్ల ఉపాధి అవకాశాలు దొరికే పరిస్థితి వుంటుంది. ఇరిగేషన్‌కి సంబంధించి భారీ ప్రాజెక్టులు వున్నాయి. భారీ ప్రాజక్టుల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వమే స్వీకరించవలసిన అవసరం వుంది. ఎందువల్ల అంటే వాటి వల్ల ఆక్కడ వున్నవారికే లాభము కల్గడము లేదు. పరోక్షంగా ఆక్కడుక్క రైతులు ఎంతో నష్టపోతున్నారు. వరి పంట వేసుకొనుటవల్ల గిట్టుబాటు ధర లభించక తక్కువ ధరకు ఎఫ్‌సిఐ కి ధాన్యాన్ని అమ్ముకొనవలసివస్తున్నది. మన రైతు పండించిన పంటను ఇతర రాష్ట్రాల వారికి సరఫరా చేస్తున్నారు. అందువల్ల నేషనల్ ఇంక్రిమెంట్‌లో ఆలోచించి భారీ ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని మనవి చేస్తున్నాను.

2-30 p.m.

శ్రీ జక్కా వెంకయ్య (ఆయిరు) :- అధ్యక్షా, చెప్పినవే చెప్పకుండా కొన్ని విషయాలు సూటిగా చెప్పదలచుకున్నాను. ఆర్థిక మంత్రిగారు బడ్జెటును తయారు చేసే ముందు రాష్ట్రములో వున్న ప్రత్యేక పరిస్థితులను గమనంలోకి తీసుకొని, ప్రతిపక్షాలవారి సలహాలు తీసుకొని వుండవలసింది. ఆ విధంగా చేయలేదు. మన బడ్జెటు ఫిగర్స్ గత సంవత్సరం కంటే కొంత పెరిగినప్పటికి దేశములో వున్న ఇన్‌ఫ్లేషన్ వల్ల చూచే పెరుగుదలతో పోల్చితే పెరుగుదల కాదని చెబుతున్నాను. కేంద్రము నుంచి నిధులను రాబట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తగినంతగా ప్రయత్నం చేయడం లేదనేది మా అభిప్రాయం. నిధుల సమీకరణ, ఖర్చులకు పొంతన లేకపోవడాన్ని నిరసిస్తున్నాం. పన్నులు ఆర్డినెన్సుల ద్వారా వేసి న్యాయం విషయం చర్చించటానికి సెషన్ చేస్తున్నారు. కాబట్టి హెన్సివ్‌గా చర్చించే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఆదాయాల సమీకరణ, ఖర్చు పెట్టడం ఏక కాలములో జరగాలి. మనది వ్యవసాయక రాష్ట్రం. పారిశ్రామికంగా మన రాష్ట్రం వెనుకబడి వుంది. వ్యవసాయ కార్మికులుగా వున్న నూటికి 86 మందికి సంవత్సరంలో 100 రోజుల కంటే పని వుండదు. మిగతా 260 రోజులు పస్తులుంటూ జీవనం గడుపుతున్నారు. చేతి వృత్తుల వారి పనులు దెబ్బతినడంవల్ల యితర ప్రాంతాలకు వలస పోవడం జరుగుతోంది. పట్టణాంలో స్లమ్స్ డెవలప్ అవుతున్నాయి. చేనేత కార్మికులు ఎక్కువ దెబ్బతిన్న పరిస్థితి వుంది. కరువు పరిస్థితులు వీర్వడ్డాయి. కాని ఆర్థికశాఖా మాత్యులు అధికారులు తయారు చేసిన లెక్కలను మనకు సమర్పించారని అభిప్రాయ పడుతున్నాను. మన రాష్ట్రములో భారీ ప్రాజెక్టుం మీద చాల డబ్బు ఖర్చు పెట్టారు. వీడవ ప్రణాళికా కాలములో అన్‌గోయింగ్ ప్రాజెక్టులన్ని పూర్తిచేస్తామన్నారు.

ఈ హామీ నిజమా? నీటిమూటా? అనేది పరిశీలించాలి. వారిచ్చిన లెక్కలప్రకారం అన్ గోయింగ్ ప్రాజక్టులను పూర్తిచేయడానికి రు. 2,200 కోట్లు కావాలి. మీడియం ఇరిగేషన్ ప్రాజక్టులకు రు. 140 కోట్లు కావాలి. ఇన్‌ఫ్లేషన్‌ల ఎస్టిమేట్స్ రేటు ప్రతి ఏటా 10 శాతం పెరుగుతున్నాయి. చివరకు రు. 3500 కోట్లు ఖర్చు పెడితే కాని ఈ ప్రాజక్టులు పూర్తికావు. ఇంత మొత్తం ఎక్కడనుంచి తెస్తారో? ఏ విధంగా సంపాదిస్తారు. దీనికైనా మాష్టర్‌ప్లాను మంత్రిగారి దృష్టిలో వుంటే చెప్పాలని మనవిచేస్తున్నాను. 20 సంవత్సరాలకో, 30 సంవత్సరాలకో ప్రాజక్టులు పూర్తి అవుతాయి. ప్రాజక్టులు పూర్తి అయినా కొన్నిచోట్ల కాలువలు త్రవ్వడంలేదు. మధ్యలో కాలువలు త్రవ్వకుండా చివర ప్రాంతములో త్రవ్వి పెడుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజక్టు రు. 140 కోట్లతో ప్రారంభమై తరువాత రు. 300 కోట్లు, తరువాత 560 కోట్లలో పూర్తి అవుతుందన్నారు. ఇంకా రు. 367 కోట్లు కావలసి వుందంటున్నారు. కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్లో యింకా మూడవవంతు భూమి రావలసిన పరిస్థితి వుంది. ప్రాజక్టుమీద యింత డబ్బు ఖర్చు పెట్టినపుడు రిటరన్స్ ఎంత వస్తాయనేది పరిశీలన చేశారా? కమాండ్ ఏరియా డెవలప్‌మెంటులో అనేక అవకతవకలు జరుగుచున్నాయి.

రైతులపై కావలసిన పెట్టుబడి సమకూర్చనందువల్ల రైతులను ముందుకు తీసుకురాలేకపోతున్నారు. విద్యుచ్ఛక్తి మన రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయాలంటే విద్యుచ్ఛక్తిమీద పెట్టుబడి ఏమాత్రం తగ్గకూడదు. విద్యుచ్ఛక్తిమీద ఈ సంవత్సరం 26 కోట్లు తగ్గించారు. అది సరియైనది కాదని గుర్తుచేస్తున్నాను. 7వ ప్రణాళికా కాలములో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోదలచుకొన్నపుడు ఈ శీర్షమీద కేటాయింపు తగ్గించడం ఏమాత్రం విజ్ఞత అన్పించుకోదు. పవర్ కట్‌ల వల్ల రూరల్ ఎలక్ట్రిఫికేషన్ పెరగడంవంటి అనర్థాలకు గురవుతున్నాము. 1974 లో అనుభవించాము. ఇంకొక 4 సంవత్సరాలలో అనుభవించబోతున్నామనేది మా అభిప్రాయం. పరిశ్రమలవల్ల పెట్టే పెట్టుబడి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. నిరుద్యోగ సమస్య 22 లక్షల మంది పూర్తి నిరుద్యోగులు. పాక్షిక నిరుద్యోగులు 80 లక్షలు. కోటిమంది పరకు వివిధమైన ఉపాధి అవకాశం లేక బాధపడుతున్నారు. తగిన వనరులు సమీకరించుకొని నిరుద్యోగ నివారకృషి చేయాలి. పాతకాలంలో నడిచినట్లే బడ్జెటు విధానం నడుస్తోంది. తెలుగుదేశం పార్టీ ప్రజలు పెట్టుకొన్న ఆశలకు చిన్నంగా పోతోందనేది గమనించాలి.

ఈ రోజు స్టేటు ఫైనాన్స్ కార్పొరేను మూల పెట్టుబడి రు. 10 కోట్లు-యాక్విటీ కేపిటల్-దానిని ఫైనాన్స్ మినిస్టరుగారు ప్రతి ఏటా రు. 100 కోట్లు పెంచి రానున్న 5 సంవత్సరాలలో రు. 500 కోట్లను పెంచడానికి ఏ విధమైనటువంటి ఆర్డరులేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే రు. 15 కోట్ల యాక్విటి కేపిటల్ రంగంలో పెడితే రు. 450 కోట్లు ఎక్కువ ఓర్నెలరు చేచ్చే విధంగా సర్కులేషనులోకి మనీ వస్తుందని ఆర్థిక

మంత్రిగారికి తెలుసు. ఆంధ్ర దేశములో పరిశ్రమలు పెట్టనిదే పరిష్కారం దొరకదు. ముఖ్యంగా మన రాష్ట్రంలో అగ్రోబేస్డ్ ఇండస్ట్రీస్‌మీద కేంద్రీకరించారి పట్టు పరిశ్రమ, చక్కెర పరిశ్రమ, బాయిల్డు రైస్ మిల్స్, ఇతర పాడి పరిశ్రమలమీద ప్రభుత్వము కేంద్రీకరించాలి. ఈ సంవత్సరము పరిశ్రమలమీద కేటాయి చిన పెట్టుబడి ఆంధ్రదేశానికి ఏ విధంగాను వుపయోగకరంగా లేదని మా అభిప్రాయం. ఈక్విటీ కేపిటల్, స్టేటు ఫైనాన్స్ కార్పొరేషనుద్వారా ఆ విధంగా సంతరించి చేస్తే తప్ప ఇంకొక మార్గం లేదనేది మరచిపోకూడదు. పైగా మన రాష్ట్రములో పరిశ్రమలు పెరగకపోవడానికి మూడు కారణాలు వున్నవి. ఇంకొకటి. బయట గుత్త పెట్టుబడిదారుల మోహన్నయిజేషను ఆఫ్ ఫ్యాక్టరీస్ పోటీకి తట్టుకోలేని పరిస్థితి వుంది. ఆంధ్ర దేశములో పరిశ్రమలు పూర్తి కావడం రల్పి చి వాటిని ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. కేవలం ప్రయివేటు వ్యక్తులు దివాళ ఎత్తడమే కాదు. ప్రభుత్వ రంగములోవుండే సిక్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కూడ దెబ్బ తినిపోతున్నాయి. దానిని మంత్రిగారు గమనములోకి తీసుకోవాలి. మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలను, సిమెంటు ఇండస్ట్రీస్‌కూడ దెబ్బ తిని పోతున్నాయి. దానిని మంత్రిగారు గమనముతోకి తీసుకోవాలి. మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలను, సిమెంటు ఇండస్ట్రీని, పబ్లిక్ సెక్టారులోగాని ప్రయివేటు సెక్టారులోగాని కార్పొరేటు సెక్టారులోగాని ఎక్కువగా ప్రోత్సాహం చేయవలసిన అవసరము వుంది. దానికి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషను ఎంతో వుపయోగపడుతుందని మా అభిప్రాయం.

పోతే సాంఘిక సేవలకుపెట్టే ఖర్చు ఉత్పాదక ఖర్చు కాదనే అభిప్రాయాన్ని చాలామంది వెలిబుచ్చారు. దానిని మేము ఖండిస్తున్నాము. ఎందుకంటే సాంఘిక సేవలకు పెట్టే రు. 1300 కోట్లలో 560 కోట్లు విద్యకు, వైద్యానికి, ఇతర పెన్షన్స్‌కు, సాంఘిక సేవలకు మంచినీటికి, ఇట్లా అన్నింటికి కలిపి పెడుతున్నారు. ఇది ఉత్పాదక పెట్టుబడి కాదు. ఇది కూర్చుని తినడం అనే వాదనగాని దీనిని తగ్గించాలనే వాదనగాని ఆర్థికపరమైన వున్న కష్టజీవుల సామాజిక అవసరాల వినియోగానికి వ్యతిరేకంగా మాట్లాడే అత్యంత అభివృద్ధి నిరోధకమైనటువంటి వాదన అని ఈ సభాముఖంగా చెప్పదలచుకున్నాము. ఎందుకంటే సాంఘిక సేవలకుపెట్టే డబ్బుకూడ ఏదో ఒక రకంగా కొనుగోలు శక్తి పెరుగుదలకు తద్వారా వ్యాపారాభివృద్ధికి పరోక్షంగా ఉపయోగపడుతుందని అభిప్రాయం సాంఘిక సంక్షేమానికి కేటాయింపు పన్నులద్వారా పెట్టేదే గాకుండా ప్రభుత్వము అనేక పనులను సమీకరణ చేయచ్చు, ఈనాడు వ్యవసాయ కార్మికులకు, వితంతువులకు యిస్తున్న పెన్షన్ అందరికి వర్తింపజేయాలంటే ఇంకా రు. 50 కోట్లు అయితే సరి పోతుంది. పోతే ఈనాడు ఇండ్ల స్థలాలు ఇచ్చారు. కాని మెరక చేసుకోడానికి అవకాశం లేదు. లక్షలాది ఇండ్ల స్థలాలు ఖాళీగా వున్నవి. వైద్యం క్రింద మనం ఎంత ఖర్చు పెడుతున్నాము.

ఆసుపత్రి బిల్డింగ్స్, స్టాఫ్ జీతాలు మిగతా ఖర్చులు అన్నీ పోను కేవలం

మందుల కొరకు ప్రజలపైన పెట్టిన ఖర్చు ఎంత అంటే సంవత్సరానికి మనిషికి ఒక రూపాయ కూడ లేదనేది గుర్తు పెట్టుకోవాలి. మన వనరులు తక్కువ వున్నవి గాబట్టి ప్రజలు చాలా ఓర్పుతో సహించి వున్నారు. సాంఘిక భద్రతం మీద ఖర్చు తక్కువ పెట్టినప్పటికీ. దానిని ప్రజలు సహించవలసిన అవసరం లేదని అభిప్రాయ పడుతున్నాను. అందుకని వాటిని తగ్గించకుండా, పరిశ్రమలను పెంచడానికి. ప్రాజెక్టులను విస్తృతపరచడానికి అన్ని వనరులను వుపయోగించుకోవాలని మనవి చేస్తున్నాను. అయితే వనరుల సమస్య గురించి కూడ చెప్పదలచుకున్నాను. కేంద్రము నుండి తగినన్ని నిధులు రాబట్టుకోవాలి. తెలుగుదేశం ప్రభుత్వ లోటు బడ్జెటును పూర్తిచేయవలసిన అవసరం లేదు. కర్నాటక రాష్ట్ర సాంప్రదాయాన్ని మనం సంతరించుకోవడం మంచిది. వారి ఆదర్శం తీసుకోవాలి. రు. 3800 కోట్లతో కేంద్రము లోటు బడ్జెటు పెట్టుకుంటే మునిగి పోనిది ఆంధ్రరాష్ట్రం రు. 500 కోట్లు పెట్టుకుంటే మునిగిపోయింది ఏమీ లేదు. అందుచేత లోటు బడ్జెటు వున్నా విగురు సడలవలసిన అవసరం లేదు. మరం తెచ్చే అప్పులు ఏవైనా ప్రొడక్షను మీద ఖర్చు పెడితే తీర్చే శక్తి ప్రభుత్వానికి వస్తుంది. అందుకని ఆర్థిక మంత్రిగారు కొన్ని ముఖ్యమైనటువంటి వనరుల సమీకరణకు సంబంధించిన అంశాల గురించి గమనించారి. ఒకటి, కేంద్రము నుండి రావలసిన నిధులను రాబట్టుకోవాలి, దానికి ఆందోళన చేయాలి. రెండవది, మనరాష్ట్రములో జాతీయం చేయబడిన బ్యాంకులు రాష్ట్ర ప్రజల నుండి స్వీకరించిన డిపాజిట్లను అత్యధికంగా యితర రాష్ట్రాంలోని పరిశ్రమలకు పెట్టుబడి పెట్టడానికి అవకాశం కల్పించబడుతున్నది. మన రాష్ట్రములో జాతీయం చేయబడిన బ్యాంకులు స్వీకరించిన డిపాజిట్లను మన రాష్ట్రములోని పరిశ్రమలకు మన రాష్ట్ర అవసరాలకు ఖర్చు పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని. రిజర్వు బ్యాంకును కోరి ఆ రకమైనటువంటి పద్ధతిలో చేయడం అవసరమని భావిస్తున్నాను. ఈ రోజు మార్కెట్టు లోన్స్‌ను రు. 600 కోట్ల వరకు చేస్తున్నారు. దానిని యింకా అయిదారు వందల కోట్ల వరకు ప్లాట్ చేయాలని మా ప్రతిపాదన. అందుమగాను సెంట్రల్ గవర్నమెంటు నుండి రిజర్వు బ్యాంకు నుండి పర్మిషను తీసుకోవాలి. మూడవది, టాక్స్ రిలక్షన్సులో వుండే లూప్‌హోల్స్‌ను కట్టుదిట్టం చేసినప్పుడు మన వనరులు పెరుగుతాయి. ఈ విధంగా ఫైనాన్స్ మినిస్టరుగారు ఆంధ్ర రాష్ట్ర బడ్జెటును ఒక కొత్త తరహాలో రూపొందించి ఆంధ్ర దేశములో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఏడవ ప్రణాళికలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, పరిశ్రమలను విస్తృతంగా పెంచడానికి నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి వనరులను మరింతగా సమీకరించడానికి మేము సూచించిన సూచనలను తీసుకొని ఆ విధంగా బడ్జెటులో మార్పులు తెస్తారని ఆశిస్తూ, నాకు యీ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker : Now the House Stands adjourned to meet again at 8-30 a.m., to-morrow.

(The House then adjourned to meet again at 8-30 a.m., the next day, i. e., Friday, the 24th August 1985)

—:0:—